




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA,ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 281 పేజీలు : 10+4 వెల : 6.50



కెటిఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం 2లో

65 శాతం రిజర్వేషన్లకు బీహార్ అసెంబ్లీ ఆమోదం 5లో





గురువారం కామారెడ్డి సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన ప్రజలు

## తమాషాగా ఓటు వేస్తే
# తలరాతలు తారుమారు

### ప్రజలు విచక్షణతో ఓటు వేయాలి

### ఎమ్మెల్యేల కొనుగోలుకు యత్నించిన వ్యక్తి నాపై పోటీయా?: కామారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్9:** కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రాన్ని కొందరు విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని.. తెలంగాణలో రాజకీయ అస్థిరత తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆరోపించారు. ప్రజలు తమాషాగా ఓటువేస్తే మన తలరాతలు మారుతాయని హెచ్చరించారు. విచక్షణా జ్ఞానంతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. గురువారం సాయంత్రం కామారెడ్డిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం మేరకు మాట్లాడారు. ఈ ≫2

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలే

### కొడంగల్ రోడ్‌షోలో మంత్రి కెటిఆర్



గురువారం కొడంగల్‌లో రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**కొడంగల్,నవంబర్ 9ప్రభాతవార్త:** ఈ సారి ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని మంత్రి కేటీఆర్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ సందర్బంగా మంత్రి కేటీఆర్ ఆర్మూర్ నుంచి హెలీకాప్టర్‌లో కొడంగల్‌కు చేరుకున్నారు.అనంతరం కొడంగల్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.పక్కనే ఉన్న కర్నాటకలో కాంగ్రెస్‌కు ఓటేసినందుకు కరెంటు కష్టాలతో చెంపలేసుకుంటున్నారని చెప్పారు.తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటేయొద్దని కొడంగల్‌లో కర్ణాటక రైతులు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు.తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటేస్తే 5 గంటల కరెంటు ఇస్తామని కార్నటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తాండూర్ సభలో సిగ్గు లేకుండా చెప్పాడని దుయ్యబట్టారు. 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలా.. 5 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు బాగా ఆలోచించాలని అన్నారు.ఈ సారి ఎన్నికల్లో గెలిచి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు. పాలమూరు- రంగారెడ్డి పథకం ద్వారా 2 ఏళ్ళలో కృష్ణ జలాలతో కొడంగల్‌ను సస్యశామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క కేసీఆర్ గొంతు నొక్కేందుకు ఢిల్లీ నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక నరేంద్రమోదీ, అమిత్‌షా, ఖర్గెలతో పాటు 15మంది కేంద్ర మంత్రులు వస్తున్నారని దుయ్యబట్టారు. పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నాడని, ఆయన బ్లాక్‌మెయిలర్ అంటూ గోడలకు సున్నాలేసుకునే రేవంత్‌రెడ్డికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. నిత్యం జనం మద్యలో ఉండే పట్నం నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ కాళ్ళు పట్టుకొనైనా సరే నరేందర్‌రెడ్డికి ప్రమోషన్ ఇప్పిస్తానని మంత్రి కేటీఆర్ అన్నారు. మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారురోడ్‌షోలో మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గురువారం ఇబ్రహీంపట్నంలో ఆందోళనకారులపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

# ఇబ్రహీంపట్నం రణరంగం

### నామినేషన్ ర్యాలీలో రాళ్లు రువ్వుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు

### పలువురికి గాయాలు, లాఠీచార్జి చేసిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నామినేషన్లు వేయడానికి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ర్యాలీ నిర్వహించారు. నిమినేషన్ల సందర్భంగా సుమారు 10వేలకు పైగా ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.ఇరుపార్టీల నేతలు ఎదురు పడటంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంత ≫2

## ఐదుగురితో కాంగ్రెస్
# తుది జాబితా

### నీలం మధు స్థానంలో శ్రీనివాస్‌గౌడ్‌కు టిక్కెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్9:** కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి తుది జాబితా విడుదల చేసింది. మొత్తం ఐదుగురి పేర్లతో తుది జాబితాను గురువారం రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది. కాంగ్రెస్ పెద్దలు పటాన్‌చెరు నీలం మధు స్థానంలో కట్ట శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ ఇవ్వగా... తుంగతుర్తి మందుల సామ్యూల్‌కు అధిష్ఠానం అవకాశం కల్పించింది. సూర్యపేటకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మిర్యాలగూడకు బత్తుల లక్ష్మారెడ్డి,చార్మినార్‌కు ముజీబ్ షరీఫ్‌లకు అవకాశం కల్పిస్తూ తుది జాబితా విడుదల చేసింది.కాగా, ≫2

# ధరణిపేరుతో భూదందా

### వలస పక్షులను తరిమికొట్టండి

### బిజెపిని గెలిపిస్తే ఉచిత విద్య, వైద్యం

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**మహేశ్వరం, నవంబర్ 9 (ప్రభాతవార్త):** బీఆర్ఎస్ సర్కార్‌ను బొందపెడుదాం.. రామరాజ్యం స్థాపించుకుందామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ బండి సంజయ్ కుమార్ అన్నారు. మహేశ్వరంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములు యాదవ్ అట్టహాసంగా భారీ ర్యాలీతో బండి సంజయ్ కుమార్‌తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా ర్యాలీలో బండి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ....మహేశ్వరం పాకిస్తాన్‌లో ఉందనుకుంటున్నరా...లేక రజాకార్ల రాజ్యమనుకుంటున్నరా... ఎంఐఎం అరాచాకాలు శృతిమించినా ఎందుకు నోరు మెదపడం లేదు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకుంటే కేసులు పెట్టి వేదిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్‌ను బొందపెట్టి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజాన్ని స్థాపించుకుందామని పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ఏం చేసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు, ఓ వర్గానికి ఇస్తున్నారని, ఫార్మా సిటీ కోసం ఇదే నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో 19వేల ఎకరాలు తీసుకున్నారని వివరించారు. ఫ్యాబ్ సిటీ పేరుతో రైతుల నుండి పెద్ద ఎత్తున్న భూములు తీసుకున్నారని, ఇన్ని వేల ఎకరాల భూములు తీసుకున్న ప్రభుత్వం స్థానికులకు మాత్రం ఒక్క ఉద్యోగమివ్వలేదని ఆరోపించారు. ఉపాది కల్పించకుండా రైతుల పేదల పొట్టకొడుతున్నారని తెలిపారు. వేల ఎకరాలు భూమిని రైతుల నుంచి లక్షల్లో కొనుక్కొని కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారా.. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం బ్రోకర్ పాత్రను పోషించడం బాధాకారమన్నారు. జిల్లా మంత్రి భూకబ్జాలకు, అవినీతి, అక్రమాలకు అంతులేదని, ధరణి పేరుతో ఆమె తనయుడు భూకబ్జాలకు పాల్పడుతున్నాడని, ఇప్పుడు ఎలక్షన్‌లో గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. బీజేపీ అదికారంలోకి వస్తే పేదలందరికి ఇండ్లిస్తా, ఉచిత విద్య,వైద్యం అందిస్తాం, ఆరోగ్య భీమా, ఫసల్ భీమా సదుపాయం కల్పిస్తామని హామి ఇచ్చారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములును ఒక్కసారి ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి ఇంటిలో
# ఐటి సోదాలు

### హైదరాబాద్, ఖమ్మం, నారాయణపురంలో ఏకకాలంలో తనిఖీలు

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడానికి జైలుకైనా వెళ్తా: పొంగులేటి



**హైదరాబాద్/ఖమ్మంనవంబర్ 9,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళపై రాష్ట్ర వ్యాప్తంగా ఆదాయపన్నుశాఖ అధికారులు మెరుపుదాడులు జరిపారు.ఆదాయపన్ను అధికారులు ఎనిమిది బృందాలు విడిపోయి, గురువారం తెల్లవారక ముందే ఉదయం నాలుగున్నర గంటలకు శ్రీనివాసరెడ్డి నివాసాలను లక్ష్యం చేసుకొని ఏకకాలంలో చేరుకున్నారు. హైదరాబాద్‌లో మూడు చోట్ల, ఖమ్మం,నారాయణపూర్‌లో మొత్తంగా ఐదు చోట్ల దాడులు ప్రారంభించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని నందగిరిహిల్స్‌లో ఉన్న పొంగులేటి నివాసం, రాఘవకన్‌స్ట్రక్షన్‌లోను ఐటి అధికారులు ఉదయం మూడుగంటలకు ఎనిమిది వాహనలలో వచ్చారు. పొంగులేటి కుటుంబ సభ్యుల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఐటి అధికారులు ఆయన సన్నిహిత బంధువుల ఇళ్ళను కూడా టార్గెట్ చేశారు. మొత్తంగా ఎనిమిది బృందాలు తనిఖీ చేస్తున్నారు. గురువారం నామినేషన్ వేసేందుకు పొంగులేటి సన్నాహాలు చేసుకున్నారు. ఆయన నామినేషన్ వేసే ప్రక్రియకు ముందే పోలీసులు చేరుకొని సోదాలు చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు అవాక్కైనారు. బిఆర్ఎస్,బిజెపి కలిసి కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీలోకి రావాలని తన్నై ఒత్తిడి చేశారని,ఆపార్టీలోకి రాలేదని అదేవిధంగా హస్తం పార్టీగ్రాఫ్ పెరిగిందని ఇబ్బంది పెడుతున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కెసిఆర్ కుటుంబంను విమర్శిస్తే ఐటీ సోదాలు జరుగుతాయని తనకు తెలుసని తాను ఊహించినట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగానే నావమినేషన్ దాఖలు చేయాలను కొన్న రోజునే సోదాలు చేస్తున్నారని ఉదయం నుంచి నాకు సంబంధించిన 30 ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారని పొంగులేటి తెలిపారు. నన్ను జైల్లో పెట్టినా వెనక్కితగ్గేది లేదని కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు జైలుకైనా వెళ్ళుతా అని ఆయన శపథం చేశారు. ఎన్నికల కమీషన్‌కు తాను నామినేషన్ వేయకుండా ఐటి అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని పొంగులేటి ఫిర్యాదు చేశారు. పొంగులేటి తనపై కూడా ఐటి దాడులు జరుగుతాయని మీడియాకు చెప్పిన 24 గంటల్లోనే నాటకీయపరిణామంగా దాడులు జరగడం అందరిని ఆశ్చర్యంకు గురిచేసింది. కాంగ్రెస్ నాయకులు శ్రేణులు దాడులు జరుగుతున్నాయని తెలియడంతో వారి ఇళ్ళవద్దకు వచ్చి ఆందోళన చేశారు. అయితే అప్పటి వరకే తనిఖీ ప్రాంతాల్లో కేంద్రసాయుధ బలగాలు మోహరించి ఉండటంతో తనిఖీ ప్రాంతాల దగ్గరి వరకు ఎవరిని వెళ్ళ కుండా నిలువరింపజేశారు.



## డిసెంబరు 4 నుంచి శీతాకాల పార్లమెంటు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ నెల 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు 3రోజుల ముందే డిసెంబర్22న సమావేశాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపిపి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి.వీటికి సంబంధించిన 3నివేదికలు ఇప్పటికే కేంద్ర హోం శాఖ స్టాండింగ్‌కమిటీకి చేరాయి.అలాగే పెండింగ్‌లో ఉన్న చీఫ్‌ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల నియామకానికిసంబంధించిన బిల్లుల పై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది.

## రేషన్ డీలర్ ఎర్రబెల్లికి
# వందల ఎకరాలా?

### రిజర్వాయర్ ఖర్చును పెంచి రూ.250కోట్లు దోచుకున్నాడు: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి జనగామ:** బీఆర్ఎస్ నేత, తెలంగాణ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఎర్రబెల్లి దయాకర్‌రావు శత్రువులతో చేతులు కలిసి తనకు ద్రోహం చేయడంవల్లే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఆరోపించారు. 40ఏళ్ల క్రితం డీలర్‌గా ఉన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇప్పుడు డాలర్ దయాకర్‌రావుగా ఎలా మారారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఎర్రబెల్లి ఒక నమ్మకద్రోహి.. మిత్ర ద్రోహి అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. పాలకుర్తిలో గత నలభై ఏళ్లుగా ఎర్రబెల్లి ఏకచత్రాధిపత్యం వహించారని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆయన హయాంలో వందలాదిమంది సర్పంచ్‌లు ఆందోళనలు, ఆత్మహత్యలు చేసుకున్నారని రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తండాలు, ఆదివాసీ గూడెలలో ఆత్మహత్యలు చేసుకుంటే ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రాంతంలో రూ.360కోట్లతో ప్రారంభించిన రిజర్వాయర్ ఖర్చును రూ.700కోట్లకు పెంచి రూ.250కోట్లను ఎర్రబెల్లి దోచుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు దోచుకుంటుంటే రాజేందర్‌రెడ్డి కుటుంబం దానధర్మాలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖమంత్రిగా సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నించలేదని విమర్శించారు. రేషన్ డీలర్‌గా జీవితం ప్రారంభించిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని ఆయన ఆరోపించారు. నమ్మించి మోసం చేయడంలో ఆయనను మించిన వారు లేరని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.








గురువారం కామారెడ్డి, గజ్వేల్‌లో నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్

# కామారెడ్డి, గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ నామినేషన్

## పార్టీ గీత దాటితే క్రమశిక్షణ చర్యలు: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్/ గజ్వేల్, నవంబర్9:** గ్రూప్ తాగాదాలు వీడి నేతలంతా కలసికట్టుగా బిఆర్ఎస్ విజయానికి పనిచేయాలని ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచించారు. కామారెడ్డి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గొంప గోవర్దన్ నివాసానికి సిఎం వెళ్లారు. ఈ సందర్భంగా కామారెడ్డి స్థానిక నేతలతో వివిధ అంశాలపై కెసిఆర్ హెచ్చరించారు. ఇటీవల అక్కడ చోటు చేసుకున్న వివాదాలపై ఆరా తీసిన సిఎం కెసిఆర్... పార్టీ గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో పార్టీ నుంచి తప్పుడు సంకేతాలు వెళ్లొద్దన్నారు. ఈ సమావేశంలో గంప గోవర్దన్‌తో పాటు ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కామారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిన ఆయన రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

**గజ్వేల్‌లో..** ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ పట్టణంలోని ఐఒసి కార్యాలయంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి బన్సిలాల్‌కు అందజేశారు. ఆయనతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్‌పి చైర్మన్ లక్ష్మీకాంతారావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ,మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, రైతు సమన్వయ సమితి రాష్ట్ర సభ్యుడు దేవి రవీందర్‌లు ఉన్నారు. అనంతరం సిఎం కెసిఆర్ ప్రచార రథంపై ఐఒసి పక్కన ఉన్న మైదానంలో తిరుగుతూ కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం హెలీకాప్టర్‌లో కామారెడ్డికి వెళ్ళిపోయారు.




గురువారం సిరిసిల్లలో నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి కెటిఆర్




గురువారం సిద్దిపేటలో నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి హరీష్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 657809
2nd Prize Rs.7000/- 22992
3rd Prize Rs.3500/-
19735 36345 52039 55418 65142
67618 68988 76375 78489 82917
4th Prize Rs.200/-
1899 2117 2687 3387 5730 6734 8237
8487 9234 9246
5th Prize Rs.100/-
1414 1464 1713 2339 2985 6480 6644
7451 7556 9155
6th Prize Rs.50/-
0149 2183 4031 5356 6702 7761 9192
0175 2303 4217 5596 6846 7785 9236
0218 2361 4223 5621 6881 7808 9535
0342 2757 4405 5649 6943 7881 9553
0600 2882 4439 5820 6982 7925 9626
0699 2943 4495 5827 7074 7928 9672
0804 2954 4515 5833 7181 8007 9724
1154 3051 4596 5837 7241 8046 9761
1238 3257 4687 5942 7483 8202 9878
1289 3347 4706 5955 7517 8323 9907
1558 3508 4774 6221 7561 8346
1653 3563 4847 6400 7633 8484
1857 3673 5075 6536 7650 8780
2048 3740 5125 6544 7658 8867
2075 3781 5126 6663 7745 9008

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 236320
2nd Prize Rs.7000/- 98340
3rd Prize Rs.3500/-
05739 27461 31533 35861 57243
63094 75440 80661 88116 98185
4th Prize Rs.200/-
1672 3705 4892 4959 6856 6898 6971
7882 7949 8343
5th Prize Rs.100/-
0087 0733 2127 2664 2690 3442 4399
5693 6153 6662
6th Prize Rs.50/-
0088 1674 2904 4592 5863 7057 8711
0100 1800 2989 4601 5892 7134 8919
0281 1916 3001 4609 5947 7194 8956
0432 2076 3016 4730 6010 7297 9276
0485 2141 3270 4777 6025 7334 9313
0636 2149 3336 4991 6045 7387 9381
0975 2162 3457 5012 6306 7538 9454
0981 2205 3521 5186 6378 7589 9632
1118 2266 3537 5195 6395 7848 9635
1154 2323 3659 5257 6473 7860 9934
1180 2413 3713 5265 6548 8011
1365 2464 3953 5590 6553 8084
1406 2563 3986 5656 6579 8173
1520 2748 4302 5725 6768 8176
1576 2795 4462 5850 6960 8372

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 398962
2nd Prize Rs.7000/- 99617
3rd Prize Rs.3500/-
02545 15112 22734 31221 45274
51615 54351 74625 84081 86306
4th Prize Rs.200/-
0252 0649 3840 4827 5489 5625 5827
8284 9194 9699
5th Prize Rs.100/-
0250 0259 3921 5577 7940 8338 8647
9100 9114 9482
6th Prize Rs.50/-
0063 1537 2918 5035 6146 7275 8828
0068 1685 2925 5038 6319 7522 8911
0230 1843 3024 5337 6361 7629 9000
0268 2004 3313 5405 6377 7689 9004
0291 2511 3407 5471 6393 7894 9223
0679 2535 3446 5510 6417 7896 9238
0695 2639 3449 5511 6431 7899 9270
0700 2645 3798 5610 6561 7963 9452
0762 2659 3963 5652 6611 8120 9731
0916 2666 4179 5728 6722 8172 9778
0935 2739 4214 5779 6953 8174
0948 2740 4249 5788 7028 8184
1180 2742 4446 6031 7137 8416
1449 2812 4906 6044 7154 8662
1452 2897 4950 6084 7263 8753

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 445274
2nd Prize Rs.7000/- 20836
3rd Prize Rs.3500/-
09989 24240 33974 49547 51477
54688 58956 81148 85049 86151
4th Prize Rs.200/-
1079 1951 3121 4541 4749 5496 6292
7266 7810 9003
5th Prize Rs.100/-
0923 1493 1531 1681 2138 6466 6576
6664 6831 9825
6th Prize Rs.50/-
0137 1193 2444 3626 5939 7214 9511
0457 1202 2562 3824 5998 7253 9648
0543 1228 2576 4120 6084 7388 9680
0563 1251 2621 4160 6149 7503 9780
0569 1300 2670 4215 6167 7511 9819
0609 1404 2705 4297 6300 7724 9857
0676 1561 2717 4454 6403 8206 9871
0694 1679 2828 4573 6457 8477 9910
0709 1864 2832 4768 6498 8531 9937
0741 1917 2896 4812 6645 8704 9949
0750 2020 3123 5050 6671 8768
0776 2105 3353 5173 6768 8895
0856 2158 3358 5249 6802 9252
1049 2172 3421 5369 7040 9466
1160 2242 3508 5765 7171 9471

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 948837
2nd Prize Rs.7000/- 84579
3rd Prize Rs.3500/-
38558 46209 47047 49692 50829
54336 66619 74835 81769 92476
4th Prize Rs.200/-
1411 1455 2953 3362 3415 3939 4239
6091 7103 9943
5th Prize Rs.100/-
0341 0922 1504 2369 3678 3982 5563
5856 8676 9519
6th Prize Rs.50/-
0039 1288 3524 4813 6907 8181 9406
0184 1322 3555 4956 6938 8253 9493
0231 1351 3630 5016 7070 8274 9735
0337 1813 3768 5029 7078 8289 9764
0538 1923 3914 5509 7511 8301 9775
0651 2244 3917 5746 7556 8363 9852
0748 2250 3945 5828 7563 8415 9869
0774 2345 3962 6093 7704 8420 9882
0848 2588 4275 6267 7855 8649 9920
0927 2655 4296 6384 7873 8901 9966
0949 2798 4360 6421 7922 8952
1095 2946 4520 6427 7938 9000
1138 3131 4522 6767 7939 9064
1171 3486 4688 6802 7971 9171
1255 3496 4709 6859 8062 9216

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 574858
2nd Prize Rs.7000/- 69832
3rd Prize Rs.3500/-
07666 13237 14006 24178 31739
33580 39267 51131 53281 61438
4th Prize Rs.200/-
1727 2203 4854 5327 5572 7726 7780
8502 8804 8957
5th Prize Rs.100/-
0694 1445 2645 4388 7574 7681 9249
9732 9814 9938
6th Prize Rs.50/-
0086 1504 3049 4957 6252 7539 8836
0127 1724 3315 5032 6317 7559 9004
0184 1779 3514 5131 6555 7756 9155
0349 1802 3544 5193 6603 7846 9274
0379 1863 3586 5227 6610 7929 9373
0380 1999 3588 5300 6629 8119 9393
0401 2012 4109 5325 6708 8260 9634
0420 2042 4122 5571 6718 8344 9775
0612 2063 4194 5706 6740 8380 9848
0699 2109 4304 5714 6782 8385 9856
0768 2174 4336 5806 6880 8535
0797 2762 4355 5886 6962 8545
1022 2872 4720 5987 7106 8632
1075 2891 4860 6125 7195 8677
1429 2963 4880 6218 7440 8822

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 775282
2nd Prize Rs.7000/- 24574
3rd Prize Rs.3500/-
11290 12355 22965 40793 49077
57271 64508 67278 86995 89203
4th Prize Rs.200/-
1131 2073 2560 3035 4196 5440 5615
8475 9619 9698
5th Prize Rs.100/-
0983 1121 1451 2806 3331 7400 7427
7555 9596 9753
6th Prize Rs.50/-
0092 1542 3375 4578 6621 7454 8938
0189 1694 3473 4787 6661 7602 9188
0211 1764 3500 4788 6673 7664 9380
0235 1814 3526 5292 6711 7871 9406
0259 1865 3652 5584 6764 7879 9517
0306 1925 3769 5691 6780 7917 9631
0405 2339 3823 5850 6818 8166 9750
0805 2561 3840 5926 6852 8224 9842
0808 2859 3974 5940 6899 8330 9943
0949 3006 4083 6003 6923 8420 9991
1020 3052 4109 6212 6941 8461
1257 3149 4187 6372 7010 8512
1367 3179 4198 6421 7083 8705
1419 3206 4522 6492 7253 8735
1474 3338 4560 6571 7439 8865

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 574631
2nd Prize Rs.7000/- 22969
3rd Prize Rs.3500/-
07953 09289 38767 39511 61102
67434 73469 74078 77376 96041
4th Prize Rs.200/-
0083 0970 1482 2708 3217 3384 4436
5428 5527 9418
5th Prize Rs.100/-
0592 1017 2546 4100 4612 4619 5811
5925 7192 7590
6th Prize Rs.50/-
0016 1362 2731 3507 5400 6884 8436
0065 1436 2829 3567 5487 7144 8624
0188 1441 2853 3598 5577 7185 8679
0333 1549 2871 3684 5778 7227 8779
0359 2040 2879 3728 5839 7285 9183
0582 2076 2882 3772 5860 7288 9203
0605 2089 2888 4108 5919 7363 9810
0672 2148 2935 4235 5930 7591 9913
0955 2223 2948 4249 6057 7677 9949
0996 2274 2953 4285 6276 7819 9972
1070 2290 3120 4624 6308 7838
1077 2324 3243 4734 6458 7946
1098 2364 3244 4767 6460 7991
1183 2522 3286 5254 6539 8056
1217 2579 3368 5284 6643 8358

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 724743
2nd Prize Rs.7000/- 82527
3rd Prize Rs.3500/-
01283 03413 04069 30733 31386
46250 49932 79684 90610 99027
4th Prize Rs.200/-
0148 0652 1158 1842 1912 5224 5970
6321 6487 9298
5th Prize Rs.100/-
1034 1090 1884 3204 3871 5118 5605
7330 8007 9670
6th Prize Rs.50/-
0129 1355 2898 4270 5882 7652 9509
0155 1414 2903 4489 5922 8153 9514
0156 1450 2908 4592 6260 8162 9643
0207 1457 3160 4658 6369 8187 9679
0215 1596 3214 4737 6395 8222 9720
0248 1852 3602 4781 6581 8279 9774
0301 1896 3631 4872 6687 8398 9779
0400 1924 3711 5085 6700 8440 9881
0525 2107 3909 5236 6930 8526 9956
0723 2304 4002 5349 7252 8621 9986
0948 2363 4156 5389 7337 8665
1118 2479 4173 5551 7432 8792
1159 2515 4201 5575 7511 9033
1252 2790 4223 5668 7537 9382
1337 2893 4238 5712 7644 9504

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 863106
2nd Prize Rs.7000/- 52402
3rd Prize Rs.3500/-
02694 02800 07547 16498 29973
48358 49459 58614 63965 82193
4th Prize Rs.200/-
0102 0369 1910 5982 7741 7760 7974
8231 9698 9804
5th Prize Rs.100/-
3351 4458 4587 4818 5764 6217 6609
8911 9026 9046
6th Prize Rs.50/-
0022 1323 3026 3920 5711 6841 8739
0042 1590 3173 3971 5881 7131 8792
0096 1666 3183 4127 5928 7272 8817
0244 1673 3221 4350 6020 7357 9106
0537 1745 3256 4511 6132 7364 9313
0566 2032 3272 4583 6211 7594 9324
0594 2060 3370 4597 6221 7710 9361
0678 2079 3380 4602 6224 7714 9434
0692 2628 3398 4784 6359 7830 9673
0698 2679 3712 4802 6482 7943 9919
0777 2784 3748 4891 6638 8096
0892 2792 3802 5119 6643 8192
0943 2909 3806 5155 6665 8263
1210 2962 3917 5629 6806 8396
1310 2979 3918 5670 6816 8732

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 564245
2nd Prize Rs.7000/- 75235
3rd Prize Rs.3500/-
18442 18792 29432 31931 42184
53535 64631 75848 86787 97306
4th Prize Rs.200/-
2789 4454 5284 5365 5383 5751 7086
7743 9298 9676
5th Prize Rs.100/-
0055 0737 5140 5270 5527 6433 7219
7446 7995 8278
6th Prize Rs.50/-
0200 1112 2605 4036 5618 7727 8839
0240 1157 2628 4196 5834 7849 9050
0298 1299 2907 4250 5838 7898 9127
0414 1418 2924 4439 5936 8164 9214
0426 1492 2930 4442 6129 8240 9328
0568 1574 3234 4532 6142 8274 9390
0743 1577 3286 4696 6151 8304 9406
0802 1584 3464 4835 6373 8343 9587
0857 1647 3587 4976 6709 8381 9751
0923 1830 3617 5067 6844 8398 9949
1023 2026 3624 5142 7035 8408
1045 2225 3660 5423 7375 8444
1054 2243 3706 5482 7428 8505
1073 2266 3789 5526 7486 8565
1107 2416 3928 5590 7550 8583

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 139736
2nd Prize Rs.7000/- 74165
3rd Prize Rs.3500/-
17950 28477 39406 41506 52745
63219 63848 74891 85206 96276
4th Prize Rs.200/-
1784 2562 3539 4764 5050 5779 6471
6962 8669 8720
5th Prize Rs.100/-
0053 2417 2853 4894 7536 7848 8454
8664 8755 9427
6th Prize Rs.50/-
0113 1501 3994 4865 6360 7531 9159
0115 1534 4061 4982 6407 7648 9188
0198 1803 4116 5059 6561 7860 9504
0236 1994 4185 5344 6572 8047 9544
0253 2053 4260 5445 6575 8118 9639
0261 2200 4431 5505 6720 8128 9669
0614 2347 4464 5645 6831 8308 9750
0789 2505 4508 5979 6923 8330 9820
0792 2607 4509 6015 7090 8351 9946
0929 3110 4546 6072 7105 8387 9973
0956 3159 4675 6122 7189 8559
1090 3192 4689 6147 7326 8772
1248 3341 4761 6253 7351 8783
1264 3493 4845 6264 7439 8836
1435 3776 4853 6312 7512 9109

# తలరాతలు తారుమారు

≫ సందర్భంగా ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధాలను సిఎం గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి గడ్డతో తనకు పుట్టినప్పటి నుంచి సంబంధం ఉన్న కెసిఆర్...కోనాపూర్‌గా పిలుస్తున్న పోసానిపల్లిలో తమ తల్లి పుట్టారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడ లాయర్లు చైతన్యం చూపారన్న ఆయన.. జల సాధన ఉద్యమం 45 రోజులు చేశామని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో బ్రిగేడియర్లను నియమించామని...కామారెడ్డి బ్రిగేడియర్‌గా తానే ఉన్నానని కెసిఆర్ స్పష్టం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక కామారెడ్డిని జిల్లా చేసుకున్నామని కెసిఆర్ పేర్కొన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేయాలని గోవర్దన్ నన్ను చాలా సార్లు అడిగారు, ఇక్కడి నుంచి పోటీ చేయడం దైవకృపగా భావిస్తున్నారు. అద్భుతమైన నియోజకవర్గంగా కామారెడ్డిని అభివృద్ధి చేస్తాం' అని కెసిఆ్ హామీ ఇచ్చారు. మెడికల్ కాలేజీ తెచ్చుకున్నామని... కాళేశ్వరం పనులు ఆగమేఘాలపై జరుగుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే కామారెడ్డి,ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు నీళ్లు తెస్తామని హామీ ఇచ్చారు. దాదాపు రెండేళ్లలో రెండు ప్రాంతాల్లో నీళ్లు పారుతాయని వెల్లడించారు. త్వరలోనే విద్యాసంస్థలు,అనేక పరిశ్రమలు తీసుకువస్తామని... ప్రజలు ఊహించని అనేక అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కామారెడ్డి రూపురేఖలు మారుతాయని... అద్భుత నియోజకవర్గంగా మార్చి చూపుతానని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉండే ఆయుధం ఓటు అని కెసిఆర్ పునరుద్ఘాటించారు. తామాషాగా ఓటు వేస్తే మన తలరాతలు మారుతాయని హెచ్చరించారు. విచక్షణా జ్ఞానంతో ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని సూచించారు. పార్టీలు,అభ్యర్థులను చూసి ఓటు వేయాలని కోరారు. పార్టీల వైఖరిపై గ్రామాల్లో చర్చ జరగాలని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయాన్ని నాశనం చేశారని కెసిఆర్ విమర్శించారు. మూడు గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ చెబుతోందని... మోదీ స్వరాష్ట్రంలో కూడా 24 గంటల విద్యుత్ రావట్లేదని తెలిపారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం నిబంధన తెచ్చిందని... రాష్ట్రానికి రావాల్సిన రూ.25వేల కోట్లను కేంద్రం కోతపెట్టిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 180 మెడికల్‌కాలేజీలు ఏర్పాటు చేస్తే... రాష్ట్రానికి ఒక్కటే ఇవ్వలేదని మండిపడ్డారు. ఒక్క కాలేజీ ఇవ్వని బిజెపికి ఒక్క ఓటైనా ఎందుకు వేయాలని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడ్డాక ధరణి పోర్టల్ తీసుకువచ్చామని కెసిఆర్ తెలిపారు. రైతు బొటన వేలు పెడితేనే భూ మార్పిడి జరుగుతుందని వివరించారు. రైతుబంధు నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని... ధరణి తొలగిస్తే రైతుబంధు రైతు బీమా ఎలా వస్తుందని ప్రశ్నించారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలన్న వారినే బంగాళాఖాతంలో కలపాలని గులాబీ దళపతి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేల కొనుగోలుకు వచ్చిన వ్యక్తి రూ.50లక్షలతో పట్టుబడ్డారని, ఆ వ్యక్తినే కాంగ్రెస్ కామారెడ్డిలో తనపై పోటీకి దింపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజకీయ అస్థిరత తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డి ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కెసిఆర్ అన్నారు. కెసిఆర్‌తో పాటు కామారెడ్డికి పరిశ్రమలు,ఐటీ రంగం వస్తుందని, కామారెడ్డి నియోజకవర్గాన్ని బంగారు తునకలా చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. జాతీయ రహదారి,రైల్వే లైన్ ఉన్న కామారెడ్డిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు.

# కెటిఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**- ఆర్మూరు ఎన్నికల ర్యాలీలో అపశ్రుతి**

**ఆర్మూర్, నవంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో గురువారం అపశ్రుతి చోటు చేసుకుంది. కేటిఆర్‌తో పాటు పలువురు నేతలు బస్సుపై నుంచి ప్రచారం చేస్తుండగా ఒక్కసారిగా డ్రైవర్ బ్రేకులు వేయడంతో స్వల్పగాయాలు అయ్యాయి. ప్రచార వాహనం డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో పైన ఉన్న రెయిలింగ్ విరిగి నేతలు కొందరు కిందపడబోయారు. అయితే రెయిలింగ్ విరిగి కింద పడకపోవడం, సిబ్బంది అప్రమత్తతో ముప్పు తప్పింది. ఆర్మూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఈ ఘటన చోటు చేసుకుంది. ర్యాలీగా వెళుతున్న సమయంలో ఒక్కసారిగా వాహనం బ్రేకులు వేశారు. ఈ ప్రమాదంలో బిఆర్ఎస్ ఎంపి కెఆర్ సురేష్‌రెడ్డి కిందపడిపోవడంతో గాయాలు అయ్యాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ముందుకు పడబోగా వెనుక ఉన్న సిబ్బంది పట్టుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఇతరులు రెయిలింగ్ ముందుకు వంగి ఆగిపోయారు. ఈ ఘటన తరువాత కేటిఆర్ తన కార్యక్రమాలను కొనసాగించారు. ఈ ఘటనపై కేటిఆర్ వెంటనే స్పందించారు. అదృష్టవశాత్తు తనకు ఏలాంటి ప్రమాదం జరగలేదని, తన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందవద్దని పార్టీ కేడర్‌కు, ప్రజలకు తెలిపారు, ఈ ఘటన తరువాత ఆయన ముందుగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల ప్రకారం ఆర్మూర్ ర్యాలీని ముగించి కొడంగల్ రోడ్‌షోలో పాల్గొన్నారు.

# ఐదుగురితో కాంగ్రెస్ తుది జాబితా

≫ అనూహ్యంగా ఇప్పటికే పటాన్‌చెరు నియోజకవర్గానికి నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించిన కాంగ్రెస్ అంతే అనూహ్యంగా అభ్యర్థిని మార్చింది. తుది జాబితాలో ఆ నియోజకవర్గ అభ్యర్థిగా కాట శ్రీనివాస్‌గౌడ్‌ను ఫైనల్ చేసింది. తుంతుర్తి నియోజకవర్గ నేత అద్దంకి దయాకర్‌కు హైకమాండ్ ట్విస్ట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో మందుల శ్యామూల్‌ను ఖరారు చేసింది.



గురువారం పటాన్‌చెరులో బుల్డోజర్లతో ర్యాలీ నిర్వహించిన బిజెపి అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్

# ఇబ్రహీంపట్నం రణరంగం

≫ ఉద్రిక్తత వాతారణం ఏర్పడింది. రాళ్లు, చెప్పులు, పార్టీ జెండాల కర్రలు విసురుకున్నారు. ఈ క్రమంలో ర్యాలీలో పాల్గొన్న ఇరు పార్టీల కార్యకర్తలకు, మహిళలకు, పోలీసులకు సైతం గాయాలయ్యాయి. ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో పోలీసులు నియంత్రిచలేక పోయ్యారు. దీంతో పోలీసులు తమ లాఠీలకు పని చెప్పి ఇరు పార్టీల కార్యకర్తలను చెల్లా చెదురు చేసారు. అయినా వినకుండ రాళ్ళు రువ్వడంతో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో కాస్తశాంతించారు. ఈ క్రమంలో ఇరు పార్టీల ప్రచార రథాలు, వాహనాలు, ప్రయాణికుల వాహనాలు,ఆర్టీసిబస్సులు ధ్వంసమయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సెక్యూరిటి ప్రకాష్‌కు గాయాలయ్యాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ హరిత దన్‌రాజ్ తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సుమారు 50మందికి పైగా ఇరు పార్టీల కార్యకర్తలకు, మహిళలకు గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న పలు ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఎన్నికల అధికారులు, పోలీసులపై ప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల ర్యాలీలు నిర్వహించడానికి ఒకే సమయంలో అనుమతులు ఎలా ఇస్తారని ప్రజలు ఎన్నికల అధికారులను, పోలీసులను ప్రజలను ప్రశ్నిసున్నారు.



ఆందోళనకారుల దాడిలో ధ్వంసమైన వాహనం

**పోలీసులకు గాయాలు.. పరామర్శించిన సిపి**

ఎన్నికల సందర్భంగా నామినేషన్ల కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న డిసిపి శ్రీబాలతో సహా పది మందికి పైగా పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడ్డ పోలీసులను పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. గాయ పడ్డ హార్షవర్ధన్, మహేశ్, ప్రశాంత్, బూడిద రాజు, ఎమ్మెల్యే గన్‌మేన్ ప్రకాష్ తదితరులను రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ పరామర్శించారు. వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ధైర్యాన్ని నింపారు. వారి ధైర్య సహాసాలను అభినందించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు చెప్పారు.

**ఓటమి బయంతోనే దాడులకు తెగబడ్డారు: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి**

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు ఓటమి బయంతో దాడులకు తెగబడ్డరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. నామినేషన్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...పథకం ప్రకారమే తమ కార్యకర్తలపై బిఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ల దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఒంటి గంటలోపే తన నామినేషన్ వేయాల్సి ఉన్నా తనకు లైన్ క్లియర్ చేయడంలో పోలీసులు విఫలయయ్యారన్నారు. పోలీస్ అధికారులపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నిలు చట్టపరంగా నిస్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి తనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. రాళ్ల దాడుల్లో గాయపడ్డవారికి అండగా ఉంటానన్నారు.

**మా కార్యకర్తల జోలీకి వస్తే ఊరుకోం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

మా కార్యకర్తల జోలీకి వస్తే ఊరుకోమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నామినేషన్ ర్యాలీలో జరిగిన ఘర్షణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...నామినేషన్ ర్యాలీలో జరిగిన ఘర్షణలో 36మంది బిఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలయ్యాయని వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కావాలని ఓటమి భయంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడిలో గాయపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటాన్నారు. ఇలాంటి దాడులకు ప్పాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. దాడులకు భయపడే వాడిని కాదని, తనపై మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయాడన్నారు. తనకు గెలుపుతోనే సమాదానం చెబుతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి మ.12.35, హస్త రా.12.08
వ.ఉ.7.07-8.51
దు.ఉ.8.26-9.11
2) మ.12.14-12.59
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి.

**వృషభం :** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**మిథునం :** జీర్ణసంబంధమైన ఇబ్బందులు ఏర్పడవచ్చు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం :** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**సింహం :** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి

**కన్య :** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**తుల :** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు.

**మకరం :** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**కుంభం :** వృత్తి,ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. చిరునవ్వును చెరగనివ్వరు.

**మీనం :** సుగంధద్రవ్యాలను కొనుగోలు చేస్తారు. వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసేందుకు గుర్రం పై వచ్చిన ఓ అభ్యర్థి

# ఆరుగురు సభ్యులతో బిజెపి మరో జాబితా

**హైదరాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:** బిజెపి మరో జాబితాను విడుదలచేసింది. ఇప్పటి వరకు 100 స్థానాలకు ప్రకటించిన బిజెపి, గురువారం మరో ఆరుస్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటి వరకు నాలుగు విడుదలలో 100 స్థానాలను ప్రకటించింది. మరో 8 స్థానాలకు జనసేనకు కేటాయించింది. మొత్తం 12 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అందులో మేడ్చేల్, నాంపల్లి, సంగారెడ్డి, శేరిలింగంపల్లి, పెద్దపల్లి, కంటోన్మెంట్‌లకు అభ్యర్థులను ప్రకటించారు. వీరికి ఫోన్ చేసి టికెట్ విషయాన్ని అధిష్టానం చెప్పింది. మధిర, వికారాబాద్, నర్సంపేట, అలంపూర్, దేవకద్ర, చాంద్రాయణగుట్ట స్థానాలను ప్రకటించాల్సి ఉంది. కాగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి బి ఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీలో కనిపించని యువత బిజెపిలో ఉన్నారన్నారు. బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో బిసి సామాజిక వర్గాల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. దీపావళి తరువాత ప్రచారంలో మరింత ముందుకు పోతామన్నారు. బిజెపి హామి ఇస్తే నెరవేర్చే పార్టీ అన్నారు. బిఆర్ఎస్ మోసపూరిత పార్టీ అన్నారు. రాష్ట్రంలో వచ్చే బిజెపి అన్నారు.

| | |
|---|---|
| మేడ్చేల్ | ఎస్.రామచంద్రరావు |
| నాంపల్లి | రాహుల్ చంద్ర |
| సంగారెడ్డి | పులిమామిడి రాజు |
| శేరిలింగంపల్లి | రవికుమార్ యాదవ్ |
| పెద్దపల్లి | దుగ్యాల ప్రదీప్‌కుమార్ |
| కంటోన్మెంట్ | కృష్ణప్రసాద్ |

# ఇకపై ఇంజినీరింగ్ కాలేజీలకు మూడేళ్లకోసారి అనుమతులు

**బిబిఎ, బిసిఎ కోర్సులు కూడా ఎఐసిటిఇ పరిధిలోకి**

**హ్యాండ్‌బుక్ డ్రాఫ్ట్‌కు రూపకల్పన**

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలకు అఖిల భారత సాంకేతికవిద్యా మండలి(ఏఐసీటీఈ) ప్రతి ఏడాది అనుమతి ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇకపై మూడేళ్లకోసారి అనుమతులు ఇవ్వనున్నారు. బీబీఏ, బీసీఏ కోర్సులను కూడా ఏఐసీటీఈ పరిధిలోకి తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ అప్రూవల్ ప్రాసెస్‌ను ఏఐసీటీఈ హ్యాండ్ బుక్‌లో విడుదల చేసింది. 2024-27 విద్యా సంవత్సరానికి అనుమతులు ఇచ్చేందుకు ఏఐసీటీఈ హ్యాండ్‌బుక్‌ను రిలీజ్ చేశారు. వచ్చే ఏడాది నుంచి బీబీఏ, బీసీఏ కోర్సులకు సంబంధించిన ఏఐసీటీఈ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ సహా వృత్తి విద్యా కాలేజీలు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు కౌన్సెలర్లను నియమించుకోవాలని.. మానసిక కౌన్సెలింగ్ సేవలను అందించాలని సూచించింది. ఇప్పటికే నడుస్తున్న విద్యా సంస్థలు ఏఐసీటీఈ అనుమతి లేకుండానే అప్లయిడ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, వొకేషనల్ కోర్సులు నిర్వహించుకోవచ్చు.. అలాగే బీటెక్, డిప్లమా కోర్సులను తెలుగు సహా ప్రాంతీయ భాషల్లో నిర్వహించుకోవడానికి అనుమతి ఇస్తూ.. ఇక నుంచి ఏ సబ్జెక్టునైనా మైనర్‌గా బోధించవచ్చని పేర్కొంది. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్, ట్విన్నింగ్, జాయింటన డిగ్రీ, డ్యూయల్ డిగ్రీలను నిర్వహించుకోవచ్చు. ఏఐసీటీఈ డీ డ్రాఫ్ట్ మార్గదర్శకాలపై ఈ నెల 17 లోపు సూచనలు ఇవ్వాలని ఏఐసీటీఈ హ్యాండ్ బుక్‌లో సూచించింది. తెలంగాణలోని ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రికొత్తగూడెం వంటి జిల్లాల్లో విద్యావకాశాల పెంపు కోసం ప్రయత్నం చేయాలని ఏఐసీటీఈ రాష్ట్రానికి సూచించింది

# కెసిఆర్ గొంతు నులిమేయాలని చూస్తోన్న మోడీ, రాహుల్

- కెసిఆర్ స్కీంలు కావాలా..? కాంగ్రెస్ స్కాంలు కావాలా?
- సిరిసిల్ల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ గొంతుకను నులిమేయాలనే ఒక ఎజెండాతో రాహుల్‌గాంధీ, నరేంద్రమోడీ దండయాత్ర చేయడానికి వస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ఉన్న 23 యేండ్ల గొంతుక, తెలంగాణ ప్రజల తరపున దేశవ్యాప్తంగా వాణి వినిపిస్తోన్న కెసిఆర్‌ను తెలంగాణలోనే బొందపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్రమోడి దండయాత్ర చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్‌పై ఢిల్లీ దండయాత్ర చేస్తోంటే కెసిఆర్‌కు అండగా నిలబడుదామా.. లేదా ఢిల్లీతో గొంతు కలిపి మనం కూడ కెసిఆర్ గొంతు పిసుకుదామా ఒకసారి ఆలోచించాలని కోరారు. 55 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పి ఓట్లు అడగాలని అలాగే తొమ్మిదన్నర సంవత్సరాల బిజెపి రాష్ట్రానికి ఏం చేసిందో నిలదీయాలని పిలుపునిచ్చారు. కరంట్, సాగు, తాగు నీరువ్వని, సంక్షేమం సరిగా చేయని కాంగ్రెస్‌కు ఓటేద్దామా ఆలోచించాలన్నారు. కరంట్ కావాలా..కాంగ్రెస్ కావాలా...కన్నీళ్లు కావాలా.. నీళ్లు కావాలా... కెసిఆర్ స్కీంలు కావాలా... కాంగ్రెస్ స్కాంలు కావాలో తెలంగాణ రైతులు ఆలోచించాలని కోరారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చి రాష్ట్రం, దేశంతోపాటు విదేశాల్లో ఒక గుర్తింపు దక్కిందంటే సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదమేనని కెటిఆర్ తెలిపారు. అన్ని రంగాల్లో సిరిసిల్ల రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని కెటిఆర్ తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న కెటిఆర్

# రేపు లాసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్

**14 నుంచి 21 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**23, 24న వెబ్ ఆప్షన్లు.. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి**

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను రేపు(శనివారం) జారీ చేయనున్నారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. లాసెట్, పీజీ లాసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఈ నెల 14 నుంచి 21 వరకు అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు.

లాసెట్ అడ్మిషన్లకు సంబంధించిన సమావేశం గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, లాసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు సమావేశంలో పాల్గొన్నారు. 14 నుంచి 21 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 16 నుంచి 19 వరకు స్పెషల్ కేటగిరీ వారికి ఫిజికల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ హైదరాబాద్‌లో నిర్వహిస్తారు. 22న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. 23, 24న వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 25న ఎడిట్ అవకాశమిచ్చారు. 28న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 4 నుంచి 2023-24 విద్యా సంవత్సరం క్లాసులు ప్రారంభం కానున్నాయి.

**8వేల సీట్లు అందుబాటులో ..**

రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 20,234 మంది అర్హత సాధించగా 22 కాలేజీల్లో 4790 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 5 సంవత్సరాల కోర్సులో 6039 మంది అర్హత సాధించగా.. 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

పీజీ లాసెట్‌లో 2776 మంది అర్హత సాధించగా.. 17 కాలేజీల్లో 930 సీట్లు అందబాటులో ఉన్నట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 700 సీట్లు అదనంగా వచ్చాయి. కొత్త కాలేజీలకు అనుమతులు ఇవ్వడంతోపాటు.. కొత్త కోర్సులను ప్రారంభించడం.. అదనపు సీట్లు పెరగడంతో మొత్తంగా ఈ ఏడాది 700 వరకు సీట్లు పెరిగిన్నట్టు తెలుస్తోంది.

# పదోన్నతులు పొందిన జిల్లా జడ్జీలు, న్యాయాధికారులకు పోస్టింగులు

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పని చేస్తున్న 17 మంది జిల్లా న్యాయాధికారులను బదలీ చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అదే విధంగా జిల్లా న్యాయాధికారులుగా పదోన్నతి పొందిన వారికి పోస్టింగులు ఇచ్చింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన వారి వివరాలు.... కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న బి శ్రీదేవిని హన్మకొండలోని ఫ్యామిలి కోర్టు రెండో అదనపు జిల్లా అదనపు న్యాయమూర్తిగా, హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు 12 వ అదనపు జడ్జిగా ఉన్న పి ప్రదీప్‌కుమార్‌ను రంగారెడ్డి జిల్లా 12 వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జిగా బదలీ చేశారు.

కొత్తగూడెంలో మొదటి అదనపు న్యాయాధికారిగా ఉన్న ఎ నిరజను కరీంనగర్‌లోని ఎస్సీ,ఎస్టీ మూడో అదనపు అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా, హైదరాబాద్‌లోని 15 వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ జడ్జిగా ఉన్న బి పుష్పలతను హైదరాబాద్‌లోని పోక్సో కేసులు విచారించే ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జిగా, హుజూరాబాద్ సీనియర్ జడ్జిగా ఉన్న డివి నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులో 25 వ అదనపు చీఫ్ జడ్జిగా, ఖమ్మంలో పని చేస్తున్న ఎన్ అమరావతిని సూర్యాపేట ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా, మేడ్చల్,మల్కాజిగిరిలో ఉన్న జే విక్రంను పోక్సో కేసులను విచారించే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రత్యేక జడ్జిగా, మహబూబ్‌నగర్‌లో ఉన్న ఎంకె పద్మావతిని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు జడ్జిగా, హైదరాబాద్‌లో పని చేస్తున్న డి దుర్గా ప్రసాద్‌ను నల్గొండలో ఉన్న మూడో అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జిగా, బోనగిరిలో ఉన్న కె మురళీమోహన్‌ను సిద్ధిపేట ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా, మహబూబ్‌నగర్‌లో ఉన్న సి ఆశాలతను నిజామాబాద్ 3 వ ఫ్యామిలీ కోర్టు అదనపు జిల్లా సెషన్స్ జడ్జిగా, సికింద్రాబాద్‌లో పని చేస్తున్న జి వేణును మిర్యాలగూడ 5 వ అదనపు జిల్లా జడ్జిగా, హన్మకొండలో ఉన్న పి అంజనేయులును రాజేంద్రనగర్‌లో ఉన్న పోక్సో కేసులు విచారించే ఫాస్ట్ ట్రాక్ జడ్జిగా , మంచిర్యాలలో ఉన్న జి ఉదయ్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టు 24 వ అదనపు చీఫ్ జడ్జిగా , హన్మకొండలో ఉన్న మంద వెంకటేశ్వరరావును సిటీ సివిల్ కోర్టు 26 వ అదనపు చీఫ్ జడ్జిగా పదోన్నతులు కల్పించారు.

అదే విధంగా మంచిర్యాల ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జిగా ఉన్న కె ప్రభాకరరావును సంగారెడ్డి జిల్లా ముఖ్య జిల్లా జడ్జిగా బదలీ చేసింది. ఆయనతో పాటు మరో 16 మంది జిల్లా ముఖ్య జిల్లా న్యాయాధికారులను బదలీ చేశారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ లక్ష్యంగా ప్రచారం

**బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్**

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** డబుల్ ఇంజన్ సర్కారే లక్ష్యంగా ప్రచారం కొనసాగిస్తున్నామని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ పేర్కొన్నారు. గురువారం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖట్లాడారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రానికి కేంద్రమంత్రులు, ముఖ్యనేతలు రాబోతున్నారన్నారు. మునుగోడు, పాలకుర్తి అసెంబ్లీ స్థానాలలో అనురాగ్ ఠాకూర్ ప్రచారం కొనసాగిస్తారని, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌లలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాయల, వరంగల్ ఈస్ట్, మెస్ అసెంబ్లీ పరిధిలో అశ్వినీ వైష్ణవ్, నవంబరు 11న ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రచారం ఉంటుందన్నారు. ఈనెల 27వ తేదిన జరిగే ఎన్నికల ప్రచారాలలో ప్రధాని నరేంద్రమోడితో పాటు జాతీయ నేతలు పాల్గొంటారన్నారు. కొన్ని చోట్ల అభ్యర్థుల విషయంలో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించామన్నారు.

## పత్తి అమ్మకాలకు మారిన నిబంధనలు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రైతులు తాము పండించిన పత్తిని అమ్ముకోవాలంటే బయోమెట్రిక్‌ను తప్పనిసరి వినియోగించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. ఆధార్ బయోమెట్రిక్ నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే రైతుల నుండి పత్తి కొనుగోలు చేయాలని కాటన్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంది. బయోమెట్రిక్ ప్రక్రియలో భాగంగా తొలుత రైతల వేలిముద్రలను నిర్ధారణ చేస్తారు. ఒక వేళ వేలి ముద్రల ద్వారా నిర్ధారణ కాకపోయినట్లయితే ఐరీస్ స్కానింగ్ చేయనుంది. వేలి ముద్రలు, ఐరీష్ విధానం ద్వారా కూడా ఆధార్ ధృవీకరణ కాకపోయినట్లయితే ఓటీపీ, క్యూఆర్ కోడ్ స్కాన్ చేపడతారు. ఆధార్ కార్డ్ బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తియితేనే రైతుల నుండి మద్దతు ధరకు క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున పత్తిని కొనుగోలు చేస్తారు. ఆధార్ కార్డు లేనివారు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు, పాన్ కార్డు, ఓటర్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్ బుక్ వంటి గుర్తింపు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

## హీరోయిన్ రష్మికకు తెలుగు ఫిల్మ్ జర్నలిస్టుల మద్దతు

**డిజిపికి ఫిర్యాదు**

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** సినీ హీరోయిన్ రష్మిక మందన్న డీప్ ఫేక్ వీడియోపై ఆమె రియాక్ట్ అవుతూ విచారం వ్యక్తం చేశారు. ఈ వీడియో పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు స్పందిస్తూ రష్మికకు తమ మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తెలుగు సినిమా జర్నలిస్టులు సైతం మీ వెనక మేము ఉన్నామంటూ ఆమెకు సపోర్టు ప్రకటించారు. ఈ మేరకు తెలుగు సినిమా జర్నలిస్ట్ అసోసియేషన్ రష్మిక ఫేక్ వీడియో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిన డిజిపికి ఫిర్యాదు చేశారు.

## జనసేన ప్రచార కార్యదర్శిగా సాగర్ నియామకం

**నియామక పత్రం అందజేసిన పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ జనసేన పార్టీ ప్రచార కార్యదర్శిగా ప్రముఖ బుల్లితెర నటుడు ములుకుంట్ల సాగర్‌ను నియమించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో సాగర్‌కు అందజేశారు. జనసేన భావజాలానికి ఆకర్షితులైన సాగర్ కొద్ది రోజులక్రితం పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

జనసేన- బీజేపీ కూటమి సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని.. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పవన్ కళ్యాణ్... సాగర్‌కు సూచించారు. ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 757 of 2022**
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Kukalakuntla Lahari & Another ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**1. Kukalakuntala Lahari,** S/H/O. Ponnam Sai Babu, R/o. H. No. 6-274/A, Flat No. G1, Sainath Nagar, Rajarajeswari Residency, Nizampet, Hyderabad, Telangana - 500090.
**2. M/s. Sai Srinivasa Techno Tutions,** Rep. by its Proprietor - Kukalakuntla Lahari, R/o. Balaji Hills, Plot No. 6, Door No. 3-171/B/6, Door No. 3-171/B/6, Nizampet, Hyderabad, Telangana - 500090.
Please take the Summons in the above **O.A. No. 757/2022** filed by the Applicant for Recovery of money of **Rs. 24,48,382.60/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"** and posted the matter to **12.12.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **12.12.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the day **02nd of November, 2023.**
(By order of the Tribunal)
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL**
**HYDERABAD**

# తల్లి భారతి మెడలో ముత్యాలదండ ఇస్రో

- లోక్‌సత్తా అధ్యక్షుడు డా. జయప్రకాష్ నారాయణ్




జె.ఎ.కమలాకర్ దంపతులను ఆకృతి-సర్ సి.వి.రామన్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తున్న జయప్రకాష్ నారాయణ, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆకృతి సుధాకర్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 9, ప్రభాతవార్త :** నేడు ప్రతీభారతీయుడు చంద్రుడి ఉపరితలం మీద అడుగుపెట్టినట్లు, తలెత్తుకుని తిరుగుతున్నాడని, ఇందుకు మూలకారకులైన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, కమలాకర్ తదితర సిబ్బందని, వారికి యావత్‌జాతి ఎలుగెత్తి అభినందన నమకృతులు తెలుపుతున్నారని, తల్లి భారతి మెడలో గొప్ప ముత్యాలదండ ఇస్రో అని, అందులో విలువైన వజ్రం జె.ఎ.కమలాకర్ అని డా. జయప్రకాష్ నారాయణ్ అభివర్ణించారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భారతరత్న సర్ సి.వి.రామన్ 135వ జయంతిని పురస్కరించుకొని ఎఫ్ఐసిసిఐ సీఎండి అచ్చుత జగదీష్‌చంద్ర సభాధ్యక్షతన జరిగిన ప్రతిష్టాత్మక ఆకృతి-సర్ సివి.రామన్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయప్రకాష్ నారాయణ విశిష్ట అతిథులు సంస్థ అధ్యక్షుడు ఆకృతి సుధాకర్, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులతో కలిసి చంద్రయాన్ 3 రూపకర్త, పరీక్ష సమీక్ష స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జె.ఎ.కమలాకర్ దంపతులను ఘనం గా సత్కరించి ఆకృతి-సర్ సి.వి. రామన్ ఎక్సలెన్సీ అవార్డును ప్రదానం చేసి ప్రసంగించారు. చంద్రయాన్ విజయంతో 3 అంశాలు బోధపడుతున్నాయని, మొదటిది ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తే ఏం జరుగుతుందో తెలిసిందని, ప్రతిభపాటవాలను ప్రకృతిపరంగా వచ్చినా మూలపడిపోతున్నవారు ఈ దేశంలో కోకొల్లలున్నారని, కారణం నేటికీ సరైన విద్యను అందించలేక పోతున్నామని, రెండోది ఇలాంటి విజయాలను అన్నిరంగాల్లో పొందేందుకు కృషిచేయాలని, మూడవది ఇంతకాలం గుత్తాధిపత్యం, తదితర చేసిన తప్పులు తెలుసుకొని యువత దేశాభివృద్ధి దిశగా ముందుకొస్తే ప్రయోజనాలు, విజయాలు లెక్కకుమిక్కిలేనని జయప్రకాష్ స్పష్టం చేశారు. ఇప్పుడున్న అజ్ఞానం, మూర్ఖత్వం నుండి ప్రతీఒక్కరూ బయటపడాలని పిలుపునిచ్చారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ భారతజాతి గర్వపడి తలెత్తుకు తిరిగేలా ఇస్రో తెచ్చిన గౌరవం మరువలేని మాటలకందనిదని, ప్రగతిపథంలో దూసుకుపోవడానికి, సాంకేతికంలో భారతదేశం ఏమాత్రం తక్కువ కాదని నిరూపిస్తూ చేసిన క్రియాశీలక కృషికి కమలాకర్, యావత్ సిబ్బందికి శుభాభినందనలు తెలిపారు.

ఫారము నం. 4 (రూల్ 5లోని సబ్‌రూల్ (2ఎ) చూడుము)
డెట్ రికవరీ ట్రిబ్యునల్ ప్రొసీజర్ రూల్, 1993లోని రూల్ 5లోని సబ్‌రూల్ (2ఎ)తో చదవబడుతూ చట్టములోని సెక్షన్ 19లోని సబ్‌సెక్షన్ (4) క్రింద సమన్లు
**గౌ॥ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 సమక్షములో**
**త్రివేణి కాంప్లెక్స్, 1వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్-500001**
**ఓ.ఎ. నం. 465 ఆఫ్ 2022**
**దిగువ వారి మధ్య: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్,** రిజిస్టర్డ్ ఆఫీస్: "త్రిశూల్", సమర్థేశ్వర టెంపుల్ ఎదురుగా, న్యూ లేన్ గార్డెన్, ఎల్లీస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006 మరియు బ్రాంచ్ ఆఫీస్: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎస్ఎంఇ సెంటర్, హైదరాబాద్, 6-3-879-బి, జి. పుల్లారెడ్డి బిల్డింగ్, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్, టి.ఎస్.-500016. ...దరఖాస్తుదారు
మరియు
**1) మెస్సర్స్ తల్వార్ ఆటోగ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు** ...ప్రతివాదులు
**దిగువవారికి,**
**1. మెస్సర్స్ తల్వార్ ఆటోగ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రతినిధిగా ప్రతివాది నెం. 2, సునిల్ తల్వార్, రిజిస్టర్డ్ ఆఫీస్ నెం. బి-3, తల్వార్ టవర్స్, 1వ అంతస్తు, సనత్‌నగర్, హైదరాబాద్, టి.ఎస్.-500018
O.A. No. 465/2022 రిజిస్ట్రార్ డిఆర్‌టి-2 వారి సమక్షములో తేది: 14.12.2023న లిస్ట్ చేయబడును. రూ. 2,57,69,781.69/- డెట్స్ రికవరీ కోసం మీపై దాఖలు చేయబడిన (OA), చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద సదరు దరఖాస్తుదారుకు మీ గౌరవ ట్రిబ్యునల్ సమన్లు/నోటీసు జారీచేయుచున్నది. (డాక్యుమెంట్లు మొ॥గు॥ కాపీలతో పాటు దరఖాస్తు జత చేయడమైనది)
చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్ (4)కు అనుగుణంగా మీకు, ప్రతివాదులకు దిగువ తెలిపిన విధంగా ఆదేశించడమైనది.
i) సమన్లు జారీచేసిన తరువాత మిమ్ములను ఎందుకు విడిచిపెట్టకూడదో కారణం తెలుపమని కోరుతూ ముప్పై రోజుల షోకాజు నోటీసు.
ii) ఒరిజినల్ దరఖాస్తులు క్ర.సం. 3ఎ క్రింద దరఖాస్తుదారు ద్వారా పొందుపరచిన ఆస్తులు మరియు అస్సెట్స్ కాకుండా ఆస్తులు లేదా అస్సెట్స్ యొక్క వివరములతో తెలుపుట.
iii) ఒరిజినల్ దరఖాస్తు క్ర.సం. 3ఎ క్రింద తెలియపరచిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర అస్సెట్స్ మరియు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకుండా లేదా విక్రయించకుండా నిరోధించి పెండింగ్‌లో గల దరఖాస్తుపై వాదనలు విని మరియు ఇతర ఆస్తులను అటాచ్‌మెంట్ చేయుట.
iv) ట్రిబ్యునల్ వారి ముందస్తు ఆమోదం లేకుండా ఒరిజినల్ దరఖాస్తులోని క్ర.సం. 3ఎ క్రింద పొందుపరచిన లేదా తెలియజేసిన ఆస్తులను మరియు/లేదా ఇతర ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్‌గా సృష్టించి సాధారణ వ్యాపార పద్ధతిలో ఏవైనా ఆస్తులను మినహాయించి సదరు ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలను నిషేధించడమైనది.
v) అట్టి ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్‌గా హోల్డింగ్స్ కలిగిన బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థల వద్ద నిర్వహించబడు ఖాతాలలోని సేల్ ప్రొసీడ్స్ డిపాజిట్ లేదా సాధారణ వ్యాపార కోర్స్ పద్ధతిలో ఆస్తులు మరియు ఇతర ఆస్తులు లేదా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ద్వారా తీర్చివేయుటకు సేల్ ప్రొసీడ్స్ ద్వారా ఖాతాలోనికి మీరు చెల్లించవలసియున్నది.
అంతేగాక దరఖాస్తుదారుకు కాపీలతో పాటు వ్రాత పూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలుచేసి మరియు తేది: 14.12.2023న ఉ॥ 10.30 గం॥లకు హాజరు కావల్సిందిగా కోరుతూ, విఫలమైనచో మీ గైర్హాజరు సమయంలో దరఖాస్తుదారు తరపున వాదనలు విని, నిర్ణయించబడును.
**ఈ ప్రతి తేది: 03 అక్టోబర్, 2023న ట్రిబ్యునల్ ద్వారా సీలు వేసి మరియు నాచే జారీచేయడమైనది.**
**సమన్లు జారీచేసిన అధీకృత అధికారి సంతకం**



వార్త

కొన్ని సందర్భాలలో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

–చార్లెస్ బక్స్‌టన్

# మిస్సింగ్ కేసుల 'మిస్టరీ'!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తుల్లో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమవుతున్న వారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు అదృశ్యమయ్యారని మొన్న జులైలో కేంద్ర హోంశాఖసహాయ మంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవసభ్యుడు ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలను వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండులక్షల ఇరవై ఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019-21 వరకు ముప్పైనాలుగువేల నాలుగువందల తొంభైఐదు మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైఎనిమిది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల మంది బాలికలు మిస్ అయినట్లు స్పష్టం చేశారు. ఇదే కాదు అంతకుముందు నుంచి చూసుకున్నా యేడాదియేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు 16శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్రమంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలాతిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా అదృశ్యాల సంఖ్య యేడాదియేడాదికి పెరుగుతున్నదనే విషయం కాదనలేని వాస్తవం. అందుకు రకరకాల కారణాలు ఉండవచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడిలతో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగి వస్తారో రారో, తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నది. గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండానే పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి పోయి తిరిగి వచ్చినా, వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లిసంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరువిప్పలేకపోతున్నారు. అయితే నమోదైనకేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికి మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపిలో వారి కుటుంబ సభ్యులో మిస్ అయినప్పుడు మాత్రం కొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నారు. అంతగా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనుమడు అదృశ్యమైన కేసులో ఆనాడు రాష్ట్రపోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ చిన్న ఆచూకీ కూడా కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైపోయారు. అంతకుముందు కరీంనగర్‌జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరోఅదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికోప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

## ప్రజావాక్కు



### ఓటు మన జన్మహక్కు

**మరో** ఏడెనిమిది నెలల్లో అంటే 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీఎన్నికలు జరగబోతున్నాయి. అయితే ఎప్పటిలాగే ఓటుకు ఉన్న ప్రాధాన్యత అనేది అంతా ఇంతా కాదు. ఎందుకంటే ఓటు అనేది మన జన్మహక్కు. అందులో భాగంగా వజ్రాయుధం వంటి మన ఓటు మంచి పరిపాలన దక్షకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతుంది అనే మాట సత్యదూరం కాదు. అదేవిధంగా మనం వేసే ఓటు ఎంతో కొంత మన తలరాతను మార్చేలా ఉండాలి. కానీ మనకు శాపంలా మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో మారరాదు. అలాగే ఓ రక్షణ కవచం లాంటి మన ఓటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, అంతేకాదు కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు అత్యంత సౌకర్యవంతంగా జీవించేందుకు ఉపయోగపడాలి. అలా కాకుండాకాసులకు కక్కుతిపడి, ఒత్తిడులకు ప్రలోభాలకు లొంగిపోయి, ప్రజలను మభ్యపెట్టేందుకు కొంతమంది నాయకులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి పొరపాటున మనఓటును మనం అమ్ముకున్నట్లయితే అంతకుమించిన దౌర్భాగ్యం ఇలలోనైనా కలలోనైనామనకు మరొకటిఉండదు కాకఉండదు.

–బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### అవగాహన కల్పించాలి

**చాలా** మందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు హక్కు వినియోగించే పద్ధతిపై అవగాహన లేదు. మిషన్‌లో ఎక్కడ బటన్‌నొక్కితే ఓటు పడుతుందో తెలియడం లేదు. ఓటు వేయడానికి కంపార్ట్మెంట్‌లోకి వెళ్లి ఓటు వేయడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. అందుకే అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి. అలాగే వివిధ ప్రచార సాధనలతో ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై అవగాహన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

–షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సెలవు ఇవ్వాలి

తెలంగాణలో ఈనెల30న తెలంగాణఅసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజు అనగా డిసెంబరు ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి సెలవును ఇవ్వాలి. పోలింగ్ జరిగిన రోజు సామాగ్రి మొత్తం అప్పచెప్పే వరకు అర్థరాత్రి అయిపోతుంది. మళ్లీ ఉదయాన్నే డ్యూటీకి రాలేరు. కావున ఎన్నికల కమిషన్ ఆలోచించి డిసెంబర్ ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి మాత్రమే సెలువు ప్రకటించాలి.

–అరుణసాగర్, జోగులాంబ, గద్వాలజిల్లా

### పర్యాటకులకు రక్షణ కల్పించాలి

మన పుణ్యభూమిలో పర్యాటక స్థలాలకు ప్రాచీన దేవాలయాలకు కొదువలేదు. అష్టదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు వెలిసిన దేశంమనది. మన తెలుగురాష్ట్రాల్లో కూడా అనేక పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువే. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోకొన్ని పర్యాటక స్థలాలకు, దేవాలయాలకు వెళ్లినప్పుడు కొన్ని చోట్ల తెలంగాణ పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూములు ఇచ్చే దగ్గర, ఐడికార్డులు చూసి మీరు తెలంగాణ అని అడుగుతున్నారు. విడిపోయారు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు అని అంటున్నారు. కొన్ని చోట్ల తిడుతున్నారు. ఏ రాష్ట్రమైనా దేశమైనా మనం ఎక్కడికైనా వెళ్లవచ్చు. ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పర్యాటకులకు రక్షణ కల్పించాలి.

–సరికొండ రవిప్రకాశ్, సూర్యాపేటజిల్లా

### మంచి నాయకులు రావాలి

**ఎన్నికలు** ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైనవి. ప్రజాస్వామ్యమే ఉత్తమం. ఇతర ప్రభుత్వాలు వారసత్వం వల్ల పదవులు వస్తాయి. కాని ప్రజాస్వామ్యంలో మాత్రం ఓటు ద్వారానే పదవులు వస్తాయి. ప్రజలు మంచి ప్రభుత్వాలను కోరుకుంటారు. మార్పు కాదు. మిగతా విషయాలలో మార్పు కోరుతారు తప్ప ప్రభుత్వాల మార్పు కాదు. గత పార్టీ చేసిన మేలు ఏమిటి? నిర్మించిన భవనాలు ప్రాజెక్టులు వగైరా చూసి మరి ఓట్లు వేస్తారు. ఎన్నికలపై అనవసర చర్చలు చేయడం వల్ల లాభం లేదు. ఓటర్లు ఆచితూచి వ్యవహరిస్తారు.

–వి.కనకమ్మ, దొండపర్తి, విశాఖపట్నం

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**రెండువేల** నాలుగు సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తర్వాత పెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి. ఈవిధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించే అంశం. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కుకాదు. ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి. ఈ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి అమలుచేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది.

–వై. చంద్రకాంత్, సిద్ధిపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# నేతలిచ్చిన హామీలు జీవనభద్రత కల్పిస్తాయా?

**ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకు ల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్ని కలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు.**



డాక్టర్ నీలం సంపత్

శాసనసభకు ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు ప్రజలను ఉద్దేశించి ఒకవేళ మాకు అధికారమిస్తే రాబోయే ఐదేళ్ల శాసనసభా కాలంలో పాలకులుగా ప్రాధాన్యత క్రమంలో మీ అభ్యున్నతి కోసం మేం చేపట్టబోయే వివిధ పథకాలు వాటిని అమలు పరిచే కార్యాచరణ ప్రణాళికల సమాహారంగా తయారు చేయబడే వాగ్దానాల ప్రామాణిక పత్రమే ఎన్నికల మేనిఫెస్టోగా భావించక తప్పదు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల మేనిఫెస్టోల అమలుకు చట్టబద్ధత లేకున్నా ఓటర్లను ఆకర్షించడం ద్వారా రాజకీయ పార్టీలకు ఓట్ల ద్వారా రాజ్యాధికారాన్ని సంపాదించుకోవడానికి అత్యధికంగా అవి ఉపయోగపడతాయనేది నిర్వివాదాంశమే. ఎన్నికల సందర్భంగా హామీల రూపంలో రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాలను ఏ మేరకు ఆ పార్టీలు నెరవేరుస్తాయనేది ఆయా పార్టీల నైతికత మీదే ఆధారపడి ఉన్నప్పటికీ అసలు మెజార్టీ ప్రజల జీవన మనుగడే కేంద్ర బిందువుగా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను రూపొందించడం లేదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. రాజ్యాంగ నిర్దేశాలనుసరించి ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన, ప్రజల జీవించే హక్కును సుస్థిరం చేయడం, ఐక్యరాజ్యసమితి ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణ, విద్యవైద్య సదుపాయాల కల్పన, జెండర్ వివక్ష బారి నుండి మహిళలను రక్షించడం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించడం, సమీకృత వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా ఆహార భద్రతను చేకూర్చడం, సామాజిక న్యాయం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగ రక్కసిని తరిమి వేయడం, పౌర హక్కుల పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లాంటి ఆధునిక మానవ జీవనానికి ఊపిరులూదే పై అంశాలేవీ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో టార్చ్ వేసి చూసినా కనపడకపోవడం అత్యంత దురదృష్టకరం. మెజారిటీ ప్రజలు తమ దైనందిన జీవితావసరాలను తీర్చుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులను తమంతట తామే సేకరించుకోవడానికి దారులు చూపే పథకాలనూ, ప్రణాళికలనూ రూపొందించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకుండా ఫ్రీ బీలతో వారిని సోమరులుగా, పరాన్న జీవులుగా మార్చే పథకాలతో ప్రజలను ఆకర్షిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. హామీలకే తప్ప ఆచరణకు నోచుకోని అనేక జనాకర్షక సంక్షేమ పథకాలతో కులాలు, మతాల పేరుతో మెజార్టీ ప్రజలను ఓటు బ్యాంకుగా మారుస్తున్న వైనం బాధాకరం. వీటికితోడు నగదు పంపిణీతో ఓటర్లను కొనుగోలు చేయడం, సదరు డబ్బులు రాని ఓటర్లు మాకెందుకు డబ్బులు పంపిణీ చేయలేదంటూ రాజకీయ పార్టీల నాయకులను వారి వీధులకూ, గ్రామాలకు రాకుండా నిలదీసి ప్రశ్నించిన వైనం సమీప గతంలో హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా పత్రికలూ, ప్రసార సాధానాల ద్వారా వెలుగులోకి వచ్చిన వైనం ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలకు పరాకాష్ఠగా, వాటిని నివారించాల్సిన ఎన్నికల వ్యవస్థ ఉదాసీనతకు నిలువెత్తు నిదర్శనంగా భావించాల్సిందేనని మేధావుల నిశ్చితాభిప్రాయం. ఈ నేపథ్యంలో నేటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇటీవల ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మేము మద్యం పంపిణీ చేయం, డబ్బులిచ్చి ఓటర్లను కొనుగోలు చేయం, గెలిస్తే పాలిస్తాం, ఓడితే ఇంటి దగ్గరే ఉండి విశ్రాంతి తీసుకుంటామంటూ బహిరంగ ప్రకటన




చేయడం అభినందనీయమే. ఈ ప్రకటనను ఆహ్వానిస్తూ మద్యం, నగదు ఇతర అనేక తాయిలాలు ప్రలోభాలతో ఓటర్లను మభ్య పెట్టకుండా ఎన్నికల పోరాటానికి సిద్ధమేనా అంటూ ప్రతిపక్ష పార్టీలనాయకులు సైతం అధికార పక్షానికి తొడకొట్టి సవాల్ విసరడం గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నిరాజకీయ పార్టీలు ఎన్నికల అవినీతికి, తాయిలాలకూ ప్రలోభాలకు వ్యతిరేకమైనప్పుడు ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎందుకు తలెత్తుతోందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు అదే రాజకీయనాయకులు ఓటర్లను ఉద్దేశించి తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీలు ఇవ్వబోయే డబ్బులను తీసుకోండి, మద్యం తాగండి, ఓట్లు మాత్రం మాకే వేయండి అంటూ ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపడుతున్న రాజకీయ నాయకులే ఓటర్లపై ప్రలోభాల వల విసురుతున్నారనేది నిర్వివాదాంశమే. అయితే ఎన్నికల ప్రలోభాలను ప్రేరేపిస్తూ ఎన్నికల నేరాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకుల పట్ల ఎన్నికల కమిషన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమే. నిజానికి ఇంకా నామినేషన్లు వేసే చివరితేదీ కూడా రాకముందే తాయిలాల రూపంలో ఇప్పటికే ఐదు వందలకోట్ల పైచిలుకు నగదు, మద్యం, బంగారం, వెండి, ఆభరణాలు, గోడ గడియారాలు, క్రికెట్, వాలీబాల్ లాంటి స్పోర్ట్స్ కిట్లూ, లారీలు, వ్యాన్ల లోడ్‌ల కొద్దీ చీరలు, మిక్సీలు, గ్రైండర్‌లు లాంటి గృహోపకరణాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా జరుగుతున్న తనిఖీల్లో పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల అవినీతి ప్రలోభాలు, తాయిలాల పంపిణీ చేసేది మేం కాదు, ఎదుటి పార్టీలే అంటూ రాజకీయ నాయకులు చేస్తున్న ప్రకటనలు వెనకట చందమామ కథల్లో తనను తాను రక్షించుకోవడానికి దొంగే ఎదుటి వారిని పట్టుకొని దొంగ, దొంగ అని అరిచే వైనాన్ని గుర్తు చేస్తోందనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ సందర్భంగా ఎన్నికల విశ్లేషకులు ఎన్నికల నిఘా వలలో చిక్కుతున్న మద్యం, డబ్బులు ఇతర అనేక రకాల తాయిలాలు, ప్రలోభాల పేర ఓటర్లకు చేర్చే రకరకాల వస్తువుల విలువ ఇప్పటికే ఐదువందల కోట్ల రూపాయలపై చిలుక ఉంటే సదరు నిఘాకు చిక్కని తాయిలాల విలువ వాటికి వందరెట్లు ఎక్కువగా ఉంటుందని ఆందోళన చెందుతుండడం గమనార్హం. బహుళ జాతి సమాజంలో జనాభా గణనే వద్దనే వారు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ కులాలతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ సదరు కులాల ఓటర్లకు అనేక ప్రలోభాలను ఎరగా వేస్తూ వారి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. డెబ్బైఐదేళ్ల క్రితమే రాజ్యాంగం దేశంలో మహిళలకు, పురుషులతో సమానంగా రాజ్యాధికారాన్ని అందుకునే అవకాశాలిచ్చినా ఇంకో పదేళ్ల తర్వాతగాని చట్టసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లను సమకూర్చే వీలులేని పరిస్థితులు కల్పించిన వారు ఈ భవిష్యత్ హామీతో మహిళల పట్ల ఛాంపియన్‌లుగా మారి వారి ఓటు బ్యాంకుని గంపగుత్తగా కొల్లగొట్టాలనే వ్యూహంతో ముందుకొస్తున్నారు. అమలు సాధ్యంకాని అనేక హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారు. గంపగుత్తగా పోటాపోటీ ధరతో ఓటుకు రెండువేల నుండి ఐదారు వేల రూపాయలను చెల్లించి ఓటర్లను కొనుగోలు చేస్తూ ప్రపంచంలో అత్యంత ప్రభావపూరితమైన పాలనా విధానమైన ప్రజాస్వామ్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకుల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కలలను నిజం చేసుకుంటారో లేదా తప్పుడు తీర్పుతో కష్టాల కడలిలో మరో ఐదేళ్లపాటు ప్రయాణాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది. ●

# రాజకీయాల్లో మహిళలకు ఏదీ తగిన గౌరవం!



సిహెచ్.వి ప్రభాకర్‌రావు

ప్రజాస్వామ్యదేశంలో ప్రతిపక్ష నాయకుల, ప్రజాసంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. కానీ ఈ రోజుల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షాల నాయకులను, ప్రజాసంఘ నాయకులను అణగదొక్కడమే ప్రభుత్వంలోని పార్టీల కార్యాచరణగా కొనసాగుతుంది. పార్లమెంట్‌లో అధికార పార్టీని ఇబ్బంది పెట్టె ప్రశ్నలతో, విమర్శలు చేసే ప్రతిపక్ష సభ్యులను పార్లమెంట్‌కు రాకుండా చేయడంలో, రాష్ట్రాలలో అసెంబ్లీకి రాకుండా చేయడంలో అధికార పార్టీచూపుతున్న తెగువ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదంటే అతిశయోక్తికాదు. మహిళలు పురుషులతో స్నేహంగా, స్వేచ్ఛాయుత భావాలతో, ఆధునిక జీవనం గడపకూడదని రాజకీయాల్లో నియంత్రించాలనుకొంటున్న కొంత మంది స్వార్థ పురుషాధిక్య నాయకుల వల్లే ఈ రోజు గుట్టుగా ఉంటూ, రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకొన్న మహువా మొయిత్ర జీవితం బజారు పాలైనదంటే తప్పుకాదేమో. ఇదేనా మన సంస్కృతి. స్త్రీలను గౌరవించే సనాతన ధర్మం అని నిజమైన భారతీయులంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ ప్రజాసంక్షేమం కంటే, కార్పొరేట్ అధిపతుల, రియల్‌ఎస్టేట్ సంస్థల మేలుకొరకే పనిచేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయదారుల రుణమాఫీ కంటే కార్పొరేట్ కంపెనీల రుణాల మాఫీకే అధిక ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వాలు, కార్పొరేట్ అధినేతల అరచకాలను ప్రశ్నించే శాసన సభ్యులను ఏదో ఒక కారణం చెప్పి సభనుండి బహిష్కరిస్తున్నాయి. రాజకీయాల్లోకి మహిళలు రావాలంటేనే ఎంతో ఆలోచిస్తారు. పురుషాధిక్యతతో, మహిళలను చిన్నచూపు చూడడమే కాకుండా, వారిని అన్నిరకాలుగా అణగదొక్కడానికి, వారి వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి.



అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో పనిచేసి, రాజకీయాల్లోకి వచ్చిన మహువా కేంద్ర ప్రభుత్వాన్ని అదాని వ్యాపార సామ్రాజ్యాన్ని కుదిపివేసే అనేక ప్రశ్నలు సంధించారు. ఆమె చాలా కాలం పాటు విదేశాలలో ఉండడం వల్ల ఆమె జీవన శైలి అక్కడి సంప్రదాయాలకు అనుగుణంగానే ఉంది. ఉన్నత వ్యాపార వర్గాల జీవన శైలికి అనుగుణంగా ఉండే ఆమె జీవన విధానాన్ని, ఆమె వేశభాషలను కూడా అవహేళన చేస్తూ, ఆమె పార్లమెంట్ సభ్యురాలిగా ఉండడానికి పనికిరాదని, ఆమెను భర్తరాఫ్ చేయాలనే వరకు కేంద్రంలోని ప్రభుత్వం ట్రోల్‌లాబీ ప్రచారం చేస్తుంది. టివి ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ లాగిన్ వివరాలు ఇతరులకు ఇవ్వకూడదనే నిబంధన ఎక్కడా లేదని, నాతోపాటు చాలా మంది లాగిన్ ఐడిలు వారి వారి సహాయకుల వద్ద టీం సభ్యుల వద్ద ఉంటాయని, వారు ప్రశ్నలను పార్లమెంట్‌సైట్‌లో పోస్టు చేసిన తరువాత ఆమోదం కొరకు ఓటిపి తనకే వస్తుందని, తానే వాటిని ఆమోదిస్తానని చెప్పారు. ఒకవ్యక్తి దేశం మొత్తం మీద జరిగే అంశాలను అవగాహన చేసుకోవడానికి తనకు అనుకూలమైన కొంతమంది సహాయం తీసుకోవడం తప్పాఅని ఆమెప్రశ్నిస్తున్నారు. ఆమెరాహుల్ గాంధీతో, మరో ప్రతిపక్ష సభ్యులతో, విదేశీ, స్వదేశీ పాత్రికేయులతో స్నేహంగా ఉండడాన్నికూడా తప్పుపడుతున్నారు. అమెరికాలో, ఇంగ్లాండ్‌ల్లోని ఆర్థికసంస్థలోల పనిచేసిన ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలలో దిట్టఅయిన మహువా అమెరికాలోని ఫైనాన్షియల్ టైమ్స్, వాషింగ్టన్‌పోస్ట్, బిబిసి ప్రతినిధులతో కానీ దేశంలోని ఇతర పాత్రికేయులతో సత్సంబంధాలు కలిగిఉండడం కూడా ఆమె చేసిన నేరంగా ప్రచారంచేయడం ఎంతవరకుసమంజసమో ఆలోచించాలి. మహువా వేసిన 60కిపైగా ప్రశ్నలలో 50ప్రశ్నలు అదాని, మోడీలపైనే అనిచెపుతున్నారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలకు మాత్రం ప్రధాని పార్ల మెంటులో జవాబు చెప్పలేదు. దీనిని ప్రశ్నించిన రాహుల్‌గాంధీ సభ్యత్వాన్నేకోల్పోయారు. ఆప్ పార్టీ సభ్యుడు సంజయ్‌సింగ్ జైలు పాలయ్యారు. ఇప్పుడు మహువా వంతు వచ్చినట్లుంది. ఆమె వేసిన ప్రశ్నలలోని అసలు అంశాన్ని పక్కనపెట్టి ఆమెగొంతు నొక్కాలనే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాస్వామ్యవాదులు కోరుకొంటున్నారు. ●

# క్యూబాపై అమెరికా పెత్తనం ఇంకెన్నాళ్లు?

జె.జె.సి.పి. బాబూరావు

సామ్రాజ్యవాదానికి పరాకాష్టగా నిలిచి తనకు అనుకూలంగా లేని దేశాలలో కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచి ప్రపంచ పోలీసు పాత్రని పోషిస్తున్న అమెరికా నాటి నుంచి నేటి వరకు ఆయా దేశాలపై ముఖ్యంగా సోషలిస్ట్ దేశాలపై నిరంతరం కఠిన ఆంక్షలు అమలుపరుస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల నేడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు మిన్నంటుతున్నాయి. అమెరికా వివిధ దేశాలపై విధిస్తున్న ఆంక్షలతో ప్రపంచంలో నానాటికీ అసమానతలు విరివిగా పెరుగుతూనే ఉన్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా లాటిన్ అమెరికాలోని క్యూబా దేశంపై అమెరికా అరవై ఏళ్లకుపైగా అనేక రకాల ఆంక్షలు విధిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూనే ఉంది. బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా సోషలిస్ట్ దేశంగా ఆవిర్భవించి ప్రగతి పథంలో పురోగమిస్తున్న క్యూబాని సహించని అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆ దేశంపైన క్రూరమైన ఆంక్షలు అమలుపరచడం ఏ రకంగానూ సహేతుకం కాదు. ఈ రకంగా ఒక స్వతంత్ర సోషలిస్ట్ దేశమైన క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా అమెరికా సామ్రాజ్యవాద దాహంతో కఠిన ఆంక్షలను నేటికిని కూడా అమలు పరుస్తున్న తీరును ఆదేశ ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య వ్యక్తులు చాలాతీవ్రంగా నిరసిస్తున్నారు. అమెరికా ఆంక్షలను వ్యతిరేకంగా శాంతి, న్యాయం కోసం క్యూబా అనునిత్యం పోరాడుతూనే ఉంది. అమెరికా నిరాటంకంగా కొనసాగిస్తున్న ఆంక్షలు క్యూబా ఆర్థికవృద్ధి వ్యూహాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడాన్ని సునిశితంగా గమనించవచ్చు. అమెరికా ఆంక్షల వల్ల ఔషధాలు శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో క్యూబా తీవ్ర విషమ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉంది. క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా చేసిన దిగ్బంధనం వలన ఇంధన కొరత, వైద్యసామాగ్రి కొరత, ఆహార కొరత ఆర్థిక వ్యవస్థకు నష్టాన్ని కలిగించాయి. అమెరికా అనైతిక ఆంక్షలు కారణంగా ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థతో లావాదేవీలు జరపడం క్యూబాకు కష్టసాధ్యంగా మారింది. ఇంధనం, ఆహారం, నిర్మాణ సామాగ్రి, పారిశుధ్య ఉత్పత్తులు, మందుల సేకరణ అంతిమంగా అంతర్జాతీయ మార్కెట్ నుంచి పలు రకాల నిత్యావసరాలను సైతం పొందలేని విషమ పరిస్థితులను అమెరికా సృష్టించింది. దీంతో క్యూబా ప్రజలు జీవితాలు మరింతగా దుర్భరమయ్యాయి. ఈ రకంగా దేశ ప్రజలకు నిత్యావసరాలు, మందులు, ఆహారం కూడా అందకుండా ఆంక్షలు అమలుపరచడం ఏరకంగానూ సహేతకం



కాదు. ఈ రకంగా అమెరికా ఆంక్షల వల్ల క్యూబా ఔషధాలు, శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావాలను అధిగమించాల్సి రావడం విచారకరం. ముఖ్యంగా క్యూబా 30ఏళ్లలో అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆహారం, ఔషధాల కొరతతో కోవిడ్-19 విపత్తు కారణంగా కీలకమైన ఆదాయ వనరు అయిన పర్యాటకానికి భారీ దెబ్బ తగిలింది. మొత్తంగా అమెరికా ఆంక్షలు క్యూబా దేశ అభివృద్ధికి అడ్డుకట్ట వేసే విధంగా ఉండడం విచారకరం. ఏదిఏమైననూ క్యూబా ఒకపక్క ఆంక్షలు, నిషేధాలను ఎదుర్కొంటూనే మరోపక్క వాటితో సంబంధం లేకుండా ఇతర దేశాలకు సహాయం చేస్తూనే వైద్యులు, మందులను కూడా సరఫరా చేస్తూ సహాయకారిగాను ఉండడాన్ని ఆయా దేశ స్ఫూరిగాను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజానీకం శాంతియుతంగా జీవిస్తున్న క్యూబాలో ఆంక్షల పేరుతో అమెరికా అశాంతికి కారణభూతంగా వ్యవహరించడం ఏరకంగానూ సమంజసంకాదు. అందువలన ఇకనైననూ అమెరికా స్వచ్ఛందంగా ఆంక్షలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం తప్పకుండా ఉంది. కాని అమెరికా ఆ విధంగా కాకుండా మరిన్ని ఆంక్షలు రుద్దే విధంగా వ్యవహరిస్తున్న తీరు దేశ ప్రజానీకాన్ని మరింతగా కలవరపెడుతూనే ఉంది. క్యూబాదేశ ప్రజలు కలిసికట్టుగా ఒకపక్క సామ్రాజ్యవాద అమెరికా అప్రజాస్వామిక విధానాలను అడుగడుగునా నిరసిస్తూనే మరోపక్క ఈ అనైతిక, అక్రమ, నేరపూరిత ఆంక్షలన్నింటిని బేషరతుగా ఎత్తివేయాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఒకపక్క తీవ్ర ఆంక్షలతో సతమతమవుతుంటే మరోపక్క అమెరికా రాజధాని నగరమైన వాషింగ్టన్ డిసిలోని క్యూబా దౌత్య కార్యాలయంపై గత సెప్టెంబర్ నెలలో ఉగ్రదాడి జరగడం అత్యంత హేయకరం. ఇదే భవనంపై ఈ ఉగ్రదాడి జరగడం ఇది రెండోసారి కావడం గమ నార్హం. ఇలాంటి దాడులు ఏమాత్రం శ్రేయస్కరం కానేకావు. సోష లిస్ట్ క్యూబాలో అరవై ఏళ్లకుపైగా నిరాటంకంగా కొనసాగుతున్న అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలని ప్రదర్శనకారులు గత సెప్టెంబర్ నెలలో న్యూయార్క్‌లో లెట్ క్యూబా లివ్ అనే నినాదంతో భారీ ప్రదర్శనని నిర్వహించడాన్ని ఆంక్షల సమాప్తానికి తుదిపోరుగాను భావించవచ్చు. క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న అమెరికా అక్రమ దిగ్బంధాన్ని తొలగించాలని కోరుతూ అత్యధిక మెజార్టీతో రూపొందించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఈ నవం బర్ నెల 1వ తేదీ నాడు ఆమోదించడం శుభపరిణామం. అయితే అమెరికా దిగ్బంధానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి తీర్మానం చేయడం వరుసగా ఇది 31వసారి కావడం గమనార్హం. ఇలా ప్రతి సారి తీర్మానాలు చేయడమే తప్ప ఆయా తీర్మానాలు ఆచరణ దిశగా అడుగులు పడకపోవడం విచారకరం. క్యూబాపై అమెరికా దిగ్బంధానికి స్వస్తిపలకాలి అనే తీర్మానానికి అనుకూలంగా 187 దేశాలు ఓటువేయగా కేవలంఅమెరికా, ఇజ్రాయిల్‌దేశాలు మాత్ర మే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించడం, ఉక్రెయిన్, ఓటింగ్‌కు దూరంగా ఉండడం గమనార్హం. ●



# కాంగ్రెస్ కేరాఫ్ విధ్వంసమే

## ఎంపిలో ప్రధాని మోడీ ధ్వజం

**భోపాల్, నవంబరు 9:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన చాలా రోజుల పాటు విధ్వంసకర పాలన సాగిందని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిజెపి నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'మధ్యప్రదేశ్ అభివృద్ధికి కాంగ్రెస్ వద్ద రోడ్‌మ్యాప్ లేదు. మోడీ హామీలపై ప్రజలకు విశ్వాసం ఉంది. రాష్ట్ర యువత కాంగ్రెస్‌ను విశ్వసించడం లేదు. మోడీ ఇచ్చిన హామీలపై వారికి నమ్మకం ఉంది. ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తాం. మీ ఒక్క ఓటు శత్రువులను భయపెట్టేలా చేస్తుంది. ఢిల్లీలో మోడీని బలపరుస్తుంది. అవినీతి చేస్తున్న కాంగ్రెస్‌ను శాశ్వతంగా తరిమికొడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఉచిత రేషన్, ఉచిత వైద్యం ఆగిపోతాయి.

అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, రాష్ట్రంలోని బిజెపి సర్కార్‌ను పనిచేయడానికి వీలులేకుండా అడ్డంకులు సృష్టించింది. కాంగ్రెస్ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసింది. బిజెపి వచ్చాక చీకట్లో నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకువచ్చాం. ఇప్పుడు దళితులు, గిరిజనులు, పేదలందరి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నాం. 10 యేళ్లలో ప్రజల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. అదే సంకల్పంతో అయోధ్య రామమందిరాన్ని నిర్మిస్తున్నాం. ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు కట్టిస్తాం. కాంగ్రెస్ హయాంలో దోచుకున్న డబ్బంతా ఎటు పోయింది? బిజెపి అధికారంలోకి వచ్చాక స్కాంలన్నీ ఆపాను. 10 యేళ్లలో 10 లక్షల పేదల ఖాతాలకు డబ్బులు పంపాం. ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్ల పొడగించనున్నాం. సాత్నా జిల్లాలో 4 లక్షల మంది ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు.' అని ప్రధాని అన్నారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# 65% రిజర్వేషన్లకు బీహార్ అసెంబ్లీ ఆమోదం



**పాట్నా,నవంబరు 9 :** బీహార్ ప్రస్తుతమున్న 50% రిజర్వేషన్లు ఇకపై 65శాతానికి పెరగను న్నాయి. ఈ పెంపు కోసం తీసుకొచ్చిన బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. ఇక గవర్నర్ సంత కమే మిగిలింది.విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 50శాతం నుంచి 65శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసు కొచ్చిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది. ఈ రిజిస్టేషన్ సవరణ బిల్లును గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా ..సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు.జనాభా నియంత్రణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శాసనసభ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి.వారి నిరసనలమధ్య ఈ బిల్లును ప్రవేశ పెట్టిన మూజువాణి ఓటింగ్ చేపట్టారు. రిజర్వేషన్ల పెంపునకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిం చారు. గవర్నర్ సంతకంతర్వాత ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన కుల గణనకు సంబంధించిన నివేదికను నీతీశ్ సర్కారు గత మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సిఎం నీతీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

తాజా బిల్లుతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుక బడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజ ర్వేషన్లు 50% నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక ఆర్థికంగా వెనుకబడిన వారిని ఉద్దేశించి 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75శాతానికి పెరగనున్నాయి.

కొత్త బిల్లు ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్ 16 శాతం నుంచి 20శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఓబీసీ,ఈబీసీలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో అవి 43శాతం నుంచి 20 శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఒబిసి, ఇబిసిలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో 43% కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.



# 130 హమాస్ సొరంగాలను పేల్చేశాం: ఐడిఎఫ్

**జెరూసలెం,నవంబరు 9 :** హమాస్‌ను అంతం చేసే లక్ష్యంతో ఇజ్రాల్ దాడులను తీవ్రం చేస్తోంది. ఈ దాడులు కీలక దశకు చేరుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. భారీ సంఖ్యలో సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మిలిటెంట్లను ఏరివేసే లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఇప్పటికే యుద్ధ విమానాలతో విరుచుపడుతోన్నఇజ్రాయెల్ భూతలదాడుల్ని కూడా తీవ్రతరంచేసింది. గత నెల భూతలదాడుల్ని ప్రారంభించిన నాటి నుంచి హమాస్‌కు చెందిన టన్నెళ్లు, రాకెట్ లాంఛర్లు, ఇతర ఆస్తుల్ని గుర్తించి ధ్వంసం చేసేందుకు కంబాట్ ఇంజనీరింగ్ విభాగం మార్గం సుగమం చేస్తోందని పేర్కొంది. ఇదిలా ఉంటే. హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వర్‌ను చుట్టు ముట్టామని, అతడు ఉన్న బంకర్‌ను నియంత్రణలోకి తీసుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. యుద్ధం తుది దశకు చేరుకుందని తెలిపింది. సిన్వర్‌ను గాజా బిన్ లాడెన్‌గా ఇజ్రాయెల్ భావిస్తుంటుంది. అతడే లక్ష్యంగా గాజాలో భూతల దాడులకు ఇజ్రాయెల్ దిగింది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్, పాలస్తీనాకు కొత్త నాయకత్వం అవసరమని అమెరికా మాజా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగిసిన తర్వాత శాంతి ఒప్పందం సాధన కోసం ఈ నాయకత్వ మార్పు అవసరమన్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడికి పాల్పడింది.

ఈదాడిలో ఇజ్రాయెల్ వైపు 1400 మంది మృతి చెందారు. నిఘా వైఫల్యంతో జరిగిన ఈ అనుహ్యా దాడిపై విచారణ జరిగితే ప్రధాని బెంజమిన్ నేతన్యాహు తీవ్ర ఒత్తిడి ఎదు ర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తమ నాయకుడిగా ఎవరిని ఎంచుకోవాలనేది ప్రజలే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది హిల్లరీ అభిప్రాయపడ్డారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

## కేంద్రం ఆమోదం



జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్ జస్టిస్ సందీప్ మెహతా

సిఫార్సు లను కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న సతీష్‌చంద్ర శర్మ, రాజస్థాన్ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్, గువాహటి హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సందీప్ మెహతా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌కన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన కొలీజియం ఈ నెల 6న సమావేశమై వీరి పేర్లను కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం విదితమే. రెండు రోజుల్లోనే వీరి నియామకాన్ని కేంద్రం ఆమోదించింది. ఈ ముగ్గురు కొత్త న్యాయమూర్తుల రాకతో సుప్రీంకోర్టు (34 మంది న్యాయ మూర్తులు) పూర్తి సామర్థ్యంతో పనిచేయనున్నది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 31 మంది న్యాయమూర్తులు ఉన్నారు.

ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ గతంలో తెలంగాణ హైకోర్టుకు సిజెగా పనిచేశారు. ఆయన 2008 జనవరి 18న మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 అక్టోబరు 11న తెలంగాణ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. 2022 జూన్ 28న ఢిల్లీ హైకోర్టుకు బదలీ అయ్యారు. జస్టిస్ సతీష్‌చంద్రశర్మకు న్యాయమూర్తిగా 13 యేళ్లు, ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్లకుపైగా అనుభవం ఉంది. ప్రస్తుతం అఖిల భారత స్థాయిలో హైకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్నారు. జస్టిస్ ఎ.జి.మసీహ్ 2008 జులై 10న పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 మే 30న రాజస్థాన్ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. జస్టిస్ సందీప్ మెహతా 2011 మే 30న రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 ఫిబ్రవరి 15న సిజెగా పదోన్నతిపై గువాహతి హైకోర్టుకు వెళ్లారు.

# అయోధ్యలో తొలిసారి కేబినెట్ సమావేశం

**లక్నో,నవంబరు 9 :** రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న అయోధ్యలో యూపీ కేబినెట్ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.రామమందిర నిర్మాణం జరుగుతున్న అయోధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని మంత్రి వర్గం గురువారం సమావేశమైంది.సాధారణంగా రాజధాని లఖ్‌నపూర్‌లో జరిగే ఈ కేబినెట్ భేటీ ఇలా అయోధ్యలో జరగడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలి సారి. నేటి ఉదయం అయోధ్యకు చేరుకున్న సిఎం, మంత్రులు తొలుత హనుమాన్ గర్హి ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి రామ్‌లల్లా ఆలయాన్ని దర్శించుకొన్నారు. అనంతరం శ్రీరామ జన్మభూమి మందిర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి నుంచి రామకథ మ్యూజియంకు చేరుకున్నారు. ఇక్కడ యోగి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో కీలక ప్రకటనలు చేసే అవకాశమునన నట్లు తెలుస్తోంది. కాగా..నవంబర్ 9న అయోధ్య కేబినెట్ సమావేశం నిర్వహించడానికి మరో ప్రత్యేకత ఉందని యూపీ బిజెపి వర్గాలు చెబుతున్నాయి. 1989లో ఇదేరోజున అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విశ్వ హిందూ పరిషత్ శంకుస్థాపన చేసినట్లు తెలిపాయి. ఇక 2019 నవంబు 9న బాబ్రీ మసుదు-రామజన్మభూమి కేసులో సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో అయోధ్యలో రామమందిర నిర్మాణానికి మార్గం సుగమమైంది. మంత్రి వర్గ సమావేశం నేపద్యంలో అయోధ్యలో భద్రతను కట్టుదిట్టంచేశారు. నగరమంతటా ఎటిఎస్ బృందాలను మోహరించారు.



# పొంగులేటి ఇంటిలో ఐటి సోదాలు

## హైదరాబాద్, ఖమ్మం, నారాయణపురంలో ఏకకాలంలో తనిఖీలు

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడానికి జైలుకైనా వెళ్తా: పొంగులేటి



**హైదరాబాద్/ఖమ్మంనవంబర్ 9,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళపై రాష్ట్ర వ్యాప్తంగా ఆదాయపన్నుశాఖ అధికారులు మెరుపుదాడులు జరిపారు.ఆదాయపన్ను అధికారులు ఎనిమిది బృందాలు విడిపోయి, గురువారం తెల్లవారక ముందే ఉదయం నాలుగున్నర గంటలకు శ్రీనివాసరెడ్డి నివాసాలను లక్ష్యం చేసుకొని ఏకకాలంలో చేరుకున్నారు. హైదరాబాద్‌లో మూడు చోట్ల, ఖమ్మం,నారాయణపూర్‌లో మొత్తంగా ఐదు చోట్ల దాడులు ప్రారంభించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని నందగిరిహిల్స్‌లో ఉన్న పొంగులేటి నివాసం, రాఘవకన్‌స్ట్రక్షన్‌లోను ఐటి అదికారులు ఉదయం మూడుగంటలకు ఎనిమిది వాహనలలో వచ్చారు. పొంగులేటి కుటుంబ సభ్యుల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఐటి అధికారులు ఆయన సన్నిహిత బంధువుల ఇళ్ళను కూడా టార్గెట్ చేశారు. మొత్తంగా ఎనిమిది బృందాలు తనిఖీ చేస్తున్నారు. గురువారం నామినేషన్ వేసేందుకు పొంగులేటి సన్నాహాలు చేసుకున్నారు. ఆయన నామినేషన్ వేసే ప్రక్రియకు ముందే పోలీసులు చేరుకొని సోదాలు చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు అవాక్కైనారు. బిఆర్ఎస్,బిజెపి కలిసి కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీలోకి రావాలని తనై ఒత్తిడి చేశారని,ఆపార్టీలోకి రాలేదని అదేవిధంగా హస్తం పార్టీగ్రాఫ్ పెరిగిందని ఇబ్బంది పెడుతున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కెసిఆర్ కుటుంబంను విమర్శిస్తే ఐటీ సోదాలు జరుగుతాయని తనకు తెలుసని తాను ఊహించినట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగానే నావమినేషన్ దాఖలు చేయాలను కొన్న రోజునే సోదాలు చేస్తున్నారని ఉదయం నుంచి నాకు సంబంధించిన 30 ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారని పొంగులేటి తెలిపారు. నన్ను జైల్లో పెట్టినా వెనక్కితగ్గేది లేదని కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు జైలుకైనా వెళ్ళుతా అని ఆయన శపథం చేశారు. ఎన్నికల కమీషన్‌కు తాను నామినేషన్ వేయకుండా ఐటి అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని పొంగులేటి ఫిర్యాదు చేశారు. పొంగులేటి తనపై కూడా ఐటి దాడులు జరుగుతాయని మీడియాకు చెప్పిన 24 గంటల్లోనే నాటకీయపరిణామంగా దాడులు జరగడం అందరిని ఆశ్చర్యంకు గురిచేసింది. కాంగ్రెస్ నాయకులు శ్రేణులు దాడులు జరుగుతున్నాయని తెలియడంతో వారి ఇళ్ళవద్దకు వచ్చి ఆందోళన చేశారు. అయితే అప్పటి వరకే తనిఖీ ప్రాంతాల్లో కేంద్రసాయుధ బలగాలు మోహరించి ఉండటంతో తనిఖీ ప్రాంతాల దగ్గరి వరకు ఎవరిని వెళ్ళ కుండా నిలువరింపజేశారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలే

## కొడంగల్ రోడ్‌షోలో మంత్రి కెటిఆర్



గురువారం కొడంగల్‌లో రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్


**కొడంగల్,నవంబర్ 9ప్రభాతవార్త:** ఈ సారి ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని మంత్రి కేటీఆర్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ సందర్బంగా మంత్రి కేటీఆర్ ఆర్మూర్ నుంచి హెలీకా ఫ్టర్‌లో కొడంగల్‌కు చేరుకున్నారు.అనంతరం కొడంగల్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.పక్కనే ఉన్న కర్నాటకలో కాంగ్రెస్‌కు ఓటేసినందుకు కరెంటు కష్టాలతో చెంపలేసుకుంటున్నారని చెప్పారు.తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటేయెద్దని కొడంగల్‌లో కర్ణాటక రైతులు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు.తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటేస్తే 5 గంటల కరెంటు ఇస్తామని కార్నటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తాండూర్ సభలో సిగ్గు లేకుండా చెప్పాడని దుయ్యబట్టారు. 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలా.. 5 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు బాగా ఆలోచించాలని అన్నారు.ఈ సారి ఎన్నికల్లో గెలిచి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు. పాలమూరు- రంగారెడ్డి పథకం ద్వారా 2 ఏళ్ళలో కృష్ణ జలాలతో కొడంగల్‌ను సస్యశామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క కేసీఆర్ గొంతు నొక్కేందుకు ఢిల్లీ నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక నరేంద్రమోదీ, అమిత్‌షా, ఖర్గెలతో పాటు 15మంది కేంద్ర మంత్రులు వస్తున్నారని దుయ్యబట్టారు. పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నాడని, ఆయన బ్లాక్‌మెయిలర్ అంటూ గోడలకు సున్నాలేసుకునే రేవంత్‌రెడ్డికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. నిత్యం జనం మధ్యలో ఉండే పట్నం నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపిస్తే సీఎం కేసీఆర్ కాళ్ళు పట్టుకొనైనా సరే నరేందర్‌రెడ్డికి ప్రమోషన్ ఇప్పిస్తానని మంత్రి కేటీఆర్ అన్నారు. మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారురోడ్‌షోలో మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ధరణిపేరుతో భూదందా

## వలస పక్షులను తరిమికొట్టండి

## బిజెపిని గెలిపిస్తే ఉచిత విద్య, వైద్యం

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**మహేశ్వరం, నవంబర్ 9 (ప్రభాతవార్త):** బీఆర్ఎస్ సర్కార్‌ను బొందపెడుదాం.. రామరాజ్యం స్థాపించుకుందామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ బండి సంజయ్ కుమార్ అన్నారు. మహేశ్వరంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములు యాదవ్ అట్టహాసంగా భారీ ర్యాలీతో బండి సంజయ్ కుమార్‌తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా ర్యాలీలో బండి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ....మహేశ్వరం పాకిస్తాన్‌లో ఉందనుకుంటున్నరా...లేక రజాకార్ల రాజ్యమనుకుంటున్నరా... ఎంఐఎం అరాచాకాలు శృతిమించినా ఎందుకు నోరు మెదపడం లేదు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకుంటే కేసులు పెట్టి వేదిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్టార్ క్యాంపెయినర్ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్‌ను బొందపెట్టి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజాన్ని స్థాపించుకుందామని పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ఏం చేసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు, ఓ వర్గానికి ఇస్తున్నారని, ఫార్మా సిటీ కోసం ఇదే నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో 19వేల ఎకరాలు తీసుకున్నారని వివరించారు. ఫ్యాబ్ సిటీ పేరుతో రైతుల నుండి పెద్ద ఎత్తున్న భూములు తీసుకున్నారని, ఇన్ని వేల ఎకరాల భూములు తీసుకున్న ప్రభుత్వం స్థానికులకు మాత్రం ఒక్క ఉద్యోగమివ్వలేదని ఆరోపించారు. ఉపాది కల్పించకుండా రైతుల పేదల పొట్టకొడుతున్నారని తెలిపారు. వేల ఎకరాలు భూమిని రైతుల నుంచి లక్షల్లో కొనుక్కొని కోట్ల రూపాయకలు అమ్ముకుంటున్నారా.. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం బ్రోకర్ పాత్రను పోషించడం బాధాకారమన్నారు. జిల్లా మంత్రి భూకబ్జాలకు, అవినీతి, అక్రమాలకు అంతులేదని, ధరణి పేరుతో ఆమె తనయుడు భూకబ్జాలకు పాల్పడుతున్నాడని, ఇప్పుడు ఎలక్షన్‌లో గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. బీజేపీ అదికారంలోకి వస్తే పేదలందరికి ఇండ్లిస్తా, ఉచిత విద్య,వైద్యం అందిస్తాం, ఆరోగ్య భీమా, ఫసల్ భీమా సదుపాయం కల్పిస్తామని హామి ఇచ్చారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములును ఒక్కసారి ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబరు 4 నుంచి శీతాకాల పార్లమెంటు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ నెల 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు 3రోజుల ముందే డిసెంబర్22న సమావేశాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి.వీటికి సంబంధించిన 3నివేదికలు ఇప్పటికే కేంద్ర హోం శాఖ స్టాండింగ్‌కమిటీకి చేరాయి.అలాగే పెండింగ్‌లో ఉన్న చీఫ్‌ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికిసంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది.

# రేషన్ డీలర్ ఎర్రబెల్లికి వందల ఎకరాలా?

## రిజర్వాయర్ ఖర్చును పెంచి రూ.250కోట్లు దోచుకున్నాడు: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి జనగామ:** బీఆర్ఎస్ నేత, తెలంగాణ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఎర్రబెల్లి దయాకర్‌రావు శత్రువులతో చేతులు కలిసి తనకు ద్రోహం చేయడంవల్లే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఆరోపించారు. 40ఏళ్ల క్రితం డీలర్‌గా ఉన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇప్పుడు డాలర్ దయాకర్‌రావుగా ఎలా మారారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఎర్రబెల్లి ఒక నమ్మకద్రోహి.. మిత్ర ద్రోహి అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. పాలకుర్తిలో గత నలభై ఏళ్లుగా ఎర్రబెల్లి ఏకచత్రాధిపత్యం వహించారని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆయన హయాంలో వందలాదిమంది సర్పంచ్‌లు ఆందోళనలు, ఆత్మహత్యలు చేసుకున్నారని రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తండాలు, ఆదివాసీ గూడెలలో ఆత్మహత్యలు చేసుకుంటే ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రాంతంలో రూ.360కోట్లతో ప్రారంభించిన రిజర్వాయర్ ఖర్చును రూ.700కోట్లకు పెంచి రూ.250కోట్లను ఎర్రబెల్లి దోచుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు దోచుకుంటుంటే రాజేందర్‌రెడ్డి కుటుంబం దానధర్మాలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖమంత్రిగా సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నించలేదని విమర్శించారు. రేషన్ డీలర్‌గా జీవితం ప్రారంభించిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని ఆయన ఆరోపించారు. నమ్మించి మోసం చేయడంలో ఆయనను మించిన వారు లేరని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

# హైవేపై దగ్ధమైన డబుల్ డెక్కర్ బస్సు

## ఇద్దరు మృతి, 29 మందికి గాయాలు

**న్యూఢిల్లీ,నవంబరు 9 :** ప్రయాణికులతో వెళ్తున్న డబుల్‌డెక్కర్ స్లీపర్ బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 29 మంది ప్రయాణికులకు కాలిన గాయాలయ్యాయి. ప్రయాణికులతో వెళ్తున్న డడబుల్ డెక్కర్ స్లీపర్ బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 29 మంది ప్రయాణికులకు కాలిన గాయాలయ్యాయి. దేశ రాజధాని ఢిల్లా శివారు ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి8.30 గంటలకు గురుగ్రామ్ జైపూర్ హైవేలోని ఒక వంతెన సమీపంలో డబుల్ డెక్కర్ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడగా దట్టంగా పొగలు వ్యాపించాయి. దీంతో రక్షించాలంటూ బసుసలోని ప్రయాణికులు హాహాకారాలు చేశారు. కాగా సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది మూడు అగ్నిమాపకశకటాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చాలా శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించినట్లు పోలీసులు తెలిపారు.కాలిన గాయాలైన 29మందిని గురుగ్రామ్‌లోని ప్రభుత్వఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు.

# బిజెపి అనుబంధ సంస్థలుగా ఇడి, ఐటి!

## ఎఐసిసి మీడియా చైర్మన్ అజయ్

## ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఐటీ దాడులు: సామా రామమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీకి అను బంధంగా ఇడి, ఐటి సంస్థలు పని చేస్తున్నాయని ఎఐసిసి మీడియా చైర్మన్ అజయ్ విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఎదుర్కొనడానికి బిజెపి, బిఆర్‌ఎస్‌లు ప్రజా స్వామికంగా ఎదుర్కొనడానికి ఎందుకు భయపడుతున్నాయి అని ఆయన ప్రశ్నించారు. ఐటి, ఇడి కాంగ్రెస్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నాయి అని అజయ్ అన్నారు.

మోడీ కెసిఆర్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీలా వ్యవహా రిస్తున్నారు. బిఆర్‌ఎస్ ఎంఐఎంల మీద ఎందుకు రైడ్స్ జరగడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఐటి, ఈడి,సిబిఐలు బిజెపి, బిఆర్‌ఎస్‌లకు స్టార్ కాంపైనర్ లా వ్యవహరిస్తున్నది. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చినా కెసిఆర్ కెటిఆర్,బిఆర్‌ఎస్ నేతలపై ఎందుకు చర్యలు చేపట్టడంలేదని ప్రశ్నించారు. రాజస్థాన్‌లో ఇడి కూడా లంచం అడుగు తుంది అని అజయ్ ఆరోపించారు.

మోడీ కనుసన్నల్లో ఈడి అధికారులు సైడ్ ఇన్‌కం సంపాదిస్తున్నారు. చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి మీద ఈడి రైడ్స్ చేసి ప్రెస్ రిలీజ్ చేస్తుంది.కానీ సాధారణంగా ఇలా జరగడంలేదు. పారిజాత నర్సింహారెడ్డి, జానారెడ్డి, లక్ష్మారెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలపై ఐటి రైడ్స్ జరుగుతున్నాయి. ఖమ్మంలో కాంగ్రెస్ క్లీనస్ స్వీప్ చేస్తుందనే పొంగులేటిపై రైడ్స్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కెసిఆర్ భయపడుతున్నాడు కాబట్టే హాట్‌లైన్‌లో మోడితో మాట్లాడుతున్నారు. మా ఎన్నికల యుద్ధం బిజెపి బిఆర్‌ఎస్ తో కాదు ఈడి, ఐటిలతోనే అని ఆయన అన్నారు.

ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే కాంగ్రెస్ నేతలపై ఐటి ఇడి సిబిఐ దాడులు చేస్తున్నారు. అవినీతి చేసిన ఎమ్మెల్యేలపై కాకుండా పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఐటి దాడులు చేస్తుంది. కర్నాటకలో వెయ్యి మంది అధికారులతో దాడులు చేసినా ఏమైంది కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మీకు ప్రకృతి కూడా సహకరించడంలేదు.

కాళేశ్వరం ఏటిఎం అన్నారు కాళేశ్వరం కుంగిపోయినా కళ్ళముందు కనిపించినా మోడి దాని ప్రస్తావన చేయలేదు. బిజెపి కాంగ్రెస్ నేతలపై చేపిస్తున్న దాడులతో డైరెక్టుగా బిఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతుంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిఆర్‌ఎస్ బిజెపి ముందస్తు ఒప్పొందంతో పనిచేస్తాయి.

## అతివేగం అనర్థదాయకం

### రోడ్డు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి

### టిఎస్‌ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** అతివేగం అనర్థదాయకమనీ, రోడ్డు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొ న్నారు. ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యానికి తండ్రీ కూతుళ్ల ప్రాణాలు విడిచిన షాకింగ్ విడియోను ఆయన తాజాగా ఎక్స్(ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో ఓ కారు మరో కారును ఓవర్‌టేక్ చేసే సమయంలో అతి వేగంగా వెళుతూ ఎదురుగా బైక్‌పై వస్తున్న ఓ కుటుంబాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో బైక్‌పై ఉన్న భార్యా భర్తలు వారి కుమార్తె ఒక్కసారిగా గాల్లో ఎగిరిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విడియోను షేర్ చేసిన సజ్జనార్ అతివేగంతో ఎన్నో అనర్థాలు జరుగుతాయనీ మితిమీరిన వేగంతో రోడ్డు ప్రయాణాలు మంచివి కావన్నారు.



గురువారం కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## కాంగ్రెస్ వచ్చినా, బిఆర్‌ఎస్ వచ్చినా రాష్ట్రం అంధకారంలోకే!

### అభ్యర్థులకు బిఫాంలను అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా, బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి హామి ఇస్తే నెరవేరుస్తుందన్నారు. కానీ బిఆర్‌ఎస్ మోసపూరితమైన పార్టీ అన్నారు. కెసిఆర్ కుటుంబం అక్రమ సంపాదన, నియంతృత్వ ధోరణి వల్ల ప్రజలు విసిగిపోయారన్నారు. కెసిఆర్ డబ్బుతో గెలుస్తామనే భ్రమలో ఉన్నారన్నారు. సిఎం కెసిఆర్ ప్రజలకు నమ్మకం లేదన్నారు మాఫియా, అధికార దుర్వినియోగం మాత్రమే నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో కర్ణాటక ప్రజలను ముంచేశారన్నారు. తెలంగాణ ఆర్థిక మూలాలను కెసిఆర్ ద్వంసం చేశారన్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప ప్రగతి భవన్ గోడలు దాటడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ మాత్రం పుంజుకున్న రాష్ట్ర ముఖ చరిత్రమే మరిపోతుందన్నారు. కెసిఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్ర అధ్వాన్న స్థితిలో ఉంటుందన్నారు. బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో బిసి సామాజిక వర్గాల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. దీపావళి తరువాత ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో వచ్చే బిజెపి పార్టీ అన్నారు.

## పిసిసి ప్రచార కమిటీ చైర్మన్‌గా తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** టిపిసిసి కాంపైనింగ్ కమిటీ కన్వీనర్‌గా తీన్మార్ మల్లన్న నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. తీన్మార్ మల్లన్న బుధవారం కాంగ్రెస్‌లో మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో చేరినారు. తీన్మార్ మల్లన్న పేరు తో సుపరిచుతులైన అతని అసలు పేరు చింతపండు నవీన్. కాంపైనింగ్ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు అప్రజాస్వామికం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** భౌతిక దాడులు అప్రజాస్వామికం ఓటమి భయంతోనే ఈ దాడులు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఒక ప్రకనటనలో ఖండించారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ కార్యకర్తలు పై బిఆర్‌ఎస్ గురువవారం దాడి చేయండం ఆయన తీవ్రంగా ఖండించారు. దాడులు చేయడం అశాంతి నెలకొల్పడం కాంగ్రెస్ సిద్ధాంతం కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఓర్పుతో వుండాలని ఓటమి భయంతో బిఆర్‌ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దాడికి దిగిన బిఆర్‌ఎస్ కార్యకర్తలు తగిన మూల్యం చెల్లిస్తారని మల్లురవి ఖండించారు.

## కాంగ్రెస్ సునామీ ఆపడానికే కుతంత్రాలు

### 'ఎక్స్' వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సునామి రాబోతుందని స్పష్టమైన సమాచారం రావడంతో మోడి కెడి బెంబేలెత్తుతున్నారని 'ఎక్స్' వేదికపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆ సునామిని ఆపడానికి చేస్తున్న కుతంత్రం ఐటి దాడులు. నవంబర్ 30న కాంగ్రెస్ సునామిలో కమలం, కారు గల్లంతు కావడం ఖాయం. నిన్న తుమ్మల, నేడు పొంగులేటి అంతకు ముందు ఇతర కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటి దాడులు దేనికి ఇది సంకేతం?! అంటూ ఆయన ప్రశ్నించారు. బిజెపి బిఆర్‌ఎస్ ఇళ్ళపై ఐటి రైడ్స్ ఎందుకు జరగడంలేదు. ఈ దాడులను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం.

## అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రతిపాదన

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను చేస్తామని మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి వుంటామని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు మంరియు ఉద్యోగుల కాంగ్రెస్ కెకెసి చైర్మన్ కౌశల్ సమీర్ ఆధ్వర్యంలో బృందం మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసింది. 77 రకాల సంఘటిత కార్మిక వృత్తుల వారి సమస్యలను పరిష్కరించి వారి హక్కుల పరిరక్షణ చేయాలని కౌశల్ శ్రీధర్‌బాబును కోరారు. గవర్నమెంట్ రాగానే బోర్డు ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వడంజరిగింది. ఈ సమావేశంలో కెకెసి వైస్ చైర్మన్ వేణు, జనరల్ సెక్రటరీ పిలింగిలి సంపత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ టి.రాజశేఖర్‌రెడ్డి ఆర్గనైజర్ సెక్రటరీ బి రామకృష్ణారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు.. హ్యాండిచ్చే పార్టీ

- బూర్జువా పార్టీలకు ముళ్లకర్ర సిపిఎం
- బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు..
- బహిరంగ సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**ఖమ్మం, ప్రభాతవార్త:** అవకాశవాద పార్టీలకు కాకుండా సిపిఎంకు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకువేసే ఓటు బేరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు అన్నారు. సిపిఎంకు వేసే ఓటు పోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువా పార్టీలకు సిపిఎం ముళ్లకర్ర అన్నారు. ఖమ్మం, పాలేరు సిపిఎం అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసంగించారు. నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సిపిఎం అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిలను కాకుండా వామపక్షాలను గెలిపించాలని కోరారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

**శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తోంది**

శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తుందన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని తెలిపారు. అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూని చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజావేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల కర్రలాగా పనిచేస్తుందన్నారు. దేశంలో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను కూడా సిపిఎం ఐక్యం చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్ని ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకున్నామన్నారు. బీఆర్‌ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉదని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్‌ఎస్ ముందుకు రాలేదన్నారు. కాంగ్రెస్ వ్యవహారం మనకు తెలియంది కాదన్నారు. కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సిపిఎంకు మాత్రమే ఉందన్నారు.



**సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం : తమ్మినేని**

ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిని అయన వెల్లడించారు.

## నదుల అనుసంధానానికి డిపిఆర్.. ఎంఒయుకు కసరత్తు

- నేడు టాస్క్‌ఫోర్స్ సమావేశం

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** నదుల నీటి వినియోగ సామర్థ్యం మెరుగు పరిచేందుకు తాగునీరు ఆయకట్టుకు సాగు నీరు స్థిరికరణకు జాతీయవ్యాప్తగా నదుల అనుసంధానం కోసం సమగ్ర ప్రణాళిక నివేదిక కోసం నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీవేగం పెంచింది. గోదావరి కావేరి లింక్ ప్రాజెక్టు డిపిఆర్ ఈ ఏడాదిలో పూర్తి చేయాలన్న అంశంపై సాధ్యాసాధ్యాల నివేదిక తయారించారు. నదుల అనుసంధానం డిపిఆర్ అవగాహన ఒప్పొందాలు చేసుకోవడానికి గోదావరి-కృష్ణా-పెన్నా-కావేరి నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్సు సమావేశం శుక్రవారం జలసౌధలో సమావేశం అవుతున్నారు. నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ చైర్మన్ శ్రీరాం వెదిర అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్మన్ నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, కర్ణాటక, చత్తీస్‌గడ్,రాజస్థాన్ మధ్యప్రదేశ్ నీటి పారుదల కార్యదర్శులు ఇతర నిపుణులైన సభ్యులు హాజరుకానున్నారు. వివిధ నదుల అనుసంధానం కోసం ఆయా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధించడం కోసం జరిగే నిరంతర ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం జరుగుతోంది. ఏకాభిప్రాయం తరువాత జాతీయస్థాయి దృక్పథ(ప్రాస్పెక్టర్) ప్రణాళిక తో దేశం మొత్తంలలో నదుల అనుసంధానం చేయడానికి వీలవుతుంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నదులతో కలిపేందుకు ముందుగా గోదావరి ఇచ్చంపల్లి, కావేరి గ్రాండ్ అనికట్ లింక్ జిసి లింగ్‌కోసం సమావేశం హైదరాబాద్‌లో చేస్తున్నారు. గోదావరి ఇచ్చంపల్లి కృష్ణ నాగార్జునసాగర్ పెన్న సోమశిల, ద్వారా గోదావరి కావేరి అనుసంధానం చేస్తే 4189 ఎంసిఎం నీటిని వినియోగించే అవకాశం వుంటుంది. ఏడాదిలో డిపిఆర్ తయారించాలనే లక్ష్యంతో అవగాహన ఒప్పందం సంబంధిత రాష్ట్రాలతో చేసుకోవడానికి ఈ సమావేశం ఉద్దేశం ఉంది.

## ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కే గ్యారెంటీ లేదు

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు నమ్మేదెలా?: జాజుల

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నిపార్టీలకంటే రెండు సీట్లు ఎక్కువనే ఇస్తామని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 34అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని ఉదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాటతప్పి ఇచ్చిన హామిని విస్మరించి బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకంటే తక్కువగా సీట్లు కేటాయించి బిసిలను నమ్మించి మోసం చేసిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం బిసి భవన్‌లో మీడియాతో మాటాడుతూ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో బిసిలకు రెండు సీట్లు కేటాయిస్తామని గాంధీభవన్‌లో తీర్మానం చేశారని చివరికి కేవలం 23టికెట్లు ఇచ్చిందని, ఇందులోనూ కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాని పాతబస్తీలోనే ఐదుసీట్లు కేటాయించి బిసిలను అవమానించారన్నారు. కాంగ్రెస్ పార్టీ డిఎన్‌ఏలోనే బిసివ్యతిరేక భావం ఉందనడానికి సీట్ల కేటా యింపు నిదర్శన మన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పదేపదే డబ్బా కొడుతున్న కాంగ్రెస్ నేతలు అఃలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కే గ్యారెంటీలేదని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాదన్న నమ్మకం లేదన్నారు. రెండురోజుల్లో బిసిల భవిష్యత్ రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తామని, బిసిలకు ద్రోహులేవరో,దొంగలెవరో తుల్చుతామన్నారు. బిసి వ్యతిరేక పార్టీలను ఓడించడానికి త్వరలో రాష్ట్రమంతా పర్యటిస్తామని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## ఆలిండియా బార్ ఎగ్జామ్ ఫీజు గడువు 16కు పొడిగింపు.. డిసెంబరు10న పరీక్ష

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బార్ ఎగ్జామ్ (ఎఐబిఈ) పరీక్ష ఫీజు గడువును ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) పొడిగించింది.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్ గడువు ఈ నెల 16 వరకు, పేమెంట్స్ గడువు 17 వరకు పొడిగిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 10 న పరీక్ష నిర్వహించనుంది. ఈ మేరకు బార్ కౌన్సిల్ అదనపు కార్యదర్శి జేఆర్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

జనరల్, ఓబీసీలకు 45 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 40 శాతం పాస్ మార్కులుగా నిర్ణయించారు. వివ రాలకు బీసీఐ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

## కాలేజీ భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**మేడ్చల్, నవంబరు 9, ప్రభాతవార్త:** కళాశాల భవనంపై నుంచి దూకి ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సంజయ్ (21) మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. బుధ వారంరాత్రి 8 గంటల ప్రాంతంలో కళాశాల భవపం నాలుగో అంతస్తు నుంచి దూకాడు. తీవ్రగాయాలైన అతడిని గమనించిన తోటి విద్యార్థులు వెంటనే స్థానిక సిఎంఆర్ ఆస్పత్రికి తరలించారు.

అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంజయ్ మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం తరలించి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ మేర కు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఆందోళనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 9, ప్రభాతవార్త:** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేకంగా ఆందోళన కొనసాగించిన కమిటీ నాయకులు, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్‌చేశారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించింది. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక రాజ్యాంగ బద్ధ ఉద్యమంపై లాఠీచార్జ్‌ని ఖండించింది. ఈ పోరాట ఉద్యమంలో బండారు లక్ష్మయ్య తదితరులను చిత్రహింసలకు గురిచేసి జైలులో నిర్బంధించడం ఎవరి ప్రయోజనం కోసం అని సమావేశం ప్రశ్నించింది. పోరాట కమిటీ నాయకులను విడుదల చేసేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, డి.చంద్రశేఖర్, బాబూరావు, కన్నెగంటి రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత సాధినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాస రావు, రవిచంద్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కెవై.రత్నం, జర్నలిస్ట్ సజయ, పాశం యాద గిరి, చక్రవర్తి, చిత్తనూరు, ఎక్లాస్‌పూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

## పోటీ నుంచి తప్పకుంటున్నా.. కాంగ్రెస్ కోసం పనిచేస్తా

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిలతో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం భేటీ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు తాను పోటీ తప్పుకుని కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయనున్నట్లు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం సుధాకర్ వెల్లడించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. అయితే వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ నుంచి తప్పుకున్ని కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తుంది. అయితే పలువురు నేతలు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈక్రమంలోనే కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం సుధాకర్ సైతం పోటీ చేయడానికి సిద్దపడుతున్నారు. ఈక్రమంలో గురువారం షర్మిల నీలం సుధాకర్‌ను పిలిపించి మాట్లాడారు. పోటీ నుంచి విరమించుకోవాలని షర్మిల సూచించారు. అధ్యక్షురాలు ఆదేశాల మేరకు పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తానని నీలం సుధాకర్ ప్రకటించారు.

## హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై మరమ్మతులు

- భారీగా ట్రాఫిక్ జాం.. వాహనదారుల ఇబ్బందులు
- వేలాది వాహనాలతో దీపావళికి సొంతూళ్లకు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై మరమ్మత్తుల కారణంగా ప్రతీ రోజూ భారీగా ట్రాఫిక్ జాం అవుతోంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో ఏపీలోని ముఖ్య పట్టణమైన విజయవాడను కలిపే ఈ రహదారి మరమ్మత్తు పనులు గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో హైవే విస్తరణ పనులు కూడా సాగుతున్నాయి. దీంతో అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి సుమారు 5 కి.మీ.ల మేర నిలిచి పోయాయి. దీంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సాధార ణంగానే ఈ రహదారి ప్రతీరోజూ ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలతోపాటు ప్రైవేటు వాహనాలతో రద్దీగా ఉంటుంది. ప్రతీ రోజూ ఈ రహదారిపై వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. మరోవైపు, మరో రెండు రోజుల్లో దీపావళి పర్వదినం ఉండటంతో ఏపీలోని వివిధ జిల్లాల నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వ్యాపార, ఉద్యోగ కారణాలతో స్థిరపడ్డ వారంతా తిరిగి సొంత ఊళ్లకు పయనమవుతున్నారు. దీంతో ఈ రహదారిపై చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో 4 కి.మీ.ల ప్రయాణానికి దాదాపు 40 నిమిషాల సమయం పడుతోంది. సాధారణంగా 4 కి.మీ.ల ప్రయాణానికి కేవలం 4 నిమిషాలు మాత్రమే పడుతుందనీ, వేలాదిగా వాహనాలు రోడ్డెక్కడంతో ఈ పరిస్థితి తలెత్తింది. చాలా మంది తమ సొంత వాహనాల్లో బయలుదేరడంతో శుక్రవారంరాత్రి భారీగా వాహనాలు నిలిచి పోయాయి. ఉదయం నుంచే కాస్త రద్దీ నెలకొనగా రాత్రి సమయంలో వాహ నాల సంఖ్య మరింతగా పెరిగింది. దీంతో చౌటుప్పల్ నుంచఇ కొయ్యల గూడెం వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ వద్ద అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో పండు గలు, శుభకార్యాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని వాహనదారులు చెబుతున్నారు.

### ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల విచారణకు

# రాష్ట్రాల్లో ప్రత్యేక బెంచ్‌లు

## హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసుల విచారణకు ప్రత్యేకంగా ధర్మాసనాలు ఏర్పాటు చేయాలని హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను వేగంగా పూర్తి చేసేందుకు ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేయడం క్లిష్టమైన ప్రక్రియగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను త్వరితగతిన విచారించేందుకు ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ ) జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారించింది. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసుల విచారణకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన లేదా ప్రధాన న్యాయమూర్తి నియమించిన ధర్మాసనం ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

క్రిమినల్ కేసులు సత్వరం పరిష్కరించేందుకు సుమోటో కేసులు నమోదు చేయాలని సూచించింది. అత్యవసరమైతే తప్ప కేసుల విచారణను వాయిదా వేయరాదని నిర్దేశించింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు దోషులుగా తేలితే ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవిత కాలం నిషేధం విధించాలా ? వద్దా ? అనే విషయమై విచారణ జరుపుతామని తెలిపింది. కేసుల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించాలని, జిల్లా, ప్రత్యేక, హైకోర్టు వివరాలను నమోదు చేయాలని సూచించింది. అందుకు అవసరమైన టెక్నాలజీని డెవలప్ చేసుకోవాలని ఆదేశించింది.

**సుప్రీంకోర్టు ఆదేశాలు**

**హార్షణీయం : పురందేశ్వరి ట్వీట్**

ఎమ్మెల్లేలు, ఎంపీలపై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సుప్రీంకోర్టు నిర్ణయించడం పట్ల ఏపీ బిజెపి చీఫ్ పురందేశ్వరి హర్షం ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. ఇలాంటి కేసుల విచారణలో జాప్యాన్ని నివారించాలని ఇటీవల సీజేఐకి లేఖ రాసినట్లు గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులపై కేసుల విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటును పురందేశ్వరి స్వాగతించారు.

# 5 వికెట్ల తేడాతో కివీస్ భారీ విజయం

● 171 పరుగులకే శ్రీలంక ఆలౌట్



**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ వన్డే మ్యాచ్‌లో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో 171 పరుగులు చేసి న్యూజిలాండ్ భారీ విజయం సాధించింది. బెంగుళూరులో గురువారం టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లంకేయులకు ఆదిలోనే షాక్ తగిలింది. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే వరల్డ్ కప్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక 46.4 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌట్ అయింది. తొలుత నిర్దేశిత 50 ఓవర్లలో 171 పరుగులకే శ్రీలంకను కట్టడి చేసిన న్యూజిలాండ్ తర్వాత 172 పరుగుల విజయ లక్ష్యాన్ని తేలిగ్గా ఛేధించింది. కేవలం ఐదు వికెట్లు కోల్పోయి 23.2 ఓవర్లలోనే విజయం సాధించింది.

న్యూజిలాండ్ ఓపెనర్లు గెనోన్ కాన్వే 45 పరుగులు, రచిన్ రవీంద్ర 42 పరుగులు, డేరీ మిచెల్ 43 పరుగులతో పర్వాలేదనిపించారు. శ్రీలకం బౌలర్లలో అంగెలో మాథ్యూస్ 2, దుష్మంతా చమీరా, మహేశ్ తీక్షణ చెరో వికెట్ తీశారు. కివీస్ బౌలర్లు ఆరంభంలో లంక బ్యాటర్లను దెబ్బతీశారు. కివీస్ బౌలర్ల ధాటికి టాపార్డర్‌తో సహా మిడిలార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ ఐదో బంతికి ఓపెనర్ పథుమ్ నిస్సంక (2)ను టీమ్ సౌథీ పెవిలియన్ పంపాడు. అనంతరం డేంజరస్ బౌల్డ్ వికెట్ల వేట మొదలెట్టాడు. అతను విజృంభించడంతో ఒకే ఓవర్లో కెప్టెన్ కుశాల్ మెండీస్ (6), సమరవిక్రమ్ (1) ఔటయ్యారు. ధాటిగా ఆడిన కుశ్యాల్ పెరీర 51 పరుగులు, 28 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు ఫత్రీర్గూసన్ బౌలింగ్‌లో భారీ షాట్ కొట్టబోయి శాంట్నర్ చేతికి చిక్కాడు.

దాంతో లంక 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. శ్రీలంక జట్టులో కుశాల్ పెరిరా శరవేగంగా హాఫ్ సెంచరీ చేయగా, లోయర్ ఆర్డర్ఒ తీక్షణ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓ దశలో లంక 113 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఫెర్గూసన్ ఓవర్లో చమిక కరుణరత్నే 6 పరుగులకే ఔటవ్వడంతో 8 వికెట్లు కోల్పోయింది. 70 పరుగులకే 5 వికెట్లు పడగా, కష్టాల్లో కూరుకుపోయిన లంకను ఆదుకునే ప్రయత్నం చేసిన డేంజరస్ మాథ్యూస్ (0), ధనంజయ డిసిల్వా (4)ను స్పిన్నర్ శాంట్నర్ వెనక్కి పంపాడు. కివీస్ బౌలర్లలో ట్రెండ్ బౌల్ట్ మూడు వికెట్లు తీయగా, ఫెర్గూసన్, రవీంద్ర, శాంట్నర్‌లు రెండేసి వికెట్లను తమ ఖాతాలో వేసుకున్నారు. చివరి వికెట్‌కు తీక్షణ, దిల్షాన్ మధ్య 43 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది. తీక్షణ 38 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

# ఐక్యతతోనే కాంగ్రెస్ నాయకులు

### 70 నియోజకవర్గాల్లో గెలుస్తాం

### ఎఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** కర్ణాటక కాంగ్రెస్‌లో కనిసిపించిన వాతావర్ణం తెలంగాణలో కూడా కనిపిస్తున్నదని 70 స్థానాల్లో గెలుపు ఖామయని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్నారు.

గురువారం హైదరాబాద్ వార్ రూమ్‌లో తెలంగాణ శాసనసభ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఏలాంటి గ్రూపులు లేవని అంతా ఒక్కతాటిపై కలిసికట్టుగా వున్నారని ఆయన తెలిపారు.

రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి భట్టి విక్రమార్క ఎవరు ఏం మాట్లాడినా అందరు ఐక్యంగా పనిచేస్తూనే వున్నారు. ఎన్నికల ప్రచారంపై సమీక్ష చేశామని తెలిపారు. పెండింగ్‌లో వున్న అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. టికెట్ల కేటాయింపులో ఎక్కడ కూడా ఇబ్బందులు రాలేదు.

### ఆ నాలుగు స్థానాల పరిష్కారం కోసం

# రంగంలోకి దిగిన కెసి వేణుగోపాల్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రతిష్టంభన నెలకొన్న ఆ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి తుది నిర్ణయం తీసుకునేందుకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రంగంలోకి దిగినారు. హైదరాబాద్‌లో వార్‌రూమ్‌లో కెసివేణుగోపాల్ పార్టీ ముఖ్యనేతలతో సమావేశమైనారు. సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ, చార్మినార్ నియోజకవర్గాలకు సంబందించిన సర్వే నివేదికలు తెప్పించుకొని నాయకుల ఎదుటే తుది నిర్ణయం తీసుకోవాలని వేణుగోపాల్ నిర్ణయించారు. సూర్యపేట పటేల్ రమేష్‌రెడ్డి ఆర్.దామోదర్‌రెడ్డి ఇద్దరు పోటాపోటిగా టికెట్టుకోసం తలపడుతున్నారు.

ఎవరికి టికెట్టు ఇచ్చినా మరొకరికి సహకరించరు దీనితో పార్టీ గెలుపుపై ప్రభావం చూపుతుంది. పటాన్‌చెరులో నీలం మధు ముదిరాజ్ అభ్యర్థిగా ప్రకటించినా బిఫామ్ ఇవ్వకకుండా తాత్కాలికంగా నిలిపివేశారు.

ఇక్కడ శ్రీనివవాస్‌గౌడ్‌కు మద్దతుగా దామోదరరాజనర్సింహా నీలం మధుకు జగ్గారెడ్డి నిలుచున్నారు. అక్కడసీనియర్ నేతలు ఇద్దరు ఎవరికి వారు పట్టుబడుతుండటంతో ఎటూ తేల్చని పరిస్థితి ఉన్నది. వీరిద్దరిని పిలిచి కెసి వేణుగోపాల్ చర్చించినట్లు సమాచారం.

ఇక నర్సాపూర్ గాలి అనిల్‌కుమార్ బదులుగా రాజిరెడ్డికి టికెట్ ఇచ్చారు, గాలి అనీల్ నామినేషన్ వేశారు. మహేశ్వరంలో పారిజాత నర్సింహారెడ్డి పక్కన బెట్టి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డికి టికెట్టు ఇచ్చారు అక్కడ ఆయన స్థానంలో తనకు బిఫామ్ ఇవ్వాలని పారిజాతరెడ్డి డిమాండ్ చేస్తున్నారు. వీటన్నిటిపై కెసి వేణుగోపాల్ సమీక్ష చేసినారు. అభ్యర్థులను సముదాయించి నాయకులు బేషజాలు వదిలే సర్ధిచెప్పినట్లు తెలిసింది.

తుంగతుర్తి అభ్యర్థిత్వంపై కూడా చాలా తర్జనభర్జన పడ్డారు. మొత్తానికి కెసివేణుగోపాల్ తీసుకొనే నిర్ణయంపై అంతా కట్టుబడి వుంటారు.

# రాష్ట్రవ్యాప్తంగా జోరుగా నామినేషన్లు



● భారీ ర్యాలీలతో అభ్యర్థుల హంగామా
● కెసిఆర్‌సహా కీలక నేతల నామినేషన్లు దాఖలు
● పలుచోట్ల కార్యకర్తల మధ్య ఘర్షణలు, ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9:** వారం రోజులుగా అంతంత మాత్రంగా నామినేషన్లు దాఖలు కాగా... శుక్రవారంతో గడువు ముగియనుంది. ఏకాదశిని పురస్కరించుకుని రాజకీయ పార్టీల అభ్యర్థులు చాలా వరకు వరకు గురువారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. ముహూర్తం బాగుండటంతో కొందరు రోడ్‌షోలు నిర్వహించి... తమ నామినేషన్లు వేయగా, మరికొందరు బ్యాండ్‌తో ప్రచారం చేస్తూ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చే ముందు కొందరు నేతలు గుడులలో పూజలు నిర్వహించారు. గులాబీ బాస్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉదయం గజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. గజ్వేల్‌లో రెండు సెట్ల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కామారెడ్డిలో ఆర్డీవో కార్యాలయంలో కెసిఆర్ నామినేషన్ వేశారు. గురువారం ఉదయం సిరిసిల్లా జిల్లాకువ వెళ్లి సిరిసిల్ల అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. సనత్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్... జిహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎల్బీనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి... జీహెచ్ఎంసీ ఈస్ట్ జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావు నామినేషన్ వేశారు. విద్యుత్ శాఖ మంత్రి



జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలో నామినేషన్ వేశారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో దుబ్బాక కత్తిపోటుకు గురై... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. హైదరాబాద్ యశోదా ఆసుపత్రి నుంచి అంబులెన్స్‌లో దుబ్బాకకు వచ్చిన ఆయన వీల్‌చైర్‌పై వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో నామినేషన్ దాఖలు చేశారు.

ఖమ్మం జిల్లా మధిరలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ వేశారు. పాలేరు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి భారీ ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి బరిలోకి దిగుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ నిజామాబాద్‌లో నామినేషన్ దాఖలు చేశారు. సూర్యపేట జిల్లా కోదాడలో కాంగ్రెస్ అభ్యర్తి, ఉత్తమ్ పద్మావతిరెడ్డి, హుజూర్‌నగర్ ఆర్వో కార్యాలయంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ వేశారు. నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి నిడమనూర్‌లో నామినేషన్ వేశారు.

అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి సైతం ఇక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఒకే రోజు నామినేషన్ వేశారు. రెండు పార్టీల నామినేషన్లతో ఓ దశలో ఇరు పార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగారు. దీంతో కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్‌రెడ్డి గురువారంనాడు నామినేషన్ వేశారు. హనుమకొండ జిల్లా పరకాల నామినేషన్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నామినేషన్ వేసేందుకు కార్యకర్తలతో రిటర్నింగ్ కేంద్రానికి చేరుకున్న నేపథ్యంలో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు వారిని సముదాయించారు. ఖైరతాబాద్ బిజెపి అభ్యర్థిగా



చింతల రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్వో కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహేశ్వరం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ నామినేషన్ వేశారు. ధర్మపురి బిజెపి అభ్యర్థి ఎస్.కుమార్ నామినేషన్ వేశారు. మంత్రి మల్లారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వరంగల్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సూర్యపేట జిల్లాలో కాంగ్రెస్ తరఫున అభ్యర్థి నిర్దేశిత సమయానికి ఖరారు కాకపోవడంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు.

**బోధన్ ఎమ్మెల్యే నామినేషన్‌కు**

**స్కూటీపై వెళ్లిన ఎమ్మెల్సీ కవిత**

బోధన్ బిఆర్ఎస్ అభ్యర్థిగా షకీల్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. కాసేపు స్కూటీపై కవిత ప్రయాణించి కార్యకర్తల్లో జోష్ నింపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు బిజెపి అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ బుల్డోజర్ల(జేసీబీ)లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

# అకాల వర్షాలతో పంట నష్టం

### అందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజులుగా అక్కడక్కడా కురుస్తున్న వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు అపార నష్టం సంభవించింది. నిజామాబాద్, నల్లగొండ తదితర జిల్లాల్లో గురువారం తెల్లవారు జాము నుండి వర్షాలు కురిశాయి. దీంతో కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. నిజామాబాద్ జిల్లాలోని నాగిరెడ్డిపేట్ తదితర మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోయగా, అవన్నీ వర్షానికి కొట్టుకుపోయింది. వరద నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యానిన చూసి రైతులు కన్నీటి పర్యాంతమాయ్యరు. అంతేగాకుండా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసిపోయాయి.

అలాగే అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయిందని నల్లగొండ జిల్లాకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తెచ్చి 10 రోజులు అవుతున్నా ఐకేపీ, సహకార సంఘాల్లో కొనుగోలు చేయకపోవడంత ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. నల్లగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన శ్రీను అనే రైతుల 10 రోజుల క్రితం ధాన్యాన్ని సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి తీసుకొచ్చి అక్కడ పోశాడు. అయితే అకాల వర్షంతో సుమారు 20 నుండి 25 క్వింటాళ్ల ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కావాలనే కాంటా వేదం లేదని, పైరవీ చేయించుకున్న వారివే కాంటాలు పెడుతున్నారని వాపోయారు. ఇదే విధంగా దాదాపు 80 మంది రైతు ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అలాగే మునుగోడు మండలం కొరిటికల్, మునుగోడు కేంద్రాల్లో కూడా ధాన్యం తడిసిపోయింది. కొత్తపల్లి, ఎస్ల్బీసీల్లో ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. దీంతో రంగు మారి, గింజల నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మైనార్టీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్

### 1000 కోట్లతో మైనార్టీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలు

### విద్యా ఉపాధి ఈక్విటీ నిబద్ధత: కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్ విడుదల

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త :**మైనార్టీలకోసం ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తామని అదే విధంగా నాలుగువేల కోట్లరూపాయలతో మైనార్టీ సంక్షేమం చేపడుతామని మాజీ కేంద్రమంత్రి జాతీయ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు సల్మాన్‌ఖురీష్ అన్నారు. నాంపెల్లిలోని హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మైనార్టీ డిక్లరేషన్ ఆవిష్కరిచారు .ఈ సందర్భంగా డిక్లరేషన్‌లో వున్న ముఖ్యఅంశాలను ఆయన వివరిస్తూ నిరుద్యోగ మైనార్టీ యువత,మహిళలకు సబ్సిడి రుణాలను అందించడానికి సంవత్సరానికి వెయ్యి కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని తెలిపారు. విద్యకు ఉపాధికి ఈక్విటీకి నిబద్ధ కలిగించేలా చర్యలు చేపడుతామని తెలిపారు. అబ్దుల్ కలామ్ తౌఫా-ఏ-తలీమ్ పథకం ఎం.ఫిల్ పూర్తిచేసుకున్న ముస్లిం,క్రిస్టియన్,సిక్కు, ఇతర మైనార్టీలకు ఐదులక్షల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పిహెచ్,డి అదనంగా ఆర్థిక సహాయం అందిస్తాం. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే ఒక లక్ష, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25వేలు, ఇంటర్మీడియట్ పూర్తిచేస్తే 15వేలు పదవతరగతి పూర్తి చేస్తే 10వేలు పారితోషికం ఇస్తామని తెలిపారు. తెలంగాణ సిక్కు మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం మైనార్టీ సంస్థలలో ఖాళీలను భర్తీ చేస్తాం. ఉర్దూమీడియం ఉపాధ్యాయుల భర్తీకి ప్రత్యేక డిఎస్‌సీ వేస్తాం, మతపరమైన హక్కులు మరియు సంస్కృతి రక్షణ కల్పిస్తాం.

ఇమామ్‌లు మ్యూజిన్‌లు, ఖాదీమ్‌లు,పాస్టర్‌లు గ్రంథీలతో సహా అన్ని మతాల పూజారులకు నెలవారిగా గౌరవవేతనం 10వేల నుంచి 12వేల వరకు ఇస్తాం.వాక్ఫ్‌బోర్డు యొక్క భూమి ఆస్తులను డిజిటలైజ్ చేస్తాం వక్ఫబోర్డు యొక్క ఆక్రమణకు గురైన ఆస్తులను తిరిగి తీసుకొని వాటిని ఇతరులు ఆక్రమించకుండా చర్యలు తీసుకుంటాం. ముస్లిం,క్రిస్టియన్ కోసం విశాలమైన స్మశానవాటికల ఏర్పాటుకు భూమి ఇస్తాం. ఇందిరమ్మ ఇండ్లు మైనార్టీలకు ఇస్తాం. మైనార్టీలకు భూమిలేకపోతే సొంత ఇంటికి స్థలం ఇస్తాం. ఇంటి నిర్మాణంకు ఐదులక్షల రూపాయలు ఇస్తాం. కొత్తగా పెళ్లి చేసుకుంటే ముస్లింలకు ఒకలక్షా 60వేల రూపాయలు ఇస్తాం. పాతనగరంలోని మౌళిక సదుపాయలను అభివృద్ధి చేయడానికి కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ తో సెట్విన్ సంస్థను ఏర్పాటు చేస్తాం అని ఖుర్షీద్ తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం ఆర్థిక అభివృద్ధి సాధికారికతకు కట్టుబడి వున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే కులగణన నిర్వహించి ఉద్యోగాలు, విద్య మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు న్యాయమైన రిజర్వేషన్ ఉండేలా చూస్తామని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, ఏఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, వర్కింగ్ కమిటి ప్రసిడెంట్ అజారుద్దీన్, సీనియర్ ఉపాధ్యక్షుడు జఫార్ జవీద్ సునితారావ్ అనిల్ యాదవ్ పాల్గొన్నారు.

## పాక్ సెమీస్‌కు వస్తే ముంబైలో ఆడదు స్పష్టం చేసిన బిసిసిఐ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ సెమీస్‌కు చేరుతుందో లేదో కానీ ఒక వేళ వస్తే భారత్‌తోనే ఆడుతుంది. ఈ మెగా టోర్నీలో భారత్ నెదర్లాండ్స్‌తో తమ వివరి మ్యాచ్ ఆడనుంది. ఒకవేళ ఈ మ్యాచ్ ఓడిపోయినా రోహిత్ సేన అగ్ర స్థానంలోనే ఉంటుంది. మరోవైపు నాలుగో స్థానం కోసం పాకిస్థాన్ పోరాడుతుంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు ఒక సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడటం ఖాయమైపోయింది. ఈ నేపతథ్యంలో పాక్ సెమీస్‌కు చేరితో టాప్‌లో ఉన్న భారత్‌తోనే ఆడాలి. అదే జరిగితే వరల్డ్ కప్‌లో వేదిక మారబోతోంది. పాక్ సెమీస్‌కు చేరితే షెడ్యూల్ ప్రకారం ముంబైలో భారత్‌తో మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా, ముంబై నగరంలో పాకిస్థాన్ మ్యాచ్‌లు నిర్వహించకూడదని నిర్ణయించుకుంది. ఈ మేరకు పాకిస్తాన్ క్రికెడ్ బోర్డు (పిసిబి) దీనికి సంబంధించి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు అభ్యర్ధన చేసింది. పాకిస్తాన్ అభ్యర్థనను గౌరవించిన ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి), బిసిసిఐ తన నిర్ణయాన్ని ప్రకటించింది. పాక్ సెమీస్‌కు వస్తే ముంబైలో మ్యాచ్ జరగదని స్పష్టం చేసింది. దీని ప్రకారం ఒక వేళ పాక్ సెమీస్‌కు చేరితే భారత్‌తో కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు.

## నేడు సీమ మీదుగా నిజాముద్దీన్‌కు ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 9 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా సాధారణ ద్వితీయ శ్రేణి తరగతి ప్రయాణికుల సౌకర్యార్థం బెంగుళూరు నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు ఈ నెల 10న శుక్రవారం ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 10న శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు బెంగళూరు సిటీ నుంచి బయల్దేరే నెంబర్ 06520 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆదివారం ఉదయం 8:30 గంటలకు హాజరత్ నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది.

### ఫైబర్‌నెట్ కేసు

# చంద్రబాబు ముందస్తు బెయిలుపై 'సుప్రీం' విచారణ 30కి వాయిదా

**క్వాష్ పిటిషన్‌పై దీపావళి సెలవుల తర్వాతే తీర్పు వెల్లడి**



**విజయవాడ, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబుకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురువారం ముందస్తు బెయిల్ లభించలేదు. ఈ కేసుతో చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ అంశం ముడిపడి ఉన్నందున ముందస్తు బెయిల్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ధర్మాసనం వెల్లడించింది. అప్పటి వరకు ఈ కేసులో ప్రత్యేకించి చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. సిఐడి తనపై ఆపాదించిన స్కిల్ స్కామ్ కేసును క్వాష్ చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన కేసును సుప్రీం కోర్టు గతంలో విచారించింది. చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను విన్నది. వాదోపవాదాలు ముగిసిన తరువాత కేసులో తీర్పును త్వరలో వెలువరిస్తామని ఇటీవల సుప్రీం కోర్టు ప్రకటించింది. ఈ క్రమంలో క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మంగళవారం తీర్పు వెలువరిస్తుందని భావించినా అలా జరుగలేదు. ఈ పరిణామాల నడుమ క్వాష్ పిటిషన్‌పై తీర్పును దీపావళి సెలవుల తరువాతనే వెల్లడిస్తామని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో ధర్మాసనం ఈ రోజు ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపుతూ ఫైబర్‌నెట్ కేసులోను సెక్షన్ 17ఏ నిబంధనను చంద్రబాబు న్యాయమూర్తులు ప్రస్తావించారని వ్యాఖ్యానించింది. ఆ దృష్ట్యా స్కిల్‌స్కామ్‌లో క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెల్లడి కావాల్సివుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పును అనుసరించి చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది. ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని,ఈ విషయంలో ఒక స్పష్టత కావాలని ఆయన తరపు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ధర్మాసనాన్ని కోరారు. ముందస్తు బెయిల్ కేసు విచారణ ముగిసేంత వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దశలో సీఐడీ తరపు న్యాయవాదులు కేసు ముగిసేవరకు చంద్రబాబును అరెస్ట్ చేయబోమన్న నిబంధనకు కట్టుబడి ఉంటామని ధరా మ్రసనానికి వివరించారు. దీంతో చంద్రబాబును తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 23వరకు సుప్రీం కోర్టు వాయిదా వేసిన నేపథ్యంలో చసిద్దార్ద లూథ్రా అభ్యర్థన మేర కు ఈనెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అని రుద్ద బోస్, జస్టిస్‌బేలా ఎం త్రివేదిల ధర్మాసనం పేర్కొంది.

# సమాజంలో మార్పు కోరుతూ..


రిధిమా అరోరా

మనం చేసే పని సమాజంలో కొంతమందికైనా ఉపయోగపడితే చాలనుకుంటారు కొందరు. ఈ ఆలోచనతోనే వ్యాపారం ప్రారంభించి.. దూసుకుపోతున్నారీ మహిళలు. ఆరోగ్యాన్ని పంచుతూ ఒకరు.. పర్యావరణ స్పృహ పెంచుతూ మరొకరు..

సమాజంలో మార్పు తీసుకొస్తున్నారు. ప్రత్యక్షంగా తమ సంస్థల్ని లాభాల బాట పట్టిస్తూనే.. పరోక్షంగా దేశ ఆర్థిక ప్రగతిలోనూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. మరి, వాళ్లెవరు? వాళ్ల వ్యాపార ప్రయాణం ఎలా మొదలైందో తెలుసుకుందాం రండి..

**అనారోగ్యాలకు ఆయుర్వేద పరిష్కారం...** అవసరమే మనలో ఆలోచనను రేకెత్తిస్తుందంటారు. రిధిమా అరోరా విషయంలో ఇది నిజమైంది. ఎంబిఎ పూర్తి చేశాక నాలుగున్నరేళ్ల పాటు ఐటి రంగంలో పనిచేసిన ఆమె.. ఈ క్రమంలోనే విపరీతంగా బరువు పెరిగింది. ఫలితంగా పలు అనారోగ్యాల బారిన పడింది. అయితే అనారోగ్యపూర్తి ఆహార నియమాలు, జీవనశైలే ఇందుకు కారణమని గుర్తించిన ఆమె.. బరువు తగ్గి తిరిగి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలనుకుంది. ఈ క్రమంలోనే ఎన్ని ఆస్పత్రులు తిరిగినా, ఎంతమంది వైద్యుల్ని సంప్రదించినా తాను ఆశించిన ఫలితాన్ని పొందలేకపోయిందామె. ఆపై ప్రాచీన ఆయుర్వే పద్ధతుల్ని పాటించడం మొదలు పెట్టింది రిధిమ. ఇలా రెండేళ్లలోనే 30 కిలోలకు పైగా తగ్గింది. దీంతో ఇదే ఆలోచనను తన వ్యాపార సూత్రంగా మలచుకోవాలని నిర్ణయించుకుందామె. 2019 'నమ్యా ఫుడ్స్' పేరుతో ఆహార సంస్థను ప్రారంభించిన ఆమె.. ఆయా ఆరోగ్య సమస్యలకు ప్రాచీన కాలంలో పాటించిన ఆయుర్వేద చికిత్స పద్ధతుల్ని అందిస్తోంది. ఇందులో భాగంగానే.. మహిళల సమస్యలు, మధుమేహం, చర్మం/జుట్టు సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు, మలబద్ధకం, బరువు సమస్యలు, మానసిక అనారోగ్యాలు.. వంటి వాటికి ఆయుర్వేద పొడులు/హెర్బల్ టీలు / తృణధాన్యాలతో డ్రింక్స్ తయారుచేస్తోందామె. ఇలా తన వ్యాపారంతో ఎంతోమందికి సంపూర్ణ ఆరోగ్యాన్ని చేరువ చేస్తోన్న రిధిమ. గతేడాది 'యునైటెడ్ నేషన్స్ సూపర్ హీరో' అవార్డును అందుకుంది. ప్రముఖ బిజినెస్ రియాల్టీ షో 'షార్క్ ట్యాంక్ ఇండియా'లోనూ రూ.50 లక్షల పెట్టుబడి సంపాదించిందీ ఫుడ్ ఆంట్రప్రెన్యూర్.


ఇంద్రాణీ

**వెదురు'తో ప్లాస్టిక్‌కు చెక్!** మన జీవితంలో ప్లాస్టిక్ అంతర్భాగమైపోయింది. ఇంట్లో ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడే చోటు వంటగదే! డబ్బాల దగ్గర్నుంచి కత్తిపీటల దాకా.. ప్లాస్టిక్ వస్తువుల్నే వాడుతుంటారు చాలామంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు మన ఆరోగ్యానికీ నష్టమే! అందుకే కిచెన్‌లో ప్లాస్టిక్ భూతానికి చెక్ పెట్టడానికి 'ఫర్న్ బ్యాంబూ' పేరుతో ఓ సంస్థను స్థాపించింది బెంగళూరుకు చెందిన ఇంద్రాణీ ముఖర్జీ. పేరుకు తగినట్లుగానే వెదురుతో కిచెన్‌వేర్. వంటపాత్రలు, టేబుల్‌వేర్, ఇంటికి సంబంధించిన ఇతర వస్తువుల్ని రూపొందించడం ఈ సంస్థ ప్రత్యేకత! అంతేకాదు.. ఆయా ఉత్పత్తులకు ఎలాంటి పాలిష్ వేయకుండా, కృత్రిమ రంగులు ఉపయోగించకుండా పూర్తి సహజ సిద్ధంగా తయారుచేస్తోందామె. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాలకు చెందిన కళాకారులకు ఉపాధి కల్పిస్తోంది ఇంద్రాణి. వ్యాపారం ప్రారంభించడానికి ముందు ప్రభుత్వ, ఎన్జీవో సంస్థల్లో స్ట్రక్చరల్ డిజైనర్‌ఆ, ప్రాజెక్ట్ మేనేజర్‌గా సేవలందించిన ఆమె.. ఖరగ్‌పూర్‌లోని 'ఆర్కిటెక్చర్, రీజనల్ ప్లానింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాఖలో సుమారు 400 మంది బృందానికి నేతృత్వం వహించింది. ఇంద్రాణి శాస్త్రీయ నృత్యకారిణి కూడా ! ❑


# ఆనందంలో ఆరోగ్యం మరవొద్దు !



పండగలేవైనా మనకు రకరకాల పిండి వంటలు ఉండాల్సిందే! పని, పూజ పేరుతో వేళలు పాటించకపోవడం.. సువాసనలు ఆకర్షించాయనో ఒక్కరోజుకి ఏమవుతుందిలే అనో అతిగా తినేయడం.. మనికి మామూలే! తర్వాతే అనవసరంగా తిన్నానే అన్న ఆపరాధభావన. అలా అవద్దంటే..

- పర్వదినాల్లో రోజూ కంటే ఇంకాస్త ముందే మేల్కొంటాం. ఇంటి శుభ్రత, పూజకు అన్నీ సమకూర్చుకోవడం.. వేళకు అన్ని పనులూ పూర్తవ్వాలిగా మరి ! ఎంత త్వరగా లేచినా.. ఆరోజుకి అల్పాహారం దాటవేస్తుంటాం. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. ఇక శక్తి ఎలా వస్తుంది ? కాబట్టి, పాలల్లో బెల్లం కలుపుకొనో, పండ్లనో తీసుకోండి. లేదంటే కడుపుబ్బరం లాంటివీ రోజంతా వేధిస్తాయి.
- ఇక మధ్యాహ్నం.. రకరకాల ఆహారపదార్థాలు. ఆకర్షిస్తోంటే మనసు ఊరుకోదు కదూ ! అన్నింటినీ తినండి అయితే పరిమాణంపై మాత్రం దృష్టి పెట్టాల్సిందే. ఎంత నచ్చినదైనా తక్కువ మొత్తంలోనే తినాలన్న నిబంధన పెట్టుకుంటే జీర్ణవ్యవస్థపై భారం ఉండదు.
- పిండి వంటలంటే నూనె, నెయ్యితో కూడుకున్న వ్యవహారం. పెద్ద మొత్తంలో వాడేస్తుంటాం. ఇక తీపి సరేసరి. బెల్లంతో చేసినవైతే పర్లేదు కానీ.. చక్కెరతో చేసినవాటిపై ఓ కన్నేసి ఉంచండి. ఇంకా.. పిండివంటలు చేయడానికి వాడిని నూనె వృథా అవుతుందని మరోసారి వాడొద్దు.
- పరివారమంతా ఒకచోట చేరతాం. ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్‌లు తప్పదనుకుంటాం. కానీ, చక్కెరలు, వాటి తయారీఓ వాడిన రసాయనాలూ చేటు చేసేవే ! బదులుగా పండ్లరసాలు తాగండి. నిమ్మనీటికి చియా విత్త నాలు కలిపి తీసు కుంటే. త్వరగా ఆహారం జీర్ణమవుతుంది. తేనె కలిపి చేసిన లస్సీ కూడా శరీరానికి మేలు చేస్తుంది.
- ఇక రాత్రికి.. త్వరగా భోజనం పూర్తిచేయండి. కొద్దిసేపు ఆరుబయట నడవండి. నీటిలో జీలకర్ర, వాము, మెంతులు వేసి మరిగించి పెట్టుకోండి. పడుకోవడానికి గంట ముందు ఓ గ్లాసుడు గరువెచ్చగా తీసుకుంటే సరి. శరీరంలోని మలినాలను బయటికి పంపండంలో ఇది సాయపడుతుంది. ❑

# పర్యావరణ హితంగా..



దీపావళికికేవలం పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తులచే ఉపయోగించాలని ప్రజలంతా నియమం పెట్టుకోవాల్సి అవసరం ఉంది. తక్కువ కాలుష్యంతో దీపాల పండుగను పర్యావరణ అనుకూలమైనరోజుగా మార్చడానికి కొన్ని మార్గాలు...

**నూనె దీపాలు, ఎల్ఇడి లైట్లు వాడాలి :** పండుగ రోజు దీపాలంకరణకు పర్యావరణ సహిత ఉత్పత్తులనే వాడండి. మట్టి ప్రమిదల్లో నూనె పోసి దీపాలను వెలిగించండి. అవసరమైతే మట్టితో ప్రమిదలను తయారు చేయమని పిల్లలను ప్రోత్సహించండి. వారి సృజనాత్మ కతకు పదును పెట్టండి. ఇలా చేయడం వల్ల ఇంటిల్లిపాదీ పండుగ పనుల్లో భాగమైన అనుభూతి కలుగుతుంది. అవసరమైతే నూనెకు సువాసనలు వెదజల్లే ఫ్లేవర్లను కలపండి. అలంకరణకు ఎల్ఇడి లైట్లు వాడటం మంచిది. వీటిని మళ్లీ ఇతర సందర్భాల్లో వాడుకోవచ్చు. ఇతర లైట్లతో పోలిస్తే ఇవి తక్కువ వద్యుత్‌ను వినియోగిస్తాయి. వీటన్నింటి వల్ల కాలుష్యం తీవ్రత తగ్గుతుంది.

**ఇలాంటి ముగ్గులు వేయండి...** రంగురంగుల ముగ్గులు, డిజైన్లు లేకుంటే దీపావళి అసంపూర్తి గానే ఉంటుంది. ఈ అలంకరణల కోసం కృత్రిమ, హానికరమైన రంగులను ఉపయోగించకూడదు

**సేంద్రీయ బహుమతులు ..** దీపావళి సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు సేంద్రీయ పదార్థాలతో చేసిన బహుమతులు ఇవ్వండి. స్థానికంగా తయారుచేసి కుకీలు, చేతి వృత్తుల వారు తయారు చేసేవస్తువులు.. వంటివి బహుమతులుగా ఇవ్వవచ్చు.

**ఇంట్లోనే స్వీట్లు ...** దీపావళి అంటేనే తీపి ఉత్పత్తులు పండుగ అని చెబుతారు. పండుగ రోజు ప్రజలంతా స్వీట్లను పంచుకుంటారు. పండుగ కోసం బయటి నుంచి స్వీట్లు కొనడానికి బదులుగా ఇంట్లోనే సొంతంగా తయారు చేసుకోవడం మంచిది. కృత్రిమ రంగులు, అనవసర ఫ్లేవర్లు లేకుండా రుచిని పెంచే వివిధ రకాల తీపి పదార్థాలను ఇంట్లోనే సిద్ధం చేసుకొని, అనారోగ్యాలకు దూరంగా ఉండండి.

**పర్యావరణ అనుకూల అలంకరణలు ..** సహజంగా లభించే అందమైన పూలు, మొక్కలు, బంకమట్టి వస్తువులు, వెదురుతో తయారు చేసి అలంకరణ ఉత్పత్తులు.. వంటి వాటితో ఇంటిని అలంకరించండి. ప్లాస్టిక్, పర్యావరణానికి హాని చేసే ఇతర ఉత్పత్తులకు దూరంగా ఉండండి. పాత చీరలు, దుప్పట్లతో రంగురంగుల వాల్ డ్రాప్స్, కర్టెన్లను తయారు చేయవచ్చు. లాంతర్లు, ఇతర డిజైన్ల కోసం రంగులు వేసిన వార్తాపత్రికలు, కలర్ పేపర్లను ఉపయోగించండి. మీ ఇంటిని అలంకరించడానికి పునర్వినియోగానికి పనికొచ్చే వస్తువులను ఎంచుకోండి. ఈ చర్యలను పాటించడం వల్ల కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణ పరిరక్షనకు మీ వంతు కృషి చేయవచ్చు. ❑

# ధన త్రయోదశి విశిష్టత

ఆధ్యాత్మికం



ధన త్రయోదశి రోజున బంగారం, వెండి లేదా విలువైన వస్తువులను కొనుగోలు చేయాలనే విషయంలో మనలో చాలా మందికి తెలుసు ఎందుకంటే ధన్వంత రికి, కుబేరుడికి ఈ రోజు చాలా ఇష్టమైన రోజు, అందుకే వీరిద్దరికీ ధంతేరాస్ రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పవిత్రమైన రోజున బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు కొనుగోలు చేయడం వల్ల తమ సంపద పెరుగుతుందని, లక్ష్మీదేవి తమ ఇంట్లో నివాసం ఉంటుందని చాలా మంది నమ్ముతారు. ఇదిలా ఉండగా.. ఇప్పటితరం వారిలో చాలా మందికి ధన్వంతరి గురించి తెలియదు. ఈ సందర్భంగా ధన్వంతరి ఎవరు? తనను ధన త్రయోదశి రోజునే ఎందుకు ఆరాధించాలి. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్న ప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టిరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా తనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈశాన్య దిశలో ధన్వంతరి విగ్రహం ఉంచి ప్రార్థిస్తే దీర్ఘాయువు లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ధన త్రయోదశి రోజున ఈ ఆలయాలను దర్శించుకుంటే మీ ఆరోగ్యం, ఆదాయమూ రెండింతలు పెరుగుతాయట. సాగర మథనానికి సంబంధించిన ప్రస్తావతనలు భాగవత పురాణం, మహాభారతం, విష్ణుపురాణం, అగ్ని పురాణాల వంటి ప్రాచీన గ్రంథాల్లో సంబంధించిన కథలు మనకు కనిపిస్తాయి. మరో కథనం ప్రకారం, కాశీకి చెందిన ధన్వ అనే రాజు నిత్యం దేవతలను ఆరాధించేవాడు. అందుకు తనకు ధన్వంతరి అనే పుత్రుడు పుడతాడని వరం ఇచ్చారని బ్రహ్మ పురాణంలో ప్రస్తావించబడింది. సాగర మథనంలో కనిపించిన ధన్వంతరి రెండో జన్మగా చెబుతారు. ధన్వంతరిని విష్ణువు అవతారంగా భావిస్తారు. ధన్వంతరి ఆలయం గుజరాత్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు. చేస్తారు. ఈ ధన త్రయోదశి రోజు కలిగినంతలోనే భక్తి శ్రద్ధలతో ఇంట్లో ఉన్న



నగలను అమ్మవారికి అలంకరించి సాయంకాలం గుమ్మానికి ముగ్గువేసి అలంకరించుకుని దీపారాధన చేయడమే ఈ పండగ ప్రత్యేకత. ముత్తైదువలకు తన ఐదోతనం బలపడి కుటుంబానికి మేలు జరుగుతుంది. నేటి నుంచి కార్తీక ప్ణామి దాటే వరకు సాయం సమయంలో ప్రతీ రోజు గుమ్మం దగ్గర దీపారాధన చేయాలి. సాంప్రదాయాన్ని అనుసరించిన వారికి మేలు జరుగుతుంది. ❑

# సంక్రాంతికి ధనుష్ కెప్టెన్ మిల్లర్

నేషనల్ అవార్డు విన్నర్ సూపర్‌స్టార్ ధనుష్, హై బడ్జెట్ మూవీ కెప్టెన్ మిల్ల ర్. అరుణ్ మాణేశ్వరన్ దర్శకత్వం వహిస్తునానని. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీచిత్రం . ఇప్పటికే విడుదలైన ఈసినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూ స్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో గుబురుగడ్డం, మ్యా సీ హెయిర్ షేడ్స్‌తో టెర్రిఫిక్‌గా కన్పించారు ధనుష్.. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో పెద్ద బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందు తోంది.. డాక్టర్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్ పవర్‌ఫుల్ రోల్స్ లో నటించారు. ప్రియాంక అరుళ్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగ రాజన్ నిర్మిస్తున్నారు. టి.శరవణన్, సాయి సిద్ధార్థ సహ నిర్మాతలు., ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ, భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.



# 'అలా నిన్నుచేరి' ప్రీరిలీజ్ ఈవెంట్

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం అలా నిన్నుచేరి.. ఈమూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు. అన్నిరకాల అంశాలను జోడించి ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు.. చంద్రబోస్ పాటలు రాశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నిర్మాత కొమ్మాలపాటి సాయిసుధాకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే కథ అన్నారు. లక్ష్యం, ప్రేమమధ్య జరిగే సంఘర్షణ




ఉంటుందన్నారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కించారని తెలిపారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, సాయిసుధాకర్‌కు ఇదితొలి చిత్రమన్నారు. సినిమా చూశానని బాగా వచ్చిందన్నారు. తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. సాయి రాజేష్ మాట్లాడుతూ, మొదటి సినిమాకే ఇంత మంచి టీం దొరికిందన్నారు. నవంబర్ 10న ఈచిత్రం రాబోతోందని, అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సృజన , దర్శకుడు మారేష్ శివన్, దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రామకృష్ణ, ఆండ్రూ, సంగీత దర్శకుడు సుభాస్ ఆనంద్ తదితరులు మాట్లాడారు.

తెర

# బాలకృష్ణ కొత్త చిత్రం ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ తన అద్భుతమైన 46 ఏళ్ల సినీ ప్రయాణంలోయాక్షన్ ఎంటర్‌టైనర్‌లు, భారీ బ్లాక్‌బస్టర్ విజయాలకు పర్యాయపదంగా మారారు.. తనదైన విలక్షణ శైలితో ఎన్నో గుర్తుండిపోయే అత్యంత శక్తివంతమైన పాత్రలకు ప్రాణం పోశారనాయన. ఆయన తెరపై గర్జించినపుడల్లా చిరకాలం నిలిచిపోయే బాక్సాఫీసు రికార్డులు ఆయన సొంతమయ్యాయి.. ఇపుడు



బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ యాక్షన్ చిత్రంతో రాబోతున్నారు.ఇటీవల సంవత్సరాల్లో తెలుగు పరిశ్రమ లో వరుస సినిమాలు నిర్మిస్తూ దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈయాక్షన్ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించాలని నిర్ణయించింది. ఎన్‌బికె 109 చిత్రీకరణ బుధవారం నుంచి ప్రారంభమైనట్టు తెలుపుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# 'జపాన్' నుంచి టచ్చింగ్.. టచ్చింగ్. ఫుల్‌సాంగ్ రిలీజ్

హీరో కార్తీ తన 25వ చిత్రం 'జపాన్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి టచ్చింగ్, టచ్చింగ్.. పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేశారు..ఈ పాటలో కార్తీ, అనుఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్‌గా ఉంది.. వీరిద్దరి డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి.. గ్రాండ్ సెట్స్, విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఈచిత్రం కార్తీకి క్రేజీక్యారెక్టర్, ఎక్స్‌ట్రార్డినరీ మేకోవర్‌తోకార్తి పూర్తి భిన్నమైన అవతార్‌లో అలరించనున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా ఈనెల 10న ఘనంగా విడుదల కానుంది.










# ఒకప్పుడు కల్లోల ప్రాంతం.. నేడు ప్రగతి కాంతులు

**సిరిసిల్ల బ్యూరో- ప్రభాతవార్త**

ఒకప్పుడు కల్లోలిత ప్రాంతం...రాజ్యం అణచివేతకు వ్యతిరేకంగా నక్సల్స్ ఉద్యమాలు.. వెరసి యేండ్ల తరబడి అశాంతి, అలజడి..అభివృద్ధి కుంటుపడిన జాడలు, పుండుపై కారంలా కరువు కాటాకాలు..ఇలా ప్రతికూలతలతో తల్లడిల్లిన సిరిసిల్ల నేడు ప్రగతి కాంతులతో తళుకులీనుతోంది. స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ ప్రాతినిధ్యంతో క్రమంగా నియోజకవర్గం రూపురేఖలే మారిపోయాయి. ఆయా రంగాల్లో సమగ్రాభివృద్ధి వేగం పుంజుకుంది. ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించి నవ శకానికి నాంది పలికింది. సిరిసిల్లలో వరుసగా నాలుగు పర్యాయాలు విజయం సాధించి తిరుగులేని నేతగా కెటిఆర్ నిలదొక్కుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తనయుడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక శాఖల మంత్రిగా తనకున్న విశేష పలుకుబడితో సిరిసిల్లను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారు. మెట్టప్రాంతం, కార్మికక్షేత్రం అయిన సిరిసిల్ల ఐదు దశాబ్దాల పాటు నేరెళ్ల నియోజకవర్గంగా ఉన్న ప్రాంతం 2009లో నియోజకవర్గాల పునర్విబజనలో బాగంగా సిరిసిల్లగా మారింది. వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా సిరిసిల్ల పట్టణంతోపాటు ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళపల్లి మండలాల్లోని గ్రామాలను కలుపుతూ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. పాత నేరెళ్ల నియోజవర్గంలోని ఇల్లంతకుంట మండలాన్ని మానకొండూరు ఎస్సీ నియోజవర్గంలో కలిపారు. అప్పటి సిరిసిల్ల నియోజకవర్గంలోని మండలాలలను కలిపి కొత్తగా వేములవాడ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. ఉమ్మడి నియోజకవర్గం నుంచి 1952,1957లో సిరిసిల్ల, నేరెళ్ల కలిసి ఉండగా 1962 ఎన్నికల నుంచి సిరిసిల్ల జనరల్ నియోజకవర్గంగా, నేరెళ్ల ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడింది. నేరెళ్ల నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ స్థానం కావడంతో ప్రతిసారి వలస నేతలు వచ్చి పోటీ చేసేవారు. మాజీ మంత్రి సుద్దాల దేవయ్య టిడిపి నుంచి రెండుసార్లు గెలుపొంది మంత్రి పదవి కూడ చేపట్టారు. 2004లో టిఆర్ఎస్ అభ్యర్థిగా గోదావరిఖనికి చెందిన కాసిపేట లింగయ్య పోటీ



చేసి గెలుపొందారు. 2009లో జనరల్ స్థానంగా మారిన తరువాత కెసిఆర్ తనయుడు కెటిఆర్ పోటీ చేసి గెలుపొందారు. 1962 నుంచి 2018 వరకు 15 సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, కాంగ్రెస్ ఐ,లు కలిసి నాలుగు సార్లు, తెలుగుదేశం రెండు సార్లు, 2004 నుంచి 2018 వరకు టిఆర్ఎస్ గెలిచింది. 2009 నుంచి 2014 వరకు ప్రతిపక్షంలో కెటిఆర్ ఉండగా 2014లో స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత రెండు పర్యాయాలు మంత్రిగా కొనసాగుతున్నారు. 2009లో మహకూటమి అభ్యర్థిగా సిరిసిల్ల ఉంచి పోటీ చేసిన కెటిఆర్ రెబల్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై 171 స్వల్ప ఓట్లతో గెలుపొందారు. తరువాత కెకె కాంగ్రెస్‌లోచేరారు. 2010లో జరిగిన ఉప ఎన్నికలో మహేందర్ రెడ్డిపై కెటిఆర్ గెలిచారు. 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొండూరి రవీందర్ రావుపై కెటిఆర్ విజయం సాదించారు. అనంతరం కొండూరి టిఆర్ఎస్‌లో చేరారు.



2018లో కెకె మహేందర్‌రెడ్డిపై కెటిఆర్ భారీ మెజారిటీ తో గెలుపొందారు. ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల పోటీలో కెటిఆర్, కెకె మద్యనే పోటీ ఉండనుంది. సిరిసిల్లలో తిరుగు లేని నాయకునిగా దూసుకెళుతున్న కెటిఆర్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రధానంగా తెలంగాణలోనే వస్త్ర పరిశ్రమకే సిరిసిల్ల కేంద్రంగా ఉంది. కేవలం సిరిసిల్ల నేత కార్మికులకు శాశ్వత ఉపాది కల్పించాలనే లక్ష్యంతో చేనేత, జౌళి శాఖను కెటిఆర్ తీసుకున్నారు. ఆత్మ హత్యలు పునరావృతం కాకుండ తాత్కలిక, శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. బతుకమ్మ చీరలతో కార్మికులు వారి కుటుంబాల్లో కొత్త ఆత్వవిశ్వాసం, భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథం అలరారుతోంది. ప్రభుత్వం ఇస్తున్న ఆర్డర్‌లతో ఒక్కోనేత కార్మికునికి 15 వేల 20 వేల వరకు వేతనం లబిస్తోంది. అలాగే మద్య మానేరు జలాశయంతో సిరిసిల్ల ప్రాంతంలో భూగర్బ జలాలు పెరిగి సస్యశ్యామలంగా మారింది. మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాలలు ఏర్పాట చేశారు. అపెరల్ పార్క్‌లో గార్మెంట్ పరిశ్రమతో ఉపాది అవకాశాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి కెకె మహేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కెటిఆర్‌పై ఉన్న వ్యతిరేకత తనకు లాబిస్తుందని కెకె బావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల అభ్యర్థిగా రాణి రుద్రమ రెడ్డి బరిలో ఉన్నారు. గత ఏడాది క్రితం బండి సంజయ్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో రాణి రుద్రమకు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీగా బాద్యతలు అప్పగించారు. కొద్ది మాసాల పాటు రాణి రుద్రమ నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు సాగారు. బిఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా పిట్టల భూమేష్ పోటీ చేస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,40,798 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,17,872 మంది, మహిళలు 1,22,920 మంది ఉన్నారు. జెండర్ ఆరుగురు, సర్వీసు ఓటర్లు 106 మంది ఉన్నారు. కెటిఆర్, కెకెల మద్య

**వేలాది కోట్లతో సిరిసిల్ల నియోజకవర్గ అభివద్ధి**
**ప్రచారంలో దూసుకుపోతున్న కెటిఆర్**
**మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా కెకె మహేందర్‌రెడ్డి**
**బిజెపి అభ్యర్థిగా రాణి రుద్రమ రెడ్డి పోటీ**
**➪ సిరిసిల్ల నియోజకవర్గ ముఖచిత్రం**

పోటీనే ఉండనుంది. రాణి రుద్రమ కూడ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత మెజారిటీ కంటే భారీగా మెజారిటీ రావాలని కెటిఆర్ తనదైన శైలిలో నియోజకవర్గంలో ముఖ్యమైన వ్యక్తులకు ఫోన్‌లు చేసి ఎన్నికల్లో సహకరించాలని కోరుతున్నారు. మీ కండ్ల ముందరే ఎంత అభివృద్ధి జరిగిందో మీకు తెలుసు అంటూ మాట్లాడుతుండడం ఆకట్టుకుంటుంది.

# నడిగడ్డలో నెగ్గేదెవరు..?

**మహబూబ్‌నగర్ బ్యూరో - ప్రభాతవార్త**

గద్వాల రాజకీయాలు 2018వరకు ఒకెత్తు.. ఈసారి మరోఎత్తు.. నడిగడ్డలో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీజేపీలో జాతీయ ఉపాధ్యక్షు రాలిగా కొనసాగుతున్న డీకే అరుణ 2023 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడం గద్వాల ప్రజలను విస్మయానికి గురి చేసింది. అయితే బీసీ అభ్యరి శివారెడ్డికి అవకాశం కల్పించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్యకు దక్కింది. ఇటీవలె కాంగ్రెస్‌లో చేరడమే కాకుండా గద్వాల అభ్యర్థిగా నిర్ణయించడం రాజకీయాల్లో కీలక మార్పుగా చెప్పవచ్చు. డీకే అరుణ పోటీలో లేకపోవడం సరిత కాంగ్రెస్‌లో చేరడంతో పోటీ ప్రధానంగా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ఉండనున్నట్లు తెలుస్తున్నది. గద్వాల నియోజకవర్గంలో మొత్తం 5మండలాలు ఉన్నాయి. 1952 నుంచి ఇప్పటివరకు ఒక ఉప ఎన్ని కతో సహా 14సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, కాంగ్రెస్ (ఐ)8 సార్లు, సమాజ్‌వాది, తెలుగుదేశం, జనతా పార్టీలు ఒక్కోసారి విజయం సాధించగా మూడు సార్లు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. అభ్య ర్థుల్లో డీకే సమరసింహారెడ్డి నాలుగుసార్లు, డీకే అరుణ మూడుసార్లు గెలుపొందగా డీకే కుటుంబానికి చెందిన నలుగురు కలిసి మొత్తం 9సార్లు ఇక్కడి నుంచి విజయం సాధించారు. ఉమ్మడి

| 1952 | నుంచి | ఎమ్మెల్యే పేర్లు.. |
|---|---|---|
| 1952 | పాగపుల్లారెడ్డి | కాంగ్రెస్ |
| 1957 | డీకే సత్యారెడ్డి | స్వతంత్ర |
| 1962 | కే.రాంభూపాల్ | కాంగ్రెస్ |
| 1967 | గోపాల్ రెడ్డి | స్వతంత్ర |
| 1972 | పాగపుల్లారెడ్డి | కాంగ్రెస్ |
| 1978 | డీకే సత్యారెడ్డి | జనతా |
| 1980 | డీకే సమరసింహారెడ్డి | కాంగ్రెస్ |
| 1983 | డీకే సమరసింహారెడ్డి | కాంగ్రెస్(ఐ) |
| 1985 | డీకే సమరసింహారెడ్డి | కాంగ్రెస్(ఐ) |
| 1989 | డీకే సమరసింహారెడ్డి | కాంగ్రెస్(ఐ) |
| 1994 | డీకే భరతసింహారెడ్డి | స్వతంత్ర |
| 1999 | గట్టు భీముడు | టీడీపీ |
| 2004 | డీకే అరుణ | కాంగ్రెస్ |
| 2009 | డీకే అరుణ | కాంగ్రెస్ |
| 2014 | డీకే అరుణ | కాంగ్రెస్ |
| 2018 | బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి | టీఆర్ఎస్ |



పాలమూరు జిల్లానే రాష్ట్రంలోనూ డీకే కుటుంబంవారి రాజకీయం జీవితం గురించి తెలియని వారుండరు. ఆ స్థాయిలో రాజకీయాలను శాసించారు. డీకే అరుణ మూడుసార్లు గెలుపొంది గద్వాలపై చరగని ముద్ర వేసుకున్నారు. దశాబ్లా పాటు బంగ్లాకు చెందిన కుటుంబ సభ్యులే ఇక్కడి రాజకీయాలను శాసిస్తు ముఖ్యపాత్ర పోషిస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా రాష్ట్రమంతా ఒకలా తీర్పు ఉంటే నడిగడ్డ ప్రజలు మాత్రం ఇక్కడ మరోలా తీర్పునిస్తూ డీకే అరుణను గెలిపించారు. అయితే 2018లో ఒక్కసారిగి సీన్ మారింది. డీకే అరుణపై 2018లో బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి 28వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. 1999లో ప్రత్యక్ష రాజకీయాల్లో నిలబడుతూ గట్టు భీముడిపై పోటీ చేసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇక 2004 నుంచి ఆమె వెనుతిరిగి చూడలేదు. వైఎస్ఆర్ హయాంలో మంత్రి వర్గంలో కూడా పనిచేశారు. 2018లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల తనవంతుగా గెలుపునకు ముందుండి నడిచారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓట్లేయమని, ఒక్కసారి అవకాశం ఇవ్వమని అభ్యర్థించారు. ఆ ఫలితమే 28వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందేలా చేశాయి. అనంతరం ఆమె బీజేపీలో చేరి మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసినా ఫలితందక్కలేదు. ఇటీవల తన క్యాడర్ ఒక్కక్క రుగా బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో స్థానికంగా కూడా బీసీ వాదం బలపడడంతో తాను ఎన్నికల్లో పోటి నుంచి తప్పుకొని బీసీ అభ్యర్థికి బలిగెర శివారెడ్డికి స్థానం కల్పించారు. డీకే అరుణ పోటి నుంచి తప్పుకుంటున్నట్లు నిర్ణయం తీసుకోవడం రకరకాలుగా చర్చలకు దారి తీసింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని, వారి సిద్ధాంతాలు కూడా ఒక్కటేనని ముఖ్యంగా కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చేయడమే లక్ష్యంగా గద్వాలలో నిర్ణయాలు మారుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. పురుషులు 1,16,177, మహిళలు 1,18,447 మొత్తం ఓటర్లు 2,34,624.

రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి కుర్వ సామాజిక వర్గానికి చెందిన మహిళ సరితాతిరుపతయ్య, బీజేపీ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన బలిగెర శివారెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా నడిగడ్డ పోరాట హక్కుల సమితి నుంచి రంజిత్ కుమార్ ప్రధానంగా పోటిలో ఉంటున్నారు.

# జోరుగా నామినేషన్లు భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ ప్రభాతవార్త**

నామినేషన్ల ముగింపు గడువు సమీపించడంతో ఒక్కసారిగా సందడి పెరిగింది. అభ్యర్థులు భారీగా ర్యాలీలు నిర్వహించి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీనితో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. హైదరాబాద్‌లో మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాల్లో వాహనాల రద్దీ పెరిగింది. కార్యకర్తలు ర్యాలీగా నామినేషన్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. అభ్యర్థులు జనసమీకరణకు ప్రత్యేక శ్రద్ద చూపించడంతో ఎక్కడ చూసినా ఎన్నికల సందడి కనిపించింది. కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డి రంగారెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో నామినేషన్ వేశారు. దీనితో ప్రత్యర్థికి చెందిన కొందరు కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పలువురికి గాయాలు అయ్యాయి. పోలీసులు హుటాహుటిన అక్కడకి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కేటిఆర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. బస్సుపై ఎక్కి ఆయన ప్రచారం నిర్వహిస్తుండగా ఒక్కసారిగా బస్సుకు బ్రేకులు వేయడంతో ఆయన తూలి కిందకు పడబోయారు. దీనితో ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. సిద్దిపేటలో హారీష్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం అత్యధిక నామినేషన్లు దాఖలు కావడంతో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. శుక్రవారంతో నామినేషన్లు ముగిసే అవకాశం ఉండటంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. గురువారం, శుక్రవారం మంచి రోజులు కావడంతో మెజరిటీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు




అవుతున్నాయి. కాగా మరో పక్క అభ్యర్థుల ర్యాలీలపై ఎన్నికల అధికారులు నిఘా వేసి ఉంచారు. ఎన్ని వాహనాలు పాల్గొంటున్నాయి. ఎంతమంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు అన్న వివరాలను సేకరిసున్నారు. అభ్యర్థులు కూడా ఎన్నికల అధికారులకు లెక్కలు చెప్పడానికి అనుభవం కలిగిని అకౌంటెంట్లను, సిఎలను నియమించుకున్నారు. కొందరు అభ్యర్థులు ఇద్దరు ముగ్గురు సిఏలను నియమించి లెక్కలు రాసే పనిని వారికి అప్పగించారు. ఎన్నికల సంఘానికి ఇచ్చే వివరాల్లో మాత్రం లోపాలు ఉన్నా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. తప్పుడు లెక్కలు ఇచ్చినట్లు రుజువు అయితే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానిక అనర్హులుగా పేర్కొనే అవకశాశం ఉంది. దీనితో అభ్యర్థులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# మానుకోటలో నాయక్‌ల మధ్య హోరాహోరీ

**ప్రభాతవార్త ప్రతినిధి- మహబూబాబాద్**

మానుకోటలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపిల మద్య నువ్వానేనా అనేరీతిలో ప్రచారం జరుతున్నది. బిఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేబానోత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నుండి డాక్టర్ భూక్యామురళీనాయక్ బిజెపి నుండి జాటోత్ హుస్సేన్‌నాయక్‌లు పోటి పడుతున్నారు. ఈ నియోజక వర్గం కాంగ్రెస్‌కు పెట్టని కోటగానే ఉండేది. కాని కాంగ్రెస్‌లో ఉన్నగ్రూపు తగాదాలు ప్రత్యర్దులకు వరంగా మారడం బలం ఉన్నా ఓటమి చెందడం కొనసాగుతంది. 8సార్లు క్రాంగెస్‌గెలుచుకోగా రెండుసార్లు సిపిఐ, రెండుసార్లు టిడిపి రెండుసార్లు బిఆర్ఎస్ గెలుచుకుంది. అయితే బలంఉండి గెలిచినవి కావు కాంగ్రెస్‌లో ఉన్న ముఠాతగాదాలవల్ల తమకు సీటురాలేదని చెప్పి స్వతంత్రఅభ్యర్దులుగా పోటి చెయ్యడంతో ఇతరపార్టీల గెలుపు సునాయసనంగా సాగిపోతున్నది. రెండు సార్లు విజయం సాదించిన బిఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్ది శంకర్ నాయక్ మరల విజయ సాదించడంకోసం గత రెండు నెలలుగా వ్యూహాత్మకంగానే ప్రచాకరంలో



దూసుకుపోతున్నడు. అన్ని గ్రామాలలో బలమైన క్యాడర్‌ఉంది ఇప్పటికే కెసిఅర్ వచ్చి బారి బహిరంగ సభ పెట్టి క్యాడర్‌లో జోష్‌ను నింపాడు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసుకుంటా దూసుకుపోతున్నారు. అభివృద్ధిలో ముందుకుపోతున్న తమ పార్టీని గెలిపిస్తారనే విశ్వాసంతో ఉన్నారు. రెండుసార్లు ఇప్పటికే ప్రచారం చేసిన ఎమ్మెల్యే మూడో సారి కూడా మరల ప్రచారం చేస్తూ అసమ్మతి నేతలను బుజ్జగిస్తూ ముందు సాగుతున్న పట్టికి అసమ్మతి ఇంకా చల్లారలేదనే చెప్పుకోవాలి. ఇక కాంగ్రెస్ అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ కొత్త అభ్యర్ది కావడంతో ఏలాంటి అరోపణలు లేవు డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉంది. మొదటినుండి కాంగ్రెస్ కుటుంబం మురళీ నాయక్ తండ్రి జడ్‌పిటిసిగా పని చేశారు. అదేవిధంగా భార్య ఉమామురళీనాయక్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. దీనికి తోడు జిల్లాలోనే గట్టిపట్టు ఉన్న నేత జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి డాక్టర్ మురళీనాయక్‌కు సీటు ఇప్పించడం కోసం తీవ్రంగా ప్రయత్నించి విజయం సాధించాడు. సర్వే రిపోర్టు కూడా అనుకూలంగా రావడంతో మురళీనాయక్ కాంగ్రెస్‌అభ్యర్దిగా ఎన్నికల రణరంగంలో ఉన్నాడు. భరత్ చందర్ రెడ్డి మురళీనాయక్ గెలుపును తన భుజస్కందాలపై వేసుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఇదే సమయంలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో అనేక మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారు. టికెట్ అలస్యంగా ప్రకటించినప్పటికి ప్రచారంను మాత్రం ఉదృతం చేశారు. అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్, భరత్‌చందర్‌రెడ్డిలు కలిసి విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల వద్ద పోతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అమలు చేసే అరుగ్యారింటీలను వివరస్తూ ప్రచారరథంలో ఊరువాడ తిరుగుతున్నారు. ఇక బిజెపి అభ్యర్ధి గతంలో కూడా పోటి చేసి ఓటమి చెందినప్పటికి ప్రజలనే అంటిపెట్టుకుని ఇక్కడే ఉన్నారు. పార్టీ మరల హుస్సేన్ నాయక్‌కే అవకాశం ఇవ్వడంతో ఆ పార్టీ అభ్యర్ధిగా పోటిలో ఉన్న హుస్సేన్ గ్రామాలలో రెండు దఫాలుగా ప్రచారం చేశాడు. మోడీ చేపట్టిన పథకాలను వివరిస్తూ ఇంటింటికి పోయి ప్రజలను కలిసాడు మరల కూడళ్లలో సభలు ఏర్పాటు చేసి బిజెపి అధికారం లోకి వస్తే బిసి యే సియం అవుతాడని ఈ అవకాశం మరే పార్టీలో లేదని ప్రజలు బిజెపి పాలను ఒకసారి చూడటం కోసమైనా రాష్ట్రంలో అధికారం ఇవ్వాలని కోరుతూ ప్రచారం చేస్తున్నాడు.2018లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్దికి 85వేల 397ఓట్లురాగ,కాంగ్రెస్‌అభ్యర్థికి 71వేల 863ఓట్లు, బిజెపి అభ్యర్థికి 11వేలువచ్చాయి. ఈ సారి మాత్రం పోటి నువ్వానేనా అనేరీతిలో సాగుతున్నది. మానుకోట సెగ్మెట్‌లో ఈ ముగ్గురిలో ఎవ్వరికి ప్రజలు పట్టం గడుతారో చూడాలి.



# ఎల్‌బినగర్‌లో సెటిలర్ల ఓట్లే కీలకం..

**ఎల్‌బినగర్ జోన్ ప్రతినిధి- ప్రభాతవార్త**

జిహెచ్ఎంసిలో కీలకంగా ఉన్న ఎల్‌బినగర్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. రోజు రోజుకు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అభ్యర్థుల పేర్ల ప్రకటన సమయంలో కూడా ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలలో ఉత్కంఠ కొనసాగింది. ఇక్కడ రేవంత్‌రెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం కొంత కాలం జరిగింది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరకముందు బిజెపి నుంచి ఇక్కడ బరిలోకి దిగుతారన్న కథనాలు వచ్చాయి. అన్ని పార్టీలలోని అగ్రనేతలు ఎల్‌బినగర్‌పై దృష్టి పెట్టడంతో ఇక్కడి రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిఆర్ఎస్ నుంచి టికెట్టు ఆశించిన రామ్మోహన్‌గౌడ్ తనకు టికెట్టు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ అక్కడ కూడా ఆయనకు టికెట్టు దక్కలేదు. అనంతరం బిఆర్ఎస్ అధిష్టానం చొరవతో రామ్మోహన్‌గౌడ్ తిరిగి బిఆర్ఎస్‌లోకి వచ్చి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సుధీర్‌రెడ్డికి తన మద్దతును ప్రకటించి ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మధుయాష్కీ పేరును ప్రకటించడంతో స్థానికంగా ఆశావాహులైన మల్‌రెడ్డి రాంరెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మిద్దెల జితేందర్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డిలు మొదట్లో నిరాశ చెందినప్పటికీ ప్రస్తుతం అందరు ఏకతాటిపైకి వచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు. బిజెపి మూడవ లిస్టులో పేరు వచ్చిన సామ రంగారెడ్డి టికెట్ దక్కించుకోవడానికి మొదటి నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నారు. కార్పొరేటర్లు వంగ మదుసూధన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డిలు టికెట్‌ను ఆశించారు. వీరితో పాటు మరో ఇద్దరి పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ చివరకు పార్టీ అధిష్టానం సామ రంగారెడ్డికే టికెట్‌ను కేటాయించింది. ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. డీ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం 2009 శాసనసభ ఎన్నికలకు ముందు ఎల్‌బినగర్ నియోజకవర్గం నూతనంగా ఏర్పడింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయం సాధించగా, 2014 ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఆర్.కృష్ణయ్య విజేతగా నిలిచారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపొందారు. అనంతరం జరిగిన పరిణామాల్లో సుధీర్ రెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా సుధీర్‌రెడ్డి మరోసారి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ బరిలో ఉన్నారు. బిజెపి నుంచి సామ రంగారెడ్డి పోటీలో ఉన్నారు. నియోజకవర్గంలో సెటిలర్ ఓట్లు అభ్యర్థి గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఉండడంతో వారి ఓట్లే ఇక్కడ కీలకంగా ఉన్నాయి. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి 1,14,242 ఓట్లు రాగా, టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ముద్దగోని రామ్మోహన్‌గౌడ్‌కు 96,303 ఓట్లు వచ్చాయి. బిజెపి నుంచి పోటీ చేసిన పేరాల శేఖర్‌రావుకు 21,502 ఓట్లు వచ్చాయి. 17,939 ఓట్ల మెజార్టీతో సుధీర్‌రెడ్డి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో 49.58 ఓటింగ్ శాతం నమోదైంది. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన ఆర్.కృష్ణయ్యకు 84,316 ఓట్లు రాగా, టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ముద్దగోని రామ్మోహన్‌గౌడ్‌కు 71,791 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి 56,489 ఓట్లు వచ్చాయి. 12,525 ఓట్ల మెజార్టీతో ఆర్.కృష్ణయ్య గెలుపొందారు. ఈ ఎన్నికల్లో 47.36 ఓటింగ్ శాతం నమోదైంది.





2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి 67,510 ఓట్లు రాగా, తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన ఎస్.వి.కృష్ణప్రసాద్‌కు 54,368 ఓట్లు వచ్చాయి. ప్రజారాజ్యం నుంచి పోటీ చేసిన సామ రంగారెడ్డికి 32,823 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఆకుల రమేష్‌గౌడ్‌కు 14,666 ఓట్లు వచ్చాయి. దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి 13,142 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో 47.38 పోలింగ్ శాతం నమోదైంది.

**బిఆర్ఎస్: దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

రెండు సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గం ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. మూడవసారి బరిలోకి దిగారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన రామ్మోహన్‌గౌడ్ ఈ సారి సుధీర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. అయితే నియోజకవర్గంలో ప్రస్తుతం హస్తినాపురం కార్పొరేటర్ ఒక్కరే బిఆర్ఎస్‌లో ఉన్నారు.

**కాంగ్రెస్: మధుయాష్కీగౌడ్**

బిసి నేతగా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా జాతీయ స్థాయిలో పేరుంది. రాహుల్‌గాంధీతో దగ్గరి సంబంధాలు ఉన్నాయి. అయితే నియోజకవర్గ ఓటర్లకు కొత్త వ్యక్తి. కాంగ్రెస్ నుంచి ప్రస్తుతం ఇక్కడ ఒకే ఒక్క కార్పొరేటర్( లింగోజిగూడ) ఉన్నారు.

**బిజెపి: సామ రంగారెడ్డి**

2009 ఎన్నికల్లో ప్రజా రాజ్యం నుంచి ఎల్‌బినగర్‌లో పోటీ చేశారు. బిజెపి నుంచి మొదటి సారి పోటీలో ఉనా న్రు. నియోజకవర్గంలో ప్రస్తుతం తొమ్మిది మంది బిజెపి కార్పొరేటర్లు ఉన్నారు. అయితే పార్టీలో అంతర్గత పోరు ఆయనకు సమస్యగా మారింది. అయితే నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత సద్దుమణుగుతుందన్న ధీమాతో ఆయన ఉన్నారు.

**ముగ్గురి మధ్యే హోరాహోరీ**




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.